Crime News
# ది క్రైమ్ న్యూస్
తెలుగు దినపత్రిక

గురువారం, అక్టోబర్ 30, 2025 | సంపుటి - 20 | సంచిక 46 | వెల - 4రూ | పేజీలు - 12

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.

## మొంథా తుఫాన్ ప్రభావం



- హైదరాబాద్‌లో పలుచోట్ల భారీ వర్షం
- అప్రమత్తంగా ఉండాలని అధికారుల హెచ్చరిక

హైదరాబాద్ : హైదరాబాద్ నగరంలోని పలు ప్రాంతాల్లో తెల్లవారు జాము నుంచి భారీ వర్షం కురిసింది. మొంథా తుఫాన్ ప్రభావంతో నగరం ముసురేసింది. పలుచోట్ల గట్టిగానే కురిసింది., ఈ నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని జలమండలి ఎండీ అశోక్ రెడ్డి ఆదేశించారు. నగరంలో కురుస్తున్న వర్షం వల్ల ప్రజలకు ఇబ్బంది లేకుండా అన్ని రకాల ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు.

తరువాయి 2లో

### మొంథా ప్రభావంతో
# అప్రమత్తంగా ఉండాలి
## ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఏర్పాట్లు చేయండి
## అధికారులకు సిఎం ఆదేశం



**మొంథా తుపాను తీవ్ర వాయుగుండంగా మారి భారీ వర్షాలు కురుస్తున్నాయి. తెలంగాణలో కూడా దాని ప్రభావం తీవ్రంగా ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. తీరం దాటిన తుఫాన్ భద్రాద్రి కొత్తగూడం మీదుగా తెలంగాణలో ప్రవేశించింది. దీంతో రాష్ట్రవ్యాప్తంగా వర్షాలు కురుస్తున్నాయి. ఈ క్రమంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. తెలంగాణలో వాయుగుండం ప్రభావంపై సీఎం అధికారులతో మాట్లాడి వివరాలు తెలుసుకొని.. దిశానిర్దేశం చేశారు.**

హైదరాబాద్ : పలు చోట్ల కల్లాల్లో ధాన్యం ఆరబోసి నందున ఎటువంటి నష్టం జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను సీఎం ఆదేశించారు. ధాన్యం, పత్తి కొనుగోలు కేంద్రాల్లోనూ తగిన ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఉమ్మడి ఖమ్మం, వరంగల్, నల్గొండ జిల్లాల్లో ప్రభావం ఎక్కువగా ఉండటంతో పాటు.. హైదరాబాద్, ఇతర జిల్లాల్లోనూ భారీ వర్షాలు కురుస్తున్నందున అన్ని శాఖల అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. గోల్కొండ, కోణార్క్ ఎక్స్‌ప్రెస్‌లు నిలిచిపోవడం.. పలు రైళ్లను దారి మళ్లించినందున ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. మొంథా తుపాను ప్రభావం ఎక్కువగా ఉన్న జిల్లాల్లో ఎస్‌డీఆర్‌ఎఫ్, ఎన్‌డీఆర్‌ఎఫ్ బృందాలు సమన్వయం చేసుకోవాలని... కలెక్టర్లు ఆయా బృందాలకు దిశా నిర్దేశర చేయాలని సూచించారు.

తరువాయి 2లో



### కాంగ్రెస్ పార్టీ
# మైనార్టీ పాచిక
## మాజీ క్రికెటర్ అజారుద్దీన్‌కు మంత్రి పదవి

- 31న ప్రమాణ స్వీకారానికి రంగం సిద్ధం
- గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన కాంగ్రెస్ అధిష్టానం
- సిఎం రేవంత్‌తో అజారుద్దీన్ భేటీ

హైదరాబాద్ : జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక వేళ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ పాచిక పన్నుతోంది. ఇంతకాలం కేబినేట్‌లో మైనార్టీలకు చోటుదక్కలేదు. తాజాగా మహమ్మద్ అజహరుద్దీన్ కు మంత్రి పదవి ఇవ్వాలని కాంగ్రెస్ అధిష్టానం నిర్ణయించింది. శుక్రవారం తెలంగాణ మంత్రివర్గ విస్తరణ కార్యక్రమం జరగనుంది. అజహరుద్దీన్ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేయనున్నట్టు పార్టీ వర్గాల సమాచారం. ఈ మేరకు రాష్ట్రమంత్రి వర్గ విస్తరణకు ఏఐసీసీ గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టు తెలిసింది. ఇదిలావుంటే తాజాగా అజారుద్దీన్‌ను సిఎం రేవంత్ రెడ్డిని ఆయన నివాసంలో కలుసుకోవడం, వార్తలకు బలం చేకూరింది.

2లో



2

### కారు లేకుంటే పిల్లను
## ఇవ్వలేని పరిస్థితి

- కారు కొనద్దని ఎవరికైనా చెప్పగలమా
- టన్నెల్ ప్రాజెక్ట్ పై డికె శివకుమార్ ఆసక్తికర వ్యాఖ్య
- దాంతో సమస్య పరిష్కారం కాదన్న బిజెపి ఎంపి తేజస్వి

బెంగళూరు : సొంతకారు లేని అబ్బాయిలకు పిల్లను ఇవ్వరంటూ కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివ కుమార్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. బెంగ ళూరులో ట్రాఫిక్ సమస్య లను తీర్చేందుకు ప్రతిపాదించిన టన్నెల్ రోడ్ ప్రాజెక్టును సమర్థిస్తూ కాంగ్రెస్ నేత ఈ వ్యాఖ్యలు చేశారు.

### రఫేల్ యుద్ధ విమానంలో
# విహరించిన రాష్ట్రపతి



రాష్ట్రపతి ముర్ముతో రఫేల్ రాణి శివాంగీ సింగ్



### 8వ వేతన సవరణ సంఘంతో
# గొప్ప నిర్ణయం
## కేబినేట్ నిర్ణయంపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి హర్షం

హైదరాబాద్ : కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల వేతన సవరణ దిశగా కేంద్ర కేబినెట్ తీసుకున్న కీలక నిర్ణయంపై కేంద్రమంత్రి జీ. కిషన్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. 8వ వేతన సవరణ సంఘం విధివిధానాలను ఆమోదించినందుకు కేంద్ర కేబినెట్‌కు కృతజ్ఞతలు తెలుపుతూ ఆయన స్పందించారు. కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. 'సబ్ కా సాథ్, సబ్ కా వికాస్, సబ్ కా విశ్వాస్, సబ్ కా ప్రయాస్' అనే ప్రధానమంత్రి నరేంద్రమోదీ నినాదం ఆధారంగా దేశంలోని ప్రతివర్గం సమగ్రాభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తోందని చెప్పారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల కృషికి సరైన గుర్తింపు ఇవ్వడమే కాకుండా, వారి జీవన ప్రమాణాలను మెరుగు పరచడంలో ఈ నిర్ణయం కీలక మైలురాయిగా నిలుస్తుందని అన్నారు. వేతన సవరణతో ఉద్యోగుల్లో ఉత్సాహం పెరగడంతో పాటు, కేంద్ర ప్రభుత్వ సంస్థల్లో ఉత్పాదకత పెరిగి ప్రజా సేవల నాణ్యత మరింత మెరుగవుతుందన్నారు.

తరువాయి 2లో



### అవసరమైతే తప్ప
# బయటకు రావద్దు
## వాగులు, వంకలు దాటే ప్రయత్నం చేయొద్దు

- పంటల విషయంలో రైతులు జాగ్రత్తలు తీసుకోవాలి
- తుపాను ప్రభావం తగ్గే వరకు ప్రభుత్వ సూచనలు పాటించాలి
- అధజాకరులతో సమీక్షించిన పంచాయితీరాజ్ శాఖ మంత్రి సీతక్క

హైదరాబాద్ : భారీ వర్షాల నేపథ్యంలో అత్యవసరమైతే తప్ప ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రావొద్దని పంచాయితీరాజ్ శాఖ మంత్రి సీతక్క సూచించారు. తుపాను ప్రభావంపై మహబూబాబాద్, ములుగు, అధికారులతో మంత్రి టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు.

తరువాయి 2లో

### పెనువిపత్తును మిగిల్చిన
# మొంథా తుపాను
## రాష్ట్రానికి తీవ్రమైన నష్టం జరిగింది

- ఆస్తి నష్టం చాలా వరకు తగ్గేలా చర్యలు తీసుకున్నాం
- పలు జిల్లాల్లో వరి, ఉద్యాన పంటలు దెబ్బతిన్నాయి
- నష్టపోయిన రైతులను, కౌలు రైతులను ఆదుకుంటాం
- సత్వర నివేదికలు సిద్ధం చేసి కేంద్రానికి పంపిస్తాం
- పునరావాస కేంద్రంలో ప్రజలను పరామర్శించిన చంద్రబాబు
- ఏరియల్ సర్వే ద్వారా పరస్థితిని సమీక్షించిన సిఎం



కొనసీమ : మొంథా తుపాను పెనువిపత్తని.. రాష్ట్రానికి తీవ్రమైన నష్టం జరిగిందని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. తుపాను ప్రభావిత ప్రాంతాల్లో బుధవారం ఆయన ఏరియల్ సర్వే నిర్వహించారు. అనంతరం రోడ్డుమార్గంలో వెళ్లి అంబేద్కర్ కోనసీమ జిల్లా అల్లవరం మండలం ఓడలరేవులో పునరావాస కేంద్రాన్ని పరిశీలించి, తుపాను బాధితులను పరామర్శించారు. బాధితులకు నిత్యావసరాలు, పరిహారం అందించారు. ఈ సందర్భంగా సీఎం మీడియాతో మాట్లాడుతూ..మొంథా తుపానుపై ముందుగానే ప్రణాళిక సిద్ధం చేసుకున్నాం. గతంలో తుపానుల సమయంలో పనిచేసిన అనుభవం నాకు ఉంది. ముందు జాగ్రత్తలు తీసుకుని ప్రాణనష్టం లేకుండా చూశాం. ఆస్తి నష్టం కూడా చాలా వరకు తగ్గేలా చర్యలు తీసుకున్నాం. పలు జిల్లాల్లో వరి, ఉద్యాన పంటలు దెబ్బతిన్నాయి. నెల్లూరు, ప్రకాశం, బాపట్ల జిల్లాల్లో భారీ వర్షం నమోదైంది. ఆస్తి నష్టంపై నివేదిక వచ్చాక చర్యలు తీసుకుంటాం. కౌలు రైతులకు పరిహారం అందిస్తాం.

తరువాయి 2లో




2

# స్పామ్ కాల్స్‌కు ఇక చెక్

- మోసపూరిత కాల్స్ సులువుగా గుర్తింపు
- ట్రాయ్ ఆధ్వర్యంలో ట్రూకాలర్ సేవలు

న్యూఢిల్లీ : భారత టెలికమ్యూనికేషన్ రంగంలో ఒక కీలక మార్పు రాబోతోంది. ఇకపై కాల్ వచ్చే సమయంలో నంబర్‌తో పాటు కాలర్ పేరు కూడా కచ్చితంగా కనిపించేలా

### సిఎం,పిఎం సీటు
# ఖాళీగా లేదు

- తేజస్వీ, రాహుల్‌కు నిరాశ తప్పదు
- బీహార్ ఎన్నికల ప్రచారంలో అమిత్ షా



2

పట్నా : బిహార్‌లో అసెంబ్లీ ఎన్నికల తేదీ సమీపిస్తోన్న నేపథ్యంలో రాష్ట్ర రాజకీయాలు వేడెక్కాయి. ఎన్డీయే, ఆర్జేడీ నేతృత్వంలోని మహాగఠ్‌బంధన్ అధికారాన్ని చేజిక్కించుకోవడానికి తీవ్రంగా ప్రయత్నిస్తున్నాయి.

# తెలుగు రాష్ట్రాలకు మరో ముప్పు



- ఫ్లాష్ ఫ్లడ్ హెచ్చరికలు చేసిన వాతావరణ శాఖ
- ప్రజలు వాతావరణ సూచనలు పాటించాలని హెచ్చరిక

హైదరాబాద్ : తెలుగు రాష్ట్రాలకు మరో ముప్పు పొంచి ఉంది. తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలకు ఫ్లాష్ ఫ్లడ్ వచ్చే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖహెచ్చరికలు జారీ చేసింది. ఏపీ, తెలంగాణతో పాటు మహారాష్ట్ర, తక్షణ వరద ముప్పు పొంచి ఉందని ఐఎండీ ప్రకటించింది. రాబోయే కొన్ని గంటల్లో ఏపీ,తెలంగాణ, విదర్భా, మరాఠవాడాలో తీవ్ర వర్షపాతం వల్ల వరద వచ్చే ఛాన్స్ ఉందనిపేర్కొంది. లోతట్టు ప్రాంతాల్లో నీరు నిలిచే అవకాశం ఉందని, వరద ప్రభావంతో రహదారులపై నీరు వచ్చి చేరవచ్చని వెల్లడించింది.

2లో

## మొంథా ప్రభావంతో అప్రమత్తంగా ఉండాలి

వాగులు, వంకలు పొంగే ప్రమాదం ఉన్నందున జిల్లా అధికారులు అప్రమత్తంగా ఉండాలని.. లోతట్టు ప్రాంతాల్లోని ప్రజలను సహాయక శిబిరాలకు తరలించాలని రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ప్రాణ, ఆస్తి, పశు నష్టం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. హైదరాబాద్‌లో ప్రజల నుంచి వచ్చే వినతులు, ఫిర్యాదులపై జీహెచ్ఎంసీ, హైడ్రా, ఎస్డీఆర్ఎఫ్, అగ్నిమాపక శాఖ సిబ్బంది వెంటనే స్పందించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.నీటి పారుదల శాఖ అధికారులు, సిబ్బంది రిజర్వాయర్లు, చెరువులు, కుంటల నీటి మట్టాన్ని ఎప్పటికప్పుడు పరిశీలించాలని.. నీటి విడుదలపై ముందుగానే కలెక్టర్లు, క్షేత్ర స్థాయి సిబ్బందికి సమాచారం ఇవ్వాలని సూచించారు.పూర్తిగా నిండిన చెరువులు, రిజర్వాయర్ల వద్ద ఇసుక బస్తాలను ముందుగానే సిద్ధంగా ఉంచాలన్నారు. రోడ్లపై నీరు నిలిచిన ప్రాంతాల్లో, లోలెవెల్ బ్రిడ్జిలు, కాజ్‌వేలపై నుంచి రాకపోకలు పూర్తిగా నిషేధించాలన్నారు. పోలీసులు, రెవెన్యూ అధికారులు వాటి సమీపంలో బారికేడ్లు ఏర్పాటు చేసి పర్యవేక్షించాల న్నారు. వర్షం నీరు నిల్వ ఉండి దోమలు, ఇతర క్రిమికీటకాలు విజృంభించి అంటువ్యాధులు ప్రబలే ప్రమాదం ఉన్నందున పారిశుధ్య సిబ్బంది ఎప్పటికప్పుడు పారిశుధ్య పనులు చేపట్టాలని పేర్కొన్నారు. వైద్యారోగ్య శాఖ తగినన్ని మందులు అందుబాటులో ఉంచుకోవాలని... అవసరమైన చోట్ల వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

## రఫేల్ యుద్ధ విమానంలో విహరించిన రాష్ట్రపతి

న్యూఢిల్లీ : రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము బుధవారం రఫేల్ యుద్ధ విమానంలో విహరించారు. ఇందుకు సంబంధించిన ఫొటోలను ఎక్స్ ఖాతాలో షేర్ చేశారు. హరియాణాలోని అంబాలా వైమానిక స్థావరంలో దేశ ప్రథమ పౌరురాలు, త్రివిధ దళాల సుప్రీం కమాండర్ ద్రౌపది ముర్ము భారత వైమానిక దళానికి చెందిన రఫేల్ యుద్ధ విమానంలో విహరించారు. ముందుగా భద్రతా దళాల నుంచి సైనిక వందనం స్వీకరించారు. ఫ్లయింగ్ సూట్ ధరించిన రాష్ట్రపతి ప్రస్తుతం రఫేల్ యుద్ధ విమానంలో గగన విహారం చేశారు. ఇందులో యుద్ధ విమాన పైలట్ శివాంగి సింగ్‌తో దిగిన ఫొటో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. 'ఆపరేషన్ సిందూర్' సమయంలో ఆమెని బంధించినట్లు పాక్ ప్రచారం చేయడంతో సింగ్ పేరు అప్పట్లో మార్మోగింది. పహల్గాం దాడికి ప్రతీకారంగా భారత్ ఆపరేషన్ సిందూర్ చేపట్టిన సమయంలో దాయాది పాకిస్థాన్ సోషల్ మీడియాలో విపరీతంగా అసత్య ప్రచారం చేసిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగానే భారత్‌కు చెందిన రఫేల్ సహా పలు యుద్ధ విమానాలను నేలకూల్చామని, ఓ మహిళా పైలట్‌ను బంధించామని పాక్ అబద్ధాల ప్రచారం చేసింది. ఈ ప్రచారాన్ని భారత్ అప్పట్లోనే ఖండించింది. దీంతో నాడు శివాంగి సింగ్ పేరు నెట్టింట తెగ వైరల్‌గా మారింది. ఇప్పుడు ఆమెతో రాష్ట్రపతి ముర్ము ఫొటో దిగడంతో మరోసారి వార్తల్లో నిలిచారు. ఆమె కోసం నెటిజన్లు శోధిస్తున్నారు. సింగ్ స్వస్థలం వారణాసి. అక్కడే పాఠశాల విద్యాభ్యాసం పూర్తి చేసిన ఆమె.. బెనారస్ హిందూ విశ్వవిద్యాలయం లో డిగ్రీ పట్టా అందుకున్నారు. ఈ క్రమంలోనే ఎన్‌సీసీలో చేరారు. ఆ పై 2016లో ఎయిర్‌ఫోర్స్ అకాడమీలో శిక్షణ తీసుకున్నారు. చిన్నతనం నుంచి పక్షిలా ఆకాశంలో ఎగరాలని కలలు కన్న ఆమె.. ఎప్పటికైనా పైలట్ అవ్వాలని లక్ష్యం పెట్టుకున్నారు. మొదటి దశ యుద్ధ విమాన పైలట్లుగా నియమితులైన మోహనా సింగ్, భావనా కాంత్, అవనీ చతుర్వేది స్ఫూర్తితో పైలట్‌గా శిక్షణ తీసుకున్నారు. 2017లో రెండో దశ యుద్ధ విమాన పైలట్లలో ఒకరిగా ఎంపికైన శివాంగి.. మిగ్-21 బైసన్ యుద్ధ విమానాలు నడపడంలో ప్రావీణ్యం సాధించారు. మిగ్ ఫైటర్ జెట్లు నడిపిన అనుభవంతోనే 2020లో దేశంలోనే అత్యాధునిక రఫేల్ యుద్ధ విమానాన్ని నడిపే అవకాశం దక్కించుకున్నారు. అప్పటి నుంచి అంబాలా ఎయిర్‌బేస్‌లోని 'గోల్డెన్ యారోస్' స్క్వాడ్రన్ బృందంలో భాగంగా విధులు నిర్వర్తిస్తున్నారు. 2022లో జరిగిన గణతంత్ర వేడుకల్లో 'భవిష్యత్తు కోసం భారత వైమానిక దళం రూపాంతరం చెందుతోంది' అనే థీమ్‌తో ఇండియన్ ఎయిర్ ఫోర్స్ శకటాన్ని ప్రదర్శించింది. ఈ శకటంలో రఫేల్ ÷ టైర్ జెట్ యుద్ధ విమానం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ శకటంపై శివాంగి సింగ్ సెల్యూట్ చేస్తూ కనిపించారు. గణతంత్ర వేడుకల పరేడ్‌లో పాల్గొన్న రెండో పైలట్‌గా ఘనత సాధించారు. ఆ సమయంలో ప్రముఖ పారిశ్రామిక వేత్త ఆనంద్ మహీంద్రా 'రఫేల్ రాణి' అంటూ చేసిన పోస్ట్ ఆకట్టుకుంది.

## స్పామ్ కాల్స్‌కు ఇక చెక్

ట్రాయ్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. స్పామ్ కాల్స్‌ను అరికట్టే దిశగా కాలింగ్ నేమ్ ప్రజెంటేషన్ సేవను డీఫాల్ట్ ఫీచర్‌గా ప్రవేశ పెట్టాలని ట్రాయ్ అంగీకరించింది. అక్టోబర్ 28న విడుదలైన ఈ నిర్ణయం ప్రకారం ఇకపై కాల్ చేసిన వారి పేరు నంబర్‌తో పాటు రిసీవ్ చేసుకొనే వ్యక్తికి స్పష్టంగా కనిపిస్తుంది. ఈ సేవ అమలుకు సంబంధించిన చర్చలు చాలా కాలంగా కొనసాగుతున్నాయి. సేవ సాధ్యాసాధ్యాలపై సిఫార్సులు ఇవ్వాలని టెలికమ్యూనికేషన్స్ విభాగం 2022 మార్చిలో ట్రాయ్‌ను సంప్రదించింది. ఆ తర్వాత 2024 ఫిబ్రవరిలో ట్రాయ్ తన తొలి సిఫార్సులను సమర్పించగా.. 2025 సెప్టెంబరులో ఆని పునఃపరిశీలన కోరింది. ఈ నేపథ్యంలో ట్రాయ్ తాజాగా ఇచ్చిన సమాధానంలో ప్రభుత్వ సూచనలను పరిగణనలోకి తీసుకుని కొన్ని కీలక మార్పులతో తన మునుపటి సిఫార్సులను పునరుద్ధరించింది. ఈ సేవ ప్రధానంగా మోసపూరిత, స్పామ్ కాల్స్‌ను అరికట్టడమే లక్ష్యంగా దశలవారీగా ప్రవేశపెట్టబడుతుంది. ఇది అన్ని వినియోగదారులకూ డీఫాల్ట్‌గా యాక్టివ్‌గా ఉంటుంది. కానీ, అవసరమైతే ఆప్షనల్‌గా డిసేబుల్ చేసుకునే అవకాశం ఉంటుంది. వినియోగదారుల పేర్లు ఐజఅ ధృవీకరించిన వివరాల ఆధారంగా చూపిస్తాయి. లైసెన్సింగ్ నియమాల్లో కాలింగ్ లైన్ ఐడెంటిఫికేషన్ నిర్వచనాన్ని విస్తరించి.. కాలింగ్ నేమ్ ను కూడా చేర్చనున్నారు. గోప్యత రక్షణలో భాగంగా.. అఒఎఖీ ఎంచుకున్న వినియోగదారుల పేర్లు మాత్రం ప్రదర్శించబడవు. వ్యాపార వినియోగదారులు తమ ట్రేడ్ నేమ్ లేదా ట్రేడ్‌మార్క్‌ను కాలర్ ఐడెంటిటీగా చూపించుకునే వీలు ఉంటుంది. కానీ, అది ప్రభుత్వ ధృవీకరణ ప్రక్రియకు లోబడి ఉంటుంది. అలాగే కొత్త మొబైల్ పరికరాల్లో ఫీచర్ తప్పనిసరిగా ఉండేలా ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ తో సమన్వయం చేయాలని ట్రాయ్ ప్రకటించింది. ఈ సేవను అంతర్జాతీయ ప్రమాణాల ప్రకారం మార్గదర్శకాలకు అనుగుణంగా సప్లిమెంటరీ సేవగా వర్గీకరించారు. ట్రాయ్ తాజా నిర్ణయం మేరకు టెలికాం ఆపరేటర్లకు ఒక వారంలో కనీసం ఒక సర్కిల్‌లో సేవ ప్రారంభించాలని ఆదేశాలు జారీ చేసింది. ఆ తర్వాత 60 రోజుల పైలట్ దశ పూర్తి చేసిన అనంతరం దేశవ్యాప్త రోల్‌అవుట్ జరగనుంది. ఈ కొత్త మార్పు ద్వారా కాల్ ట్రాన్స్‌పరెన్సీ పెరగడం, స్పామ్ లేదా మోసపూరిత కాల్స్‌ను సమర్థవంతంగా అరికట్టడం లక్ష్యంగా పెట్టుకున్నారు.

## ఫీజు బకాయిలను వెంటనే చెల్లించండి: కృష్ణయ్య

హైదరాబాద్,అక్టోబర్29 : స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ల సాధన కోసం త్వరలో బీసీ రథయాత్ర చేపట్టనున్నట్లు తెలంగాణ బీసీ సంఘాల జేఏసీ చైర్మన్, ఎంపీ ఆర్.కృష్ణయ్య తెలిపారు. బీసీ రిజర్వేషన్ల అమలును రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పూర్తి చేయకపోతే నవంబరు రెండవ వారంలో రథయాత్ర ప్రారంభించి రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేపడతామన్నారు. పెండింగ్‌లో ఉన్న ఇంజనీరింగ్, పీజీ, డిగ్రీ కాలేజీ విద్యార్థుల ఫీజు బకాయిలను విడుదల చేయాలని ఎంపీ ఆర్. కృష్ణయ్య మంగళవారం సీఎం రేవంత్‌రెడ్డికి లేఖ రాశారు. ఈ సందర్భంగా విద్యానగర్‌లోని బీసీ భవన్‌లో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల ఫీజు బకాయిలను విడుదల చేయకపోవడం తగదన్నారు.

# మొంథా తుఫాన్ ప్రభావం

తరచూ.. సీవరేజీ ఓవర్ ఫ్లో అయ్యే మ్యాన్ హోల్స్ గుర్తించి నివారణ చర్యలు చేపట్టాలని తెలిపారు. ముంపునకు గురైన ప్రాంతాల్లో మ్యాన్‌హోల్స్ దగ్గర హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. డీప్ మ్యాన్‌హోల్స్ దగ్గర సీవరేజి సూపర్‌వైజర్లు ఉండేలా ఆదేశాలు జారీ చేశారు. నగర ప్రజలు ఎలాంటి పరిస్థితుల్లోనూ మ్యాన్‌హోల్స్ మూతలను తెరవకూడదని అశోక్ రెడ్డి సూచించారు. ఎమ్జర్గ÷న్సీ కోసం జలమండలి హెల్ప్ లైన్ 155313కి కాల్ చేయాలని ఆయన కోరారు. జంట జలాశయాల గేట్లు ఎత్తిన నేపథ్యంలో జలమండలి అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. కాగా, మొంథా తుఫాన్ ప్రభావం కారణంగా తెలంగాణలోని పలు చోట్ల భారీ వర్షాలు కురుస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే నగరంలో గత కొన్ని రోజులుగా వర్షాలు పడుతున్నాయి. హైదరాబాద్ నగరంలో కురుస్తున్న భారీ వర్షాలతో ప్రజలు అతలాకుతలం అవుతున్నారు. వర్షాలతో రోడ్లన్నీ చెరువులను తలపిస్తున్నాయి. మ్యాన్‌హోల్స్ పొంగిపొర్లుతున్నాయి. పలు కాలనీలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. మరికొన్ని ప్రాంతాల్లో కిలోమీటర్ల మేర ట్రాఫిక్ నిలిచిపోవడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. గచ్చిబౌలి, ఖాజాగూడ, నానక్‌రాంగూడ, ముషీరాబాద్, ఆర్టీసీ క్రాస్ రోడ్స్, గాంధీనగర్, కవాడిగూడ, భోలక్‌పూర్, అంబర్‌పేట, కాచిగూడ, నల్లకుంట, బర్కత్‌పురా, బీఎన్‌రెడ్డినగర్, మీర్‌పేట్, బాలాపూర్, బడంగ్‌పేట్, మహేశ్వరం, తుక్కుగూడ, పహాడీషరీఫ్, జవహర్‌నగర్, చిక్కడపల్లి, బాగ్‌లింగంపల్లి, దోమలగూడలో వర్షం కురుస్తోంది. నగర వ్యాప్తంగా భారీ వర్షం కురుస్తుండటంతో లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.

## కాంగ్రెస్ పార్టీ మైనార్టీ పాచిక

తనకు మంత్రి పదవి ఇవ్వాలన్న నిర్ణయంపై ధన్యవాదాలు తెలిపినట్లు తెలుస్తోంది. మంత్రి వర్గ విస్తరణపై గత కొన్ని రోజులుగా ఏఐసీసీలో కసరత్తు జరుగుతోంది. ప్రస్తుతం రాష్ట్ర కేబినెట్‌లో 15 మంది ఉండగా.. మరో ముగ్గురికి మంత్రి పదవులు ఇచ్చేందుకు అవకాశముంది. అయితే, ముస్లిం మైనార్టీ వర్గానికి చెందిన అజాహరుద్దీన్‌కు మాత్రమే ప్రస్తుతం మంత్రి పదవి ఇవ్వాలని నిర్ణయించినట్టుగా తెలుస్తోంది. రాష్ట్రంలో ఎప్పుడు కేబినెట్ ఏర్పడినా.. ముస్లిం మైనార్టీకి ఒక మంత్రి పదవి ఉండేది. కాంగ్రెస్ పార్టీ తరఫున చాలా మంది ముస్లిం మైనార్టీలు ఎన్నికల్లో పోటీ చేసినప్పటికీ ఈసారి ఎక్కడా గెలవలేదు. దీంతో ఆ వర్గానికి కేబినెట్‌లో అవకాశం కల్పించేందుకు సాధ్యపడలేదు. ముస్లిం మైనార్టీ వర్గానికి ఏదో విధంగా మంత్రివర్గంలో స్థానం కల్పించాలనే ఆలోచనతో కాంగ్రెస్ అధిష్ఠానం ఉంది. అజాహరుద్దీన్ జూబ్లీహిల్స్ అసెంబ్లీ స్థానం నుంచి పోటీ చేసి ఓటమి పాలయ్యారు. తాజాగా జరుగుతున్న జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో పోటీ చేసేందుకు సిద్ధపడ్డారు. అయితే, ఆయనకు కాంగ్రెస్ అధిష్ఠానం ఎమ్మెల్సీ పదవి కట్టబెట్టాలని నిర్ణయించింది. గవర్నర్ కోటా కింద ఎమ్మెల్సీలుగా అజాహరుద్దీన్, తెలంగాణ జనసమితి అధ్యక్షుడు కోదండరామ్‌ను కాంగ్రెస్ పార్టీ ఎంపిక చేసింది. అయితే, వీరిద్దరి నియామకానికి గవర్నర్ ఇంకా ఆమోదం తెలపలేదు. ఎమ్మెల్సీ నియామక ప్రక్రియ పూర్తికాకపోయినప్పటికీ అజాహరుద్దీన్ మంత్రిగా ప్రమాణం చేసేందుకు ఏఐసీసీ ఆమోదం తెలిపినట్టు సమాచారం. మంత్రివర్గ విస్తరణపై గత రెండ్రోజులుగా ఏఐసీసీలో విస్తృతంగా చర్చ జరిగినట్టు తెలుస్తోంది. అయితే బిసి రిజర్వేషన్లపై కసరత్తు జరుగుతున్న వేళ కేబినేట్‌లో బిసిల కోటాను పెంచాలని డిమాండ్ వచ్చింది. దీనిని కాంగ్రెస్ పట్టించుకున్నట్లు లేదు. మొదటి సారి ముఖ్యమంత్రితో పాటు 12 మంది మంత్రులుగా ప్రమాణం చేశారు. ఇటీవల జరిగిన మంత్రివర్గ విస్తరణలో ముగ్గురు మంత్రులుగా ప్రమాణం చేశారు. ప్రస్తుతం మరో ముగ్గురికి మంత్రి పదవులు ఇచ్చేందుకు అవకాశం ఉండటంతో కాంగ్రెష్ అధిష్ఠానం ముస్లిం మైనారిటీకి అవకాశం కల్పించింది. ఒక వేళ గవర్నర్ కోటాలో అజాహరుద్దీన్‌కు అవకాశం దక్కని పక్షంలో.. త్వరలో కొన్ని ఎమ్మెల్సీ స్థానాలు ఖాళీ కానున్నాయి. మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత 6 నెలల్లో అజాహరుద్దీన్‌ను ఎమ్మెల్సీని చేసే అవకాశముందని కాంగ్రెస్ వర్గాలు భావిస్తున్నాయి. ఇంకా మిగిలి ఉన్న రెండు మంత్రి పదవులు ఏయే సామాజిక వర్గానికి ఇవ్వాలనే దానిపై కసరత్తు కొనసాగు తున్నట్టు తెలుస్తోంది. దీంతో బిసి సామాజిక వర్గాలు ఒత్తిడి పెంచే అవకాశం ఉంది. రాజగోపాల్ రెడ్డి, మల్‌రెడ్డి రంగారెడ్డి, బీర్ల అయిలయ్యాలు ఎప్పటి నుంచో మంత్రిపదవికి డిమాండ్ చేస్తున్నారు. అజారుద్దీన్ రాకతో ఇప్పుడు హైదరాబాద్‌కు చోటు దక్కినట్లు కానుంది.

## పెనువిపత్తును మిగిల్చిన మొంథా తుపాను

మత్స్యకారులు, చేనేత కార్మికులకు అదనంగా 50 కిలోల చొప్పున బియ్యం ఇస్తున్నాం అని సీఎం తెలిపారు. మొంథా తుఫాను ప్రభావం వల్ల ఏపీలో పలు జిల్లాల్లో పంటలు దెబ్బతిన్నాయి. తుఫాను కారణంగా చేతికి అందివచ్చిన పంట పాడైపోయిందని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలో మొంథా తుఫాను వల్ల జరిగిన ప్రాథమిక నష్టాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో అధికారులు రంగంలోకి దిగారు. ఈ సందర్భంగా మొంథా తుఫాను కారణంగా నష్టపోయిన రైతులని ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఈ క్రమంలోనే రెండు రోజుల్లో అధికారులు నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. సీఎం ఆదేశాలతో శరవేగంగా అధికారులు పంట నష్టంపై వివరాలు తెలుసుకుంటున్నారు. అయితే, ప్రాథమిక అంచనాలు వచ్చాక కేంద్ర ప్రభుత్వానికి నివేదించనుంది ఏపీ ప్రభుత్వం. 249 మండలాలు, 48 మున్సిపాలిటీల్లో 18 లక్షల మందిపై తుఫాను ప్రభావం ఉందని అధికారులు గుర్తించారు. మొంథా తుఫానుతో ఏపీలో ఇద్దరు వ్యక్తులు మృతి చెందారని అధికారులు తెలిపారు. మొంథా తుఫానుతో ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో పంట నష్టంపై అధికారులు ప్రాథమిక అంచనా వేస్తున్నారు. జిల్లాలో పంటలు భారీగా దెబ్బతిన్నాయని చెప్పుకొచ్చారు. 10 వేల హెక్టార్లలో వరిపంట దెబ్బతిన్నట్లు అంచనా వేశారు. 5 వేల హెక్టార్లలో ఉద్యానవన పంటలకు నష్టం కలిగినట్లు అధికారులు గుర్తించారు. అలాగే, రెండు వేల ఎకరాల్లో రొయ్యల చెరువులు నీట మునిగాయని అధికారులు తెలిపారు. తుపాన్ ప్రభావిత ప్రాంతాల్లో పర్యటన సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు బాధితుల కోసం ప్రోటోకాల్‌ను పక్కనపెట్టారు. సీఎం కాన్వాయ్ వెహికల్‌లో కాకుండా ఇన్నోవా కారులోనే బాధితుల వద్దకు వెళ్లారు. సాధారణ వాహనంలోనే బాధితుల దగ్గరకు వెళ్లారు. అల్లవరం మండలంలోని ఓడరేవుల సమీపంలో ఉన్న పునరావాస శిబిరాన్ని ముఖ్యమంత్రి సందర్శించారు. పునరావాస బాధితులకు 25 కేజీల బియ్యంతో పాటు నిత్యావసర సరుకులు అందజేశారు. దాదాపు అరగంట సేపు పునరావాస శిబిరంలోనే గడిపారు. పునరావాస శిబిరంలో వసతుల కల్పనపై బాధితులను అడిగి తెలుసుకున్నారు. అరగట్ల పాలెం, బెండమూరు లంక గ్రామాల్లో నీట మునిగిన పొలాలను సీఎం చంద్రబాబు పరిశీలించారు. రైతులను కలిసి మాట్లాడి పంట నష్టం వివరాలను తెలుసుకున్నారు. డ్రైనేజీ, గుర్రపు డెక్క సమస్య ఉందని, వాటిని క్లియర్ చేయాలని రైతులు ముఖ్యమంత్రిని కోరారు. రైతులు చెప్పిన విధంగా డ్రైన్లను క్లియర్ చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు.

## అవసరమైతే తప్ప బయటకు రావద్దు

పరిస్థితులు సమీక్షిస్తూ అత్యవసర చర్యలకు అధికారులు సిద్ధంగా ఉండాలన్నారు. మత్స్యకారులు చేపల వేటకు వెళ్లవద్దని సూచించారు. పలు రైళ్లు నిలిచిపోయినందున ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. తుపాను ప్రభావం తగ్గే వరకు ప్రజలు.. ప్రభుత్వ సూచనలు పాటించాలని విజ్ఞప్తి చేశారు. మొంథా తుఫాను నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని సీతక్క దిశానిర్దేశం చేశారు. తుఫాను పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ, అత్యావసర చర్యలకు సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. మొంథా తుఫాన్ ప్రభావం తీవ్రంగా ఉన్న మహబూబాబాద్, ములుగు జిల్లాల కలెక్టర్లు, ఇతర అధికారులతో మంత్రి సీతక్క మాట్లాడారు. తుఫాను కారణంగా అధికారులు చేపట్టిన చర్యలపై మంత్రి సీతక్క తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అధికారులకి కీలక ఆదేశాలు జారీ చేశారు. చలిగాలులు తీవ్రంగా ఉన్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉంటూ, స్వీయ నియంత్రణ పాటించాలని సూచించారు. రైతులు పంటల విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మార్గనిర్దేశర చేశారు. పశువుల కాపరులు తమ పశువులని జాగ్రత్తగా చూసుకోవాలని సూచించారు. మత్స్యకారులు చేపల వేటకు వెళ్లవద్దని సూచించారు. ప్రజలు వాగులు, చెరువులు దాటే ప్రయత్నం చేయొద్దని, నీటి ప్రవాహం ఎక్కువగా ఉన్న ప్రాంతాలకు దూరంగా ఉండాలని దిశానిర్దేశం చేశారు. పలు చోట్ల రైళ్లు నిలిచిపోయినట్లు సమాచారం అందుతున్న క్రమంలో ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా తక్షణమే సహాయక చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రయాణికులకు ఆహారం, తాగునీరు వంటి అవసరాలు వెంటనే అందించాలని ఆదేశించారు. తుఫాను ప్రభావం తగ్గే వరకు ప్రజలు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలను పాటించాలని, అత్యవసరమైతే తప్ప ఇళ్ల నుంచి బయటకు రావొద్దని మంత్రి సీతక్క సూచించారు.

## కారు లేకుంటే పిల్లను ఇవ్వలేని పరిస్థితి

ఆయన మాటలను భాజపా ఎద్దేవా చేసింది. ఈ టన్నెల్ ప్రాజెక్టును రద్దు చేసి, మాస్ ట్రాన్స్‌పోర్ట్‌ను విస్తరించాలని భాజపా ఎంపీ తేజస్వీసూర్య డీకే ను కలిశారు. ఈ నేపథ్యంలో ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ.. ప్రజలు కార్లు కొనడం వెనక ఉన్న సామాజిక పరిస్థితి సూర్యకు అర్థం కాదని వ్యాఖ్యానించారు. మీరు సొంత వాహనంలో రాకుండా నేను ఆపగలనా..? ప్రజలు వారి కుటుంబాలతో కలిసి సొంతవాహనాల్లో వెళ్లడానికే మొగ్గుచూపుతారు. వారిని కార్లు వాడొద్దని చెప్పగలమా..? అంతగా అవసరం అనుకుంటే ప్రజా రవాణా వాడుకోమని తమ నియోజకవర్గ ప్రజలకు ఎంపీలు విజ్ఞప్తి చేసుకోవచ్చు. అయితే దానిని ఎంతమంది వింటారో చూడాలి. కారులేని అబ్బాయిలకు పిల్లను ఇవ్వడానికి కూడా ప్రజలు ఆలోచిస్తున్న పరిస్థితి ఉందని శివకుమార్ మీడియాతో మాట్లాడారు. దీనిపై తేజస్వి స్పందిస్తూ.. బెంగళూరు ట్రాఫిక్ సమస్యను తీర్చడానికి టన్నెల్ రోడ్ ప్రాజెక్టును తీసుకువచ్చారని ఇంతకాలం నేను అపార్థం చేసుకున్నాను. కానీ ఇది ఒక సామాజిక సమస్యను తీర్చడానికి ఉద్దేశించిందని డిప్యూటీ సీఎం స్పష్టత ఇచ్చారు. నేను ఎంత తెలివితక్కువగా ఆలోచించాను' అని డీకే వ్యాఖ్యలకు కౌంటర్ ఇచ్చారు. ఉపముఖ్యమంత్రితో భేటీ సందర్భంగా టన్నెల్ రోడ్ ప్రాజెక్టుకు ప్రత్యామ్నాయాన్ని, ప్రజారవాణాకు ప్రాధాన్యత ఇచ్చేలా ప్రతిపాదనలు చేశానని వెల్లడించారు. అయితే వాటన్నింటిని ఆయన తిరస్కరించారని చెప్పారు. కర్ణాటక రాజధాని నగరమైన బెంగళూరులో ట్రాఫిక్ సమస్యలను తీర్చేందుకు ఉద్దేశించిన టన్నెల్ రోడ్ ప్రాజెక్టును సమర్థిస్తూ ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ బుధవారంనాడు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. సొంత కారు లేని అబ్బాయిలకు పిల్లను ఇవ్వడానికి కూడా ప్రజలు ఆలోచించే పరిస్థితి ఉందని అన్నారు. దీనిపై బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య వెంటనే స్పందించారు. రోడ్ ప్రాజెక్టు ఒక సామాజిక సమస్య తీర్చడానికి ఉద్దేశించిన అంశమని ఇంతవరకూ తాను ఆలోచించనే లేదని కౌంటర్ ఇచ్చారు. టన్నెల్ ప్రాజెక్టు రాజధాని ట్రాఫిక్ కష్టాలను తీరుస్తుందని డీకే చెబుతుండగా, ఆ ప్రాజెక్టును రద్దు చేసి ప్రజా రవాణాకు ప్రాధాన్యత ఇవ్వాలంటూ కొన్ని ప్రతిపాదనలను తేజస్వి సూర్య డిప్యూటీ సీఎం ముందుంచారు. డీకేను స్వయంగా ఆయన కలిశారు. అయితే ప్రత్యామ్నాయం అడిగితే సొరంగ మార్గమే వద్దని తేజస్వి చెప్పినందున ఆయన సలహాతో ప్రాజెక్టును ఆపేయలేమని డీకే మీడియా ముందు స్పష్టం చేశారు. ప్రజలు కార్లు కొనడం వెనక సామాజిక పరిస్థితి తేజస్వికి అర్థం కాదన్నారు. ఇవాళ సొంతకారు లేని అబ్బాయిలకు ఆడపిల్లను ఇవ్వడానికి కూడా వెనుకంజ వేస్తున్న పరిస్థితి ఉందని డీకే అన్నారు. డీకే వ్యాఖ్యలపై అంతే వేగంగా తేజస్వి స్పందించారు. బెంగళూరు ట్రాఫిక్ సమస్య తీర్చడానికి రోడ్ ప్రాజెక్ట్ తీసుకువచ్చారని తాను ఇంతకాలం అనుకున్నానని, కానీ ఇది ఒక సామాజిక సమస్యని తీర్చేందుకు ఉద్దేశించినదని డీకే స్పష్టత ఇచ్చారని అన్నారు. తాను చాలా తెలివి తక్కువగా ఆలోచించానంటూ వ్యాఖ్యానించారు. బెంగళూరు ట్రాఫిక్ సమస్యలతో ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతోన్న సంగతి తెలిసిందే ఈ ఐటీ రాజధాని కష్టాలకు టన్నెల్ ప్రాజెక్ట్ ఒక మంచి పరిష్కారం అని డీకే ఎప్పటినుంచో చెప్తున్నారు. దానివల్ల పర్యావరణానికి హాని కలుగుతుందని, ప్రజా రవాణా విషయంలో సరైన పరిష్కారం కాదని సూర్య వ్యతిరేకిస్తున్నారు.

## ఇద్దరు పిల్లలకు ఉరేసి తల్లి ఆత్మహత్య

బెంగళూరు,అక్టోబర్29: కర్నాటకలోని కొప్పళ జిల్లాలో ఇద్దరు పిల్లలను హతమార్చి తల్లి ఆత్మహత్యకు పాల్పడింది. కుకనూరు పోలీస్‌స్టేషన్ పరిధిలో బెణకల్ గ్రామంలో లక్ష్మి భజంత్రి (30), పిల్లలు రమేశ్ (3), జానవి(2)లను హతమార్చి తర్వాత ఆత్మహత్య చేసుకున్నారు. కుటుంబ సమస్యలు కారణమై ఉంటాయని భావించారు. అయితే మృతురాలు లక్ష్మి తల్లి బసవ్వ ఆరోపణలతో కొత్త అంశం వెలుగులోకి వచ్చింది. అదే గ్రామానికి చెందిన బీరప్ప అనే వ్యక్తితో లక్ష్మికి వివాహేతరసంబంధం ఏర్పడిందని,అతడి ఒత్తిడిని తట్టుకోలేక కొన్ని నెలలకాలంగా ఇబ్బంది పడుతున్నట్టు ఆరోపించారు. భర్త పిల్లలను వదిలిపెట్టి వచ్చేయాలని, ఇద్దరం కలసి కాపురం చేద్దామని బీరప్ప వేధించాడని అదే మానసికంగా ఇబ్బంది కలిగి లక్ష్మి ఆత్మహత్యకు పాల్పడినట్టు పేర్కొన్నారు. తొలుత ఇద్దరి పిల్లలను ఉరి వేసి హతమార్చిన తర్వాత లక్ష్మి ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. జిల్లా ఎస్పీ డాక్టర్ రామ్ ఎల్ అరసిద్ధి సంఘటనా స్థలాన్ని పరిశీలించారు.

## సిఎం, పిఎం సీటు ఖాళీగా లేదు

విపక్ష కూటమి సీఎం అభ్యర్థి తేజస్వీయాదవ్ అని ఇప్పటికే ప్రకటన రాగా.. ఎన్డీయే ముఖ్యమంత్రి అభ్యర్థిపై మాత్రం స్పష్టత లేదు. దానిపైనే విపక్షాలు ప్రశ్నలు సంధిస్తున్నాయి. దాంతో తాము నీతీశ్ నాయకత్వంలో బిహార్ ఎన్నికలకు వెళ్తామని ఇటీవల మోదీ ప్రకటించారు.ఆయనే సీఎంగా కొనసాగుతారని తాజాగా అమిత్ షా స్పష్టంచేయడంతో ఎన్డీయే సీఎం అభ్యర్థి ఎవరన్న అంశంపై ఉన్న సందిగ్ధత వీడిపోయింది. ఈ క్రమంలో రాజకీయాల్లో ఏ సీటూ ఖాళీగా లేదని కేంద్ర హోంమంత్రి అమిత్ షా స్పష్టం చేశారు. నీతీశ్ కుమార్ బిహార్ ముఖ్యమంత్రిగా కొనసాగుతారని, కేంద్రంలో నరేంద్రమోదీ ప్రధానిగా ఉంటారని వ్యాఖ్యానించారు. బిహార్‌లో దర్భంగాలో బుధవారం జరిగిన ర్యాలీలో అమిత్ షా కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా కాంగ్రెస్, ఆర్జేడీపై ఆయన వ్యంగ్యాస్త్రాలు గుప్పించారు. ఆర్జేడీ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్ తన కుమారుడు తేజస్వీయాదవ్‌ను ముఖ్యమంత్రిని చేయాలను కుంటున్నారని, కాంగ్రెస్ అగ్రనాయకురాలు సోనియా గాంధీ తన కుమారుడు రాహుల్ గాంధీని పీఎంను చేయాలనుకుంటున్నారని అమిత్ షా విమర్శించారు. కానీ ఆ రెండు స్థానాలు ఖాళీగా లేవంటూ మహాగఠ్‌బంధన్ పార్టీలను ఎద్దేవా చేశారు. ప్రధాని మోదీ బిహార్ మాజీ ముఖ్యమంత్రి కర్పూరీ ఠాకూర్‌కు భారతరత్న ఇచ్చి.. రాష్ట్ర ప్రతిష్ఠను పెంచారని ఈ ఎన్నికల ప్రచారం సందర్భంగా అమిత్‌షా వ్యాఖ్యానించారు. అలాగే పహల్గాం దాడి గురించి ప్రస్తావించారు. ఆ ఉగ్రదాడి జరిగిన వెంటనే మోదీ ఆపరేషన్ సిందూర్‌కు ఆదేశాలు ఇచ్చారని గుర్తుచేశారు.

## 8వ వేతన సవరణ సంఘంతో గొప్ప నిర్ణయం

ఉద్యోగుల ఆర్థిక స్థితి మెరుగుపడటం ద్వారా దేశీయ వినియోగం పెరిగి, ఆర్థిక వృద్ధికి కూడా ఊతమిస్తుందన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ నాయకత్వంలో ప్రభుత్వం ప్రజల సంక్షేమం, ఉద్యోగుల ప్రయోజనాల కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తోందని కిషన్ రెడ్డి తెలిపారు. ఆయన పేర్కొంటూ మోదీ గారు నాయకత్వం వహించిన తర్వాత 2016లో 7వ వేతన సవరణ కమిషన్ ద్వారా ఉద్యోగులకు అనుకూలమైన సంస్కరణలు తీసుకువచ్చారు. 2006లో జరిగిన 6వ పీఆర్సీలో కనీస వేతనం రూ.7 వేలుగా ఉండగా, 7వ పీఆర్సీలో దాన్ని రెండున్నర రెట్లు పెంచి రూ.18 వేలుగా నిర్ణయించారు. అంతేకాకుండా, కనీసం 3 శాతం ఇంక్రిమెంట్ తప్పనిసరిగా ఇవ్వాలనే నిర్ణయం కూడా మోదీ ప్రభుత్వంలోనే తీసుకున్నారని గుర్తుచేశారు. ఇప్పుడు 8వ పీఆర్సీ ద్వారా కేంద్ర ప్రభుత్వం మరిన్ని మార్పులు తీసుకువచ్చిందని, ఈ నిర్ణయం ద్వారా 50 లక్షలకు పైగా కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, 65 లక్షలకు పైగా పెన్షనర్లు లబ్ది పొందనున్నారని కిషన్ రెడ్డి తెలిపారు. ఈ నిర్ణయం దేశవ్యాప్తంగా ఉద్యోగుల సంక్షేమానికి, ఆర్థికాభివృద్ధికి ద్విగుణీకృత ఉత్సాహాన్ని నింపుతుందన్నారు.

## తెలుగు రాష్ట్రాలకు మరో ముప్పు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తీర ప్రాంతమైన యానంతో పాటు గుంటూరు, ప్రకాశం జిల్లాలకు ఈ ముప్పు పొంచి ఉంది. తెలంగాణ రాష్ట్రంలో ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, కామారెడ్డి, కరీంనగర్, సిద్దిపేట, వరంగల్ అర్బన్, వరంగల్ రూరల్, జనగాం, యాదాద్రి భువనగిరి, మహబూబాబాద్, మెదక్, మేడ్చల్-మల్కాజ్గిరి, పెద్దపల్లి జిల్లాలకు ఈప్రమాదం పొంచివుంది. మరాఠవాడా సమీప ప్రాంతాలలైన నాందేడ్, హింగోలి, పర్భణీ. విదర్భా ప్రాంతం కూడా ఫ్లాష్‌ఫ్లడ్ హెచ్చరికలో ఉన్నాయి. బుల్దానా, అకోలా, అమరావతి, వార్ధా, యవత్మాల్, నాగ్పూర్ జిల్లాలకు ఎ÷-లాష్ ఫ్లడ్ హెచ్చికలు జారీ అయ్యాయి. వరద ప్రభావిత ప్రాంతాలకు వెళ్లొదని.. వాగులు, కాల్వలు, చెరువుల దగ్గర తిరగవద్దని ఐఎండీ హెచ్చరించింది. ప్రయాణం ముందు వాతావరణ సమాచారం తెలుసుకోవాలని సూచించింది. రైతులు పంటలు, పశు వులను సురక్షిత ప్రదేశాలకు తరలించాలని.. స్థానిక అధికారులు అత్యవసర సిబ్బందిని సిద్ధంగా ఉంచాలని వాతావరణ శాఖ సూచించింది. అత్యవసర పరిస్థితుల్లో ఆయా జిల్లాల డిజాస్టర్ కంట్రోల్ రూమ్, స్థానిక సహాయ కేంద్రానికి సమాచారం ఇవ్వాలని సూచనలు చేసింది. ఐఎండీ, రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ నుంచి జారీ అయ్యే తాజా సమాచారం తప్పకుండా పాటించాలని భారత వాతవారణ శాఖ పేర్కొంది.



# గ్రామాలను పరిశుభ్రంగా తయారు చేయాలి

**అనుమతి లేకుండా ఇంటి నిర్మాణాలు చేపట్టిన వారి పై కఠిన చర్యలు**

**నవంబర్ 3 నుంచి నవంబర్ 11 వరకు ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్**

**పంచాయతీ శాఖ పని తీరు పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్) : గ్రామాలను పరిశుభ్రంగా తయారు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో పంచాయతీ శాఖ పని తీరు పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, గ్రామాల్లో అనుమతి లేకుండా ఎలాంటి నిర్మాణాలు చేయరాదని. అక్రమ నిర్మాణాల చేసిన వారి పై కఠిన చర్యలు తీసుకుంటామని, నవంబర్ 3 నుంచి నవంబర్ 11 వరకు పెద్దపల్లి జిల్లాలోని ప్రతి గ్రామంలో ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్ చేపట్టాలని , గ్రామాలలో ప్లాస్టిక్ ఎక్కడ ఉండడానికి వీలు లేదని, చిన్న కవర్ కూడా ఉండవద్దని, ఆ రితీలో పారిశుధ్య పనులు చేయాలని కలెక్టర్ సూచించారు. గ్రామీణ ప్రాంతాలలో ఖాళీ స్థలాలు ఎక్కడ చెత్త ఉండకుండా చూసుకోవాలని, ప్రతి ఇంటి నుంచి చెత్త సేకరణకు నిర్దిష్ట షెడ్యూలు ఫాలో కావాలని, ప్రజలు ఎవరు బయట చెత్త వేయడానికి వీలు లేదని అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. గ్రామాలలో ఉన్న పిచ్చి మొక్కలను, పోదలను పూర్తి స్థాయిలో తొలగించాలని , కాల్వల పక్కన ఉన్న చెత్త శుభ్రం చేయాలని, ప్రభుత్వ పాఠశాలలు, ఆసుపత్రులు, పంచాయతీ భవనం, ప్రభుత్వ కార్యాలయాల పరిధిలో పారిశుధ్య నిర్వహణకు అధిక ప్రాధాన్యత కల్పించాలని, గ్రామాలలో అందుబాటులో ఉన్న ట్రాక్టర్లను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. గ్రామాలలో స్పష్టమైన మార్పు కనిపించేలాగా పారిశుధ్య నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రస్తుతం గ్రామీణ ప్రాంతాలలో పన్ను వసూలు చాలా తక్కువగా ఉందని , నవంబర్ 11 నాటికి కనీసం నిర్దేశించుకున్న లక్ష్యంలో 60% పన్ను వసూలు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. తడి చెత్త పొడి చెత్త వేరువేరుగా సేకరించడం పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. గ్రామాలలో త్రాగునీటి సరఫరా వ్యవస్థను చెక్ చేసుకోవాలని ఎక్కడైనా చిన్న చిన్న ఇబ్బందులు ఏర్పడితే వెంటనే పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని, ప్రతి ఇంటికి శుద్ధమైన త్రాగునీరు సరఫరా చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య , ఎంపిఓ లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గోన్నారు.

## అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**రొంపికుంట పంచాయతీ కార్యదర్శి ను విధుల నుంచి తొలగింపు**



పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్) : ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం సంబంధించి ఎటువంటి అక్రమాలకు పాల్పడిన కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష స్పష్టం చేశారు. బుధవారం కమాన్ పూర్ మండలం రొంపికుంట గ్రామం జూనియర్ పంచాయతీ కార్యదర్శి ఎం. తిరుపతి విధుల నుంచి తొలగిస్తూ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఉత్తర్వులు జారీ చేశారు. వారధి సొసైటీ ఔట్ సోర్సింగ్ విధానం ద్వారా కమాన్ పూర్ మండలం రొంపికుంట గ్రామానికి జూనియర్ పంచాయతీ కార్యదర్శి గా విధులు నిర్వహిస్తున్న ఎం. తిరుపతి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నట్లు వచ్చిన ఆరోపణల పై విచారణ చేసిన కలెక్టర్, అక్రమాలకు పాల్పడినట్లు తేలడంతో వెంటనే సంబంధిత ఔట్ సోర్సింగ్ ఉద్యోగ సేవలను టర్మినేట్ చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలు చేస్తుందని, ఈ పథకం అమలులో ఎటువంటి అక్రమాలకు పాల్పడినా అత్యంత కఠిన చర్యలు ఉంటాయని కలెక్టర్ స్పష్టం చేశారు.

## ఆర్ఎ ప్రాజెక్టు ద్వారా రైతులకు శిక్షణ....



ముత్తారం. అక్టోబర్. 29. (ది క్రైమ్ న్యూస్) : ముత్తారం మండలంలోని లక్కారం గ్రామంలో ఆర్ఎ ప్రాజెక్టు ఆధ్వర్యంలో బుధవారం రైతులకు శిక్షణా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఫీల్డ్ ఆఫీసర్ ఎస్. రాజశేఖర్ మాట్లాడుతూ పంట పునరుత్పత్తి, కవర్ క్రాపింగ్, పంట మార్పిడి, బహు పంటలు, అంతర పంటలు, సహజ ఎరువుల వినియోగం, రసాయన ఎరువులు మరియు పురుగుమందుల తగ్గింపు పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించారు. అలాగే నీటి వినియోగ సామర్థ్యం, బాల కార్మికుల నిర్మూలన, కార్మికుల వేతనాలు, హక్కులు, పత్తి పంట తీయడం, నిల్వ, రవాణా సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు. అనంతరం రైతులకు వేపనూనె, పీఎస్బీ, లింగాకర్షక బుట్టలు, జిగురు అట్టలు, కెపీపీఈ కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జీపీ సెక్రటరీ దిలీప్, క్షేత్ర పరిశీలకులు ఎన్. రాజశేఖర్, ఎస్. రాజు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## పోచమ్మ వాడలో డ్రైనేజీలో చెత్త తీయక ప్రజలకు ఇబ్బందులు

**రాష్ట్ర బీఆర్ఎస్ నాయకులు పిల్లి సత్యనారాయణ**





రామగిరి, అక్టోబర్ 29(ది క్రైమ్ న్యూస్):- మంథని పట్టణంలోని పోచమ్మవాడలో కాలువల లోని చెత్తాచెదారం తీయడం లేదని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పిల్లి సత్యనారాయణ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మంథని మున్సిపాలిటీ అధికారులు పోచమ్మ వాడలో డ్రైనేజీ నిర్మాణం చేపట్టకున్నప్పటికీ తాను 20 మీటర్ల మేర డ్రైనేజీని నిర్మించానని ఆయన పేర్కొన్నారు. అధికారులు డ్రైనేజీ నిర్మాణం చేపట్టకపోయినా సరే కానీ డ్రైనేజీలోని చెత్త చెదారం తీయకపోవడం బాధాకరమన్నారు. ప్రజలకు ఉపయోగ పడే డ్రైనేజీ తన స్వంత ఖర్చులతో కట్టించినప్పటికీ మున్సిపాలిటీ ఇబ్బంది డ్రైనేజీ లోని చెత్తాచెదారం ఎందుకు తీయడం లేదో వార్డు ప్రజలకు తెలపాలన్నారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు నీరు నిలిచిపోయి చెత్తాచెదారం కుళ్లిపోయి ఇప్పటికే ప్రజలకు విషజ్వరాలు ప్రబలుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులకు పలుమార్లు చెప్పినప్పటికీ డ్రైనేజీలోని చెత్తచెదారం తీయకపోవడంతో తానే డ్రైనేజీలోని చెత్తాచెదారం తీసేశానన్నారు. అధికారుల దృష్టికి ఎన్నిసార్లు తీసుకుపోయిన ఈ సమస్యను తీర్చడం లేదని దీంతో ప్రజలు అనారోగ్యానికి గురై రోగాల బారిన పడుతున్నారని ఆయన అన్నారు. ఇప్పటికే వర్షాలు పడుతుండడంతో ప్రజలు సీజనల్ వ్యాధులతో బాధపడుతూ గోదావరిఖని, కరీంనగర్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్నారని ఆయన గుర్తు చేశారు. ఇప్పటికైనా మునిసిపల్ అధికారులు స్పందించి పోచమ్మ వాడలోని డ్రైనేజీలలో పూర్తిస్థాయిలో చెత్తాచెదారం తీసివేయాలని ఆయన కోరారు.

## బేగంపేట ఐకెపి విద్యుత్ పనులు త్వరితగతిన పూర్తి చేస్తాం..

**విద్యుత్ శాఖ ఏఈ మహేందర్ రెడ్డి**



రామగిరి, అక్టోబర్ 29(ది క్రైమ్ న్యూస్):- బేగంపేటలోని నూతన ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రంలో విద్యుత్ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేస్తామని విద్యుత్ శాఖ రామగిరి ఏఈ మహేందర్ రెడ్డి తెలిపారు. ఐటీ మంత్రి శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు బుధవారం ఐకెపిని సందర్శించారు. నూతన ఐకెపి కేంద్రంలో ఆరు లెవెన్ కేవీ స్తంభాలు ఆరు ఎల్టీ స్తంభాలతో విద్యుత్ సరఫరా చేయనున్నట్లు ఏఈ తెలిపారు. కార్యక్రమంలో రామగిరి మండల విద్యుత్ శాఖ అధికారులటు పాటు స్థానిక విద్యుత్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## శీలం రాజ్ కుమార్ మృతితో నాకు ఎలాంటి సంబంధం లేదు...

**- సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్**



రామగిరి, అక్టోబర్ 29(ది క్రైమ్ న్యూస్) :- శీలం రాజేశ్వరి-దేవేందర్ ల కుమారుడు రాజ్ కుమార్ మృతితో నాకు ఎలాంటి సంబంధం లేదని మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గత సంవత్సర%శీ% మంథని లోని శ్రీపాదకాలనీ వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో శ్రీపాదకాలనీకి చెందిన హమాలి సోదరులకు రాజ్ కుమార్ కు మధ్య పాత కక్షలతో గొడవ పెట్టుకొని ఒకరి పై ఒకరు దాడులు చేసుకొని ఒకరి పై ఒకరు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసుకున్నారని, దీనితో కొంత మంది పై కూడా కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. అయితే రాజ్ కుమార్ ఆత్మ హత్య ప్రయత్నం చేయడంతో గత సంవత్సర%శీ% పాటు చికిత్స పొంది గత నెలలో మృతి చెందటం జరిగిందని పేర్కొన్నారు. హమాలిలకు రాజ్ కుమార్ కు మధ్య జరిగిన గొడవ విషయం లో నేను ఎక్కడ కూడా జోక్యం చేసుకోలేదని తెలిపారు. రాజ్ కుమార్ మృతి తర్వాత నాకు గిట్టని కొంత మంది ప్రోద్బలంతో నాపై ఆరోపణలు చేయడం సరికాదని తెలిపారు. రాజ్ కుమార్ మృతి తో ప్రత్యక్షంగా గాని పరోక్షంగా గాని నాకు ఎటువంటి సంబంధం లేదని మీ ద్వారా ప్రజలకు తెలియచేస్తున్నాను. చట్టంపై, పోలీసులపై నాకు గౌరవం ఉందని, రాజ్ కుమార్ మృతి సంఘటనపై పూర్తి విచారణ జరుపాలని కోరుతున్నాను.

## క్రీడలలో కార్మికులు జాగ్రత్తలు పాటించాలి

**సింగరేణి క్రీడలలో గాయపడిన అంజి కి మెరుగైన చికిత్స ఏర్పాట్లు**

**యాజమాన్యం కూడా ప్రమాదాలు జరగకుండా తగిన రక్షణ చర్యలు చేపట్టాలి**

**ఐఎన్టియూసీ ఏరియా వైస్ ప్రెసిడెంట్ కోట రవీందర్ రెడ్డి**





రామగిరి, అక్టోబర్ 29(ది క్రైమ్ న్యూస్):- సింగరేణి వ్యాప్తంగా జరుగుతున్న క్రీడలలో భాగంగా ఆర్.జి-త్రి ఏరియా స్పోర్ట్స్ కోఆర్డినేటర్ జవ్వాజి అంజి కబడ్డీ ఆడుతుండగా ప్రమాదవశాత్తు కాలు విరగడం జరిగింది. వెంటనే ఆయనను గోదావరిఖని ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. ఈ విషయం తెలిసిన వెంటనే ఏరియా వైస్ ప్రెసిడెంట్ కోట రవీందర్ రెడ్డి ఆసుపత్రికి వెళ్లి సీఎంఓ తో మాట్లాడి అంజి కి మెరుగైన చికిత్స అందించేందుకు కరీంనగర్‌లోని ప్రైవేట్ హాస్పిటల్‌కి రిఫరల్ చేయించారు. ఈరోజు కరీంనగర్ కి వెళ్లి అంజి ని పరామర్శించి ఆయన ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకొని, ధైర్యంగా ఉండాలని తెలిపి మెరుగైన వైద్య సేవలు అందించాలని హాస్పిటల్ యజమాన్యాన్ని కలిసి మాట్లాడడం జరిగింది. మెరుగైన వైద్య చికిత్స అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్మికులు క్రీడల్లో పాల్గొనేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని, యాజమాన్యం కూడా ప్రమాదాలు జరగకుండా తగిన రక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. పరామర్శించిన వారిలో ఐఎన్టియూసి కేంద్ర కార్యదర్శి, జిఎం కమిటీ సభ్యుడు ఎల్లంకి రామారావు, బ్రాంచ్ సెక్రటరీ బెల్లం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సత్యసాయి సేవా సంస్థల ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీ విజేతలకు సన్మానం

**విద్యార్థి దశ నుండే ప్రేమగా ఉండి సేవా భావం అలవర్చుకోవాలి.**

**శ్రీ సత్యసాయి సేవా సంస్థల జిల్లా అధ్యక్షులు వెంకటస్వామి**

రామగిరి, అక్టోబర్ 29(ది క్రైమ్ న్యూస్):- శ్రీ సత్య సాయి బాబా వారి శతజయంతి ఉత్సవ వేడుకల్లో భాగంగా గత నెలలో ఎనిమ్మిది వ కాలనీలోని స్పందన స్కూల్, కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులకు కృతజ్ఞత పరిపూర్ణ జీవనమునకు మార్గం అనే అంశంపై నిర్వహించిన వ్యాసరచన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు శ్రీ సత్యసాయి సేవా సంస్థల ఆధ్వర్యంలో శాలువాతో సన్మానించి, ప్రశంసా పత్రాలతో, శ్రీసత్యసాయి భగవాన్ జ్ఞాపికను బహుమతిగా అందజేశారు. ఈ సందర్భంగా పాల్గొన్న శ్రీ సత్యసాయి సేవా సంస్థల పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు వెంకటస్వామి, ఎనిమ్మిది వ కాలనీ సమితి కన్వీనర్ నూక రమేష్ లు మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి ఇతరులపట్ల ప్రేమగా మసులుతూ సేవా భావం అలవర్చుకోవాలని సందేశం ఇస్తూ, ఉత్సాహంగా వ్యాసరచన పోటీల్లో పాల్గొన్న విద్యార్థులను అభినందిస్తూ భవిష్యత్తులో వారందరూ శ్రీ సత్య సాయిబాబా వారి ఆశీస్సులతో ఉన్నత స్థాయిలో నిలవాలని దీవించారు. ఈ కార్యక్రమంలో శ్రీ సత్యసాయి సేవాసమితి సభ్యులు సుబ్బారావు, మల్లయ్య, బాణాల లక్ష్మీనారాయణ, ధరణి లక్ష్మణ్, ఆనంతుల రాజు, భాస్కర్, స్పందన స్కూల్ ప్రధానాచార్యులు ఓదెలు, రవీందర్, కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ప్రధానాచార్యులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




## నిశ్చితార్థ వేడుకలో పాల్గొన్న పిఎస్ఆర్



ఎండపల్లి, అక్టోబర్ 29(ది క్రైమ్ న్యూస్): జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం రాజారాంపల్లి గ్రామానికి చెందిన అయితరవేణి భీమయ్య భాగ్యలక్ష్మి దంపతుల కుమారుడు రాజు నిశ్చితార్థ వేడుకల్లో బుధవారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పొనుగోటి శ్రీనివాస్ రావు ( బాపు )పాల్గోని వారిని ఆశీర్వదించారు. ఆయన వెంట మాజీ సర్పంచ్ గెల్లు శేఖర్, బంద్ర గంగాధర్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## నష్టపరిహారం చెల్లిస్తేనే భూములు ఇస్తాం



ముత్తారం. అక్టోబర్. 29. (ది క్రైమ్ న్యూస్) : ముత్తారం మండలంలోని పోతారం గ్రామ సమీపంలో చేపట్టిన గ్రీన్ ఫీల్డ్ రోడ్డు పనులను బుధవారం రైతులు అడ్డుకున్నారు. అనంతరం రైతులు మాట్లాడుతూ మా భూములకు ఒక్క రూపాయి కూడా నష్ట పరిహారం ఇంకా అందలేదని, నష్ట పరిహారం చెల్లించకుండా పనులు ఎలా చేస్తారని అధికారులను, కాంట్రాక్టర్లను అడిగారు. సమాచారం అందుకున్న తహసీల్దార్ మధుసూదన్ రెడ్డి, ఎస్ ఐ రవికుమార్ లు వెంటనే ఘటన స్థలానికి చేరుకొని గ్రీన్ ఫీల్డ్ రోడ్డు కోసం సేకరిస్తున్న భూములను పరిశీలించారు. రైతులతో తహసీల్దార్ నచ్చజెప్పేలా మాట్లాడినా రైతులు వినకపోవడంతో ఆర్డీవోకు చరవాణి ద్వారా రైతులతో మాట్లాడించి నష్టపరిహారం అందించేలా తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో రైతులు తాత్కాలికంగా నిరసన ఆపినట్లు తెలిపారు.

# సంపాదకీయం

## ఓటర్ల జాబితా సవరణలు అవసరమే !

ఓటరు నమోదు ప్రక్రియలో లోపాలను సరిచేయడంలో కేంద్ర ఎన్నికల సంఘం ఇప్పటికీ పక్కా ప్రణాళిక లు చేపట్టడం లేదు. ఆధార్ తరహాలో పర్మినెంట్ నంబర్ వచ్చేలా, మార్పులు చేర్పులు చేసుకునేలా వ్యవస్థను పటిష్ఠం చేయడం లేదు. సాంకేతికంగా ఇంతగా అభివృద్ధి చెందిన దశలో ఇసి సాంకేతికతను అందిపుచ్చుకోవడం లేదు. బీహార్‌ల చేపట్టిన ఓటర్ల సవరణ సర్ తీవ్ర దుమారం రేపిన సంగతి తెలిసిందే. అయితే అందులో విపక్ష కాంగ్రెస్ పార్టీ కుట్రకోణం కూడా ఉంది. ఓట్లను తొలగిస్తే ప్రజలు తిరుగుబాటు చేయాలి. తమ ఓట్లు గల్లంతు అయ్యాయని చెప్పాలి. కానీ ఎక్కడా ఇలాంటి ఆరోపణలు రాలేదు. ఒకవేళ ఒకటిరెండుచోట్ల వచ్చినా, స్థానిక అధికారులను కలిసి వారు తమ ఓటును పునరుద్దరించుకున్నారు. పెద్ద మొత్తంలో ఓట్లు గల్లంతు అయినట్లుగా ..ఓట్ చోరీ గురించి ఆరోపణలు చేసి, అభాసుపాలయిన రాహుల్ గాంధీ ఎక్కడా ఓట్ల గల్లంతుపై ఒక్కటంటే ఒక్క అఫిడవిట్ దాఖలు చేయలేకపోయారు. సుప్రీం కూడా ఇదే సూచించింది. ఓట్లు గల్లంతయిన వివరాలను సమర్పించాలని కోరితే రాహుల్ ఇప్పటికీ ముందుకు రాలేకపోయారు. అంటే ఇందులో ప్రచారయావ తప్ప నిజాలు లేవని తెలుస్తోంది. ఈ క్రమంలో దేశంలోని మరికొన్ని రాష్ట్రాల్లో సర్ ప్రక్రియను కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. తొమ్మిది రాష్ట్రాలు, మూడు కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ చేపట్టనున్నట్లు భారత ఎన్నికల సంఘం ప్రకటించింది. దేశంలో చనిపోయిన వారి ఓట్లతో పాటు అక్రమంగా చొరబాటు ద్వారా వచ్చిన వారి ఓట్లను గుర్తించి తొలగిచాల్సిందే. ఇందులో ఎలాంటి రాజీపడాల్సిన అవసరం లేదు. మన ఓటర్ల జాబితాలో దేశ విద్రోహశక్తులు చేరి, మన ప్రజాస్వామ్యాన్ని పరిహాసం చేసే చర్యలు వ్యతిరేకించాల్సిందే. రోహింగ్యాలు. బంగ్లాదేశ్ నుంచి అక్రమంగా వచ్చి తిష్టవేసిన వారి ఓట్లను నిర్దాక్షిణ్యంగా తొలగించాల్సిందే. ఎన్నికల పక్రియకు రెండు నెలల ముందు బీహార్‌లో చేపట్టిన ఎస్‌ఐఆర్‌పై విమర్శలు వెల్లువెత్తడంతో అత్యున్నత న్యాయస్థానంలో పలు కేసులు దాఖలయ్యాయి. విచారణ చేపట్టారు. ఓట్ల తొలగింపు ఆధారాలు చూపుతూ అఫిడవిట్ దాఖలు చేయాలని విపక్షనేత రాహుల్‌కు సుప్రీం సూచించింది. అయితే దీనిపై ఆయన ఒక్క అఫిడవిట్ కూడా దాఖలు చేయలేదు. ప్రస్తుత దశలో వివిధ రాష్ట్రాల్లో 51 కోట్ల మందిపైగా ఓటర్ల వివరాలు నిగ్గుతేల్చే ఎస్‌ఐఆర్‌ను చేపట్టడం ప్రజాస్వామ్యం పట్ల నిబద్ధతను చాటుకోవడంగానే చూడాలి. ఈ వ్యవహారంలో రాజకీయ పార్టీలు తప్పుదోవ పట్టించే ప్రకటనలు మానాలి. స్థానిక సంస్థలకు, రాష్ట్ర అసెంబ్లీకి ఎన్నికలు జరుగుతున్న ప్రస్తుత తరుణంలో ఎస్‌ఐఆర్ చేపట్టవద్దని కేరళ శాసనసభ ఏకగ్రీవంగా తీర్మానాన్ని ఆమోదించడం రాజకీయ దురుద్దేశంతో కూడుకున్నదే. ఇది ఓ రకంగా ఓఎన్నికల సంఘం విధుల్లో తలదూర్చడమే అవుతుంది. ఎవరు ఓటరో కాదో తేల్చుకునే బాధ్యత ఎన్నికల సంఘానిదే. ప్రసాజ్వామ్య వ్యవస్థలో ఓటర్ల జాబితాను ఎప్పటికప్పుడు సరిచేయడం అత్యవసరం. ప్రజలు తమ ఉపాధి, విద్య, ఉద్యోగం తదితర అవసరాల కోసం అనేక ప్రాంతాలకు వెళుతుంటారు. కొంతమంది చనిపోవడం, 18 ఏళ్లు నిండినవారు కొత్తగా నమోదు కావడం కూడా జరుగుతుంది. ఈ క్రమంలో ఓటర్ల జాబితా ఆధునీకరణ పక్రియ అత్యంత పారదర్శకంగా, జవాబుదారీతనంగా, రాజకీయ పక్షపాత రహితంగా, అనుమానాలకు తావివ్వని విధంగా చేపట్టాల్సిందే. స్వేచ్ఛాయుత, నిష్పక్షపాతమైన ఎన్నికలు భారత రాజ్యాంగ మౌలిక వ్యవస్థకు మూలస్తంభం లాంటిది. వాటిని నిర్వహించే ఎన్నికల కమిషన్ ఈ వ్యవస్థను బలోపేతం చేస్తూ పోవాల్సిందే. అయితే శేషన్ లాంటి వారు ఎన్నికల కమిషనర్‌గా ఉన్న సమయంలో పారదర్శక ఎన్నికలకు అవకాశం ఏర్పడింది. ఆ తరవాత ఎన్నికల కమిషనర్లుగా వచ్చిన వారెవ్వరూ శేషన్ అడుగుజాడల్లో నడవలేదు. ప్రధాని, ప్రతిపక్ష నేత, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తితో కూడిన కమిటీ ఎన్నికల కమిషనర్ల నియామకాలను చేపట్టే విధానాన్ని మోడీ ప్రభుత్వం మార్పు చేసింది. సిజెఐని తొలగించి, ఆ స్థానంలో సీనియర్ కేబినెట్ మంత్రిని సభ్యుడిగా చేర్చింది. ఈ విధానం సరికాదని, ఎన్నికల కమిషనర్ల నియామకంలో అధికార పార్టీకి అనుచితమైన అధికారం ఉండకూడదని ఇచ్చిన సుప్రీంకోర్టు తీర్పును పక్కనపెడుతూ పార్లమెంటులో చట్టం చేసింది. బీహార్ ఎస్‌ఐఆర్ పక్రియపై సుప్రీంకోర్టు తుది తీర్పు ఇవ్వనే లేదు. ప్రస్తుత పరిస్థితుల్లో తాజాగా దేశవ్యాప్తంగా ఎస్‌ఐఆర్ చేపట్టడం వల్ల కొందరికి అనుమానాలు రావచ్చు. కానీ ఓటర్ల జాబితాలను నవీకరించుకోవాలన్న సంకల్పాన్ని నిలదీయలేం. కేరళ, తమిళనాడు, పశ్చిమ బెంగాల్ తదితర రాష్ట్రాల్లో ఏవైనా అభ్యంతరాలను పక్కన పెడితే నిలదీయాలి. అర్హులైన వారి ఓట్లు గల్లంతయితే అడగాలి. అంతేగానీ ప్రక్రియను చేపట్టడాన్ని నిలదీయడం లేదా బహిష్కరించడం ఫెడరలిజానికి గొడ్డలిపెట్టు. ప్రజాస్వామ్యానికి ఏమాత్రం శ్రేయస్కరం కాదు. సర్ ప్రక్రియ సక్రమంగా సాగడానికి, పారదర్శకంగా జరగడానికి ఆయా రాష్ట్రాల ప్రభుత్వాలు తోడ్పాటును అందించాలి.

# తీరప్రాంతాల్లో విపరీతమైన ఈదురుగాలులు



### రానున్న 24 గంటలు భారీ వర్షాలు కురిసే అవకాశం

### అప్రమత్తంగా ఉండాలని అధికారుల హెచ్చరికలు

విశాఖపట్టణం,అక్టోబర్29 : మొంథా తుఫాన్ ప్రభావంతో విశాఖ తీరం వెంబడి ఈదురు గాలులు బలంగా వీస్తున్నాయి. గంటకు 50 నుంచి 60 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీచాయి. తుఫాన్ ప్రభావంతో విశాఖలో వర్షం మొదలైంది. మొంథా తుఫాను బలహీనపడి.. తీవ్ర అల్పపీడనంగా మారింది. రానున్న 24 గంటలు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు చెప్పారు. తుఫాను ప్రభావం పూర్తిగా తొలిగేవరకు నగరవాసులు అప్రమత్తంగా ఉండాలని అధికారుల హెచ్చరికలు జారీ చేశారు.మొంథా తుఫాను ప్రభావంతో అనకాపల్లి జిల్లాలో రెండు రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ వర్షాలకు అనకాపల్లిలో శారదా నది ఉధృతంగా ప్రవహిస్తోంది. జిల్లాకు భారీ వర్షాలు పడే సూచనలు చేయడంతో అనకాపల్లి నుండి వివిధ ప్రాంతాలకు వెళ్లే 62 బస్సు సర్వీసులను ఆర్టీసీ అధికారులు రద్దు చేశారు. తుఫాన్ కారణంగా నంద్యాల జిల్లా నందికొట్కూరు నియోజకవర్గంలోని శివపురం, లింగాపురం మధ్య రాకపోకలు బంద్ అయ్యాయి. మొంథా తుఫాను ప్రభావంతో ఒంగోలు నగరంలో వెంకటేశ్వర కాలనీ ప్రాంతం నీట మునిగింది. కాలనీలోకి వెళ్లే రహదారులు మొత్తం జలమయం అయ్యాయి. తుఫాన్ ప్రభావం, పంట నష్టంపై ప్రభుత్వం దృష్టి పెడుతోంది. అధికారులు తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో పునరావాసం, ఆహారం, మందులు సరఫరా చేస్తున్నారు. విద్యుత్ పునరుద్ధరణ, చెట్లు తొలగింపు పై త్వరితగతిన చర్యలు తీసుకుంటోంది ప్రభుత్వం. భారీ వర్షాలు కొన్ని జిల్లాల్లో కురుస్తుండడంతో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని సీఎం చంద్రబాబు ఆదేశాలు ఇచ్చారు. తుఫాన్ తీవ్రత, తాజా పరిస్థితులపై సీఎం చంద్రబాబు ప్రజలను ఉద్దేశించి మాట్లాడే అవకాశం ఉంది. మొంథా తుఫాను నేపథ్యంలో అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండలంలో సోమవారం రాత్రి నుండి బుధవారం వరకు ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తుంది.మంగళవారం రాత్రి నుండి వర్షానికి తోడు బలమైన ఈదురు గాలులు వేయడంతో మండలంలో లబ్బర్తి, దూసరపాము, కింద్రరోడ్ వయ్యాడు తదితర ప్రాంతాల్లో వృక్షాలు, విద్యుత్ స్తంభాలు నేల కోరడంతో మండలంలో విద్యుత్తుకు 12గంటలుగా అంతరాయం ఏర్పడింది. రహదారికి అడ్డంగా కూలిన వృక్షాలను యుద్ధ ప్రాతిపతికన తొలగించాలనిస్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అంబేద్కర్,తహశీల్దార్ అల్లు సత్యనారాయణ, ఎంపీడీవో లోకుల యాదగిరిశ్వరరావు, రాజవొమ్మంగి సీఐ గౌరీశంకర్,ఎస్సై శివకుమార్ ఆదేశించారు. మండలంలోని వనకరాయి గ్రామంలో పెద్ద చింతచెట్టు మేకలు కళ్ళంపై కూలిపోయింది. ఈ ప్రమాదంలో ఒక మేక మృతిచెందగా మిగతా ఎటువంటి ప్రాణనష్టం జరగలేదని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అంబేద్కర్ తెలిపారు. రాజవొమ్మంగి నుండి అడ్డతీగల వెళ్లే రహదారిలో కరెంట్ స్తంభాలపై చెట్లు కూడడంతో విద్యుత్ స్తంభాలను విద్యుత్ శాఖ అధికారులు తిరిగి కొత్తవి ఏర్పాటు చేసే పనిలో నిమగమయ్యారు. భారీ వర్షాలకు ఒట్టిగడ్డ, గింజర్తి, నెల్లిమెట్ల, మాతంగి లబ్బత్తి అనంతగిరి వాగులు పొంగి ప్రవహించడంతో అటుగా వెళ్లే రాకపోకలు నిలిచిపోయాయి. పూర్తిగా వరదలు తగ్గేవరకు ప్రజలు రాకపోకలు సాగించరాదని అధికారులు ప్రజలను కోరారు.మండలంలోని ప్రత్తి,వరి,పొగాకు పంటలు ఈదురు గాలులకు పలుచోట్ల నేలకోరిగాయి. ఈ నేపథ్యంలో రైతులు ఆందోళన చెందుతున్నారు. మండలంలోని పలు వాగులను అధికారులు పర్యవేక్షించి వాగులు ఎట్టి పరిస్థితుల్లోనూ దాటకూడదని సూచించారు. వాగుల వద్ద అధికారులు పహార కాశారు. రానున్న రెండు రోజులు తుఫాను ప్రభావంతో వర్షాలు ఎక్కువగా కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో ప్రజలు ఇళ్ల నుండి బయటకు రావద్దని,ప్రయాణాలు వాయిదా వేసుకోవాలని, వద్దులు చిన్నపిల్లలు గర్భిణీలు బాలింతలు మరింత జాగ్రత్తగా ఉండాలని సూచించారు, ప్రజలు రైతులు జాగ్రత్తలు పాటించాలని సూచించారు.

## విపత్తు సమయంలో విష ప్రచారమా: లోకేశ్

అమరావతి,అక్టోబర్29 : విపత్తుల సమయంలో మానవత్వం ఉన్న ఎవరైనా ప్రజలకు సాయం చేస్తారని.. వైకాపా అధ్యక్షుడు జగన్ మాత్రం ఫేక్ న్యూస్ వ్యాప్తి చేస్తూ విష రాజకీయాలు చేస్తున్నారని మంత్రి నారా లోకేశ్ ఆగ్రహం వ్యక్తంచేశారు. బెంగళూరు ప్యాలెస్‌లో సేదతీరుతూ దొంగ మీడియా ద్వారా అసత్య ప్రచారాలు వ్యాప్తి చేస్తున్నారని మండిపడ్డారు. ఈ మేరకు లోకేశ్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. 'కాకినాడ జిల్లా కొత్తపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్‌లోని పునరావాస కేంద్రంలో ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసింది. అక్కడ ఉన్నవారికి ఎలాంటి లోటు లేకుండా చర్యలు తీసుకున్నాం. వదంతులు నమ్మొద్దు.. ఇది ప్రజల ప్రభుత్వం. అత్యవసర సాయానికి టోల్‌ఫ్రీ నంబర్ 18004250101 ఏర్పాటు చేశాం' అని లోకేశ్ పేర్కొన్నారు.

## శ్రీశైలం ఘాట్‌రోడ్డులో విరిగిపడ్డ భారీ కొండచరియలు

శ్రీశైలం,అక్టోబర్29 : మొంథా తుఫాను ప్రభావంతో ఏపీ వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. కుండపోత వర్షాలకు నదులు, వాగులు, వంకలు పొంగి పొర్లుతున్నాయి. పలుచోట్ల కొండచరియలు విరిగిపడు తున్నాయి. తాజాగా భారీ వర్షాలకు శ్రీశైలం ఘాట్ రోడ్డులో భారీ కొండచరియలు విరిగిపడ్డాయి. తుఫాను ప్రభావంతో శ్రీశైలంలో ఎడతెరిపిలేని వర్షం కురుస్తోంది. ఈ వర్షానికి డ్యామ్ ఘాట్ రోడ్డుపై భారీ కొండచరియలు విరిగిపడ్డాయి. దీంతో హైదరాబాద్-శ్రీశైలం మార్గంలో బస్సుల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ట్రాఫిక్ భారీగా నిలిచిపోయింది. అప్రమత్తమైన పోలీసులు జేసీబీ సాయంతో రోడ్డుపై పడిన బండరాళ్లను తొలగిస్తున్నారు. మరోవైపు లింగాలగట్టు చెక్ పోస్ట్ వద్ద వాగు ఉప్పొంగి ప్రవహిస్తోంది.



## వరి రైతులను నిండా ముంచేసిన తుఫాన్

### పంటపై ఆశ వదిలేసుకోవాల్సిన పరిస్థితి


### ప్రభుత్వం తమని ఆదుకోవాలని కోరుతున్న రైతులు

విజయవాడ,అక్టోబర్29 : మొంథా' తుఫాన్ వరి రైతులను నిండా ముంచేసింది. భారీ వర్షాలకు ఈదురుగాలులు తోడవడంతో పంటనష్టం మరింత పెరిగింది. బాపట్ల, వేమూరు, రేపల్లె, తెనాలి ప్రాంతాలలో వేల ఎకరాలలో వరి నేలవాలిపోయింది. కంకుల దశకు వచ్చిన వరి పంట పూర్తిగా నేలకొరిగింది. వరుసగా వర్షం కురుస్తుంధంతో పంటపై రైతులు ఆశ వదిలేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. కళ్ల ముందే పంట నాశనం అవుతుండడంతో రైతులు ఆవేదన చెందుతున్నారు. ప్రభుత్వం తమని ఆదుకోవాలని కోరుతున్నారు. తుఫాన్ ప్రభావంతో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని వరి పంటలకు అపార నష్టం వాటిల్లింది. చేతికి అంది వచ్చిన సమయంలో వరి పంట నేలకొరిగింది. ఆరుగాలం కష్టించి పండించిన వరి పంటలు నేలపాలు కావడంతో రైతులు గగ్గోలు పెడుతున్నారు. ఎకరానికి 30 వేల నుండి 40 వేల రూపాయల వరకు నష్టం వాటినట్టు వాపోతున్నారు. ఎకరానికి 40 బస్తాలు వచ్చే దిగుబడి ఇప్పుడు 10 నుండి 20 బస్తాలు మాత్రమే వచ్చే పరిస్థితి నెలకొందని అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. ఎన్టీఆర్ జిల్లాలో మంథా తుఫాను ప్రభావంతో భారీగా వర్షాలు కురుస్తున్నాయి. లోతట్టు ప్రాంతాలు జలమయ మయ్యాయి. నదీ పరీవాహక ప్రాంతాలలో పూర్తి జాగ్రత్తలు తీసుకుంటున్నాం అని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ అన్నారు. పునరావాస కేంద్రాలు, కొండచరియలు విరిగిపడే ప్రాంతాలలో జాగ్రత్తలు తీసుకుంటున్నా మన్నారు. పంట నష్టాన్ని అంచనా వేసేందుకు డ్రోన్లను వినియోగిస్తున్నామని, బుడమేరు ప్రస్తుతం కంట్రోల్లో ఉందని జిల్లా కలెక్టర్ లక్ష్మి చెప్పారు. 'మొంథా' తుఫాన్ వరి రైతులను నిండా ముంచేసింది. ఆరుగాలం కష్టించి పండించిన వరి పంటలు నేలపాలు కావడంతో గుంటూరు జిల్లా రైతులు గగ్గోలు పెడుతున్నారు. భారీ వర్షాలకు ఈదురుగాలులు తోడవడంతో పంటనష్టం మరింత పెరిగింది. బాపట్ల, వేమూరు, రేపల్లె, తెనాలి ప్రాంతాలలో వేల ఎకరాలలో వరి నేలవాలిపోయింది. కంకుల దశకు వచ్చిన వరి పంట పూర్తిగా నేలకొరిగింది. ప్రభుత్వం తమని ఆదుకోవాలని కోరుతున్నారు.



## సాయం చేయడం అదృష్టం !

తిరుమల : ఎవరికైనా సహాయం చేసే అవకాశం కలగడం ఒక అదృష్టంగా భావించాలి. అలాంటి అదృష్టం మనకు కలగజేసినవాళ్ళకు కృతజ్ఞతలు చెప్పాలి. అప్పుడు మనలో ఏదైనా ఇసుమంత అహంకారం ఉంటే అది కూడా ప్రక్షాళన అయిపోయి స్వచ్ఛమైన హృదయంతో నిలవగలుగుతాం. ఎవరైనా మనంచేసే సహాయాన్ని పొగడటానికి ప్రయత్నిస్తే 'ఈశ్వరార్పణం' అనే ఒక్కమాటతో సరిపుచ్చవచ్చు. అన్నదానం అనే పుణ్యకార్యాన్ని ఒక ధనికుడు, ఒక పేదవాడు కూడా చేయవచ్చు. ధనికుడు పెట్టినంత రుచికరమైన అన్నాన్ని పేదవాడు పెట్టలేకపోవచ్చు. దాన ఫలితం అన్నంరుచిని బట్టి ఉండదు. ఇంకొకడు తాను తినడానికి చాలినంత లేకపోయినా, ఉన్నదాంట్లోనుంచే ఇంకొకడి ఆకలి తీరుస్తాడు. అతడు దేవుడికి అత్యంత ప్రేమపాత్రుడు. హనుమంతుడు తన గొప్పతనం చూపడం కోసం సముద్ర లంఘనం చేయలేదు. రామదండు కోరిక మేరకు సీతాన్వేషణలో భాగంగా, అంతటి సాహసం చేశాడు. 'నువ్వు చేయగలవు... నువ్వు మాత్రమే ఈ ఘనకార్యం సాధించగలవు' అని ఆ స్వామికి, ఆయన బలాన్ని కపివీరులు గుర్తు చేశారు. వినయశీలి తన గొప్పతనాన్ని తాను ఎప్పుడూ చెప్పుకోడు! కొద్దినైపుణ్యం ఉన్నంతనే, మరికొంచెం కండబలం ఉన్నంతనే, ఏదో ఒకమార్గంలో సొమ్ము సంపాదించగానే, విర్రవీగాలని గుణం పుట్టేవాళ్లు- హనుమాన్ దివ్యరూపాన్ని గుర్తుతెచ్చుకుంటే... తమవి కుప్పిగంతులు మాత్రమేనని తెలుసుకోగలుగుతారు!



ఆధ్యాత్మికం

# అధికారం కోసం ఎన్నేళ్లైనా ఆశ చూపతనే ఉంటరు

**రాష్ట్రంలో అప్పులు చేసి ఢిల్లికీ మూటలు మోస్తాండ్లు**

**మంత్రి హెూదాలో ఉండి నలుగురి సాయం చేయని ఎమ్మెల్యే శ్రీధర్**

**24నెలల్లో కనీస అవసరాలు తీర్చలేదని ప్రజలు అర్థం చేసుకుండ్లు**

**గ్రామాల్లో కాంగ్రెస్ కార్యకర్తలే తిరుగలేని పరిస్థితులు ఏర్పడ్డయ్**

**మన ఊరు ...మన రాష్ట్ర పార్టీ అంటే బీఆర్ఎస్ పార్టీనే**

**అధికార పార్టీ వదిలి వచ్చినోళ్లు చరిత్రలో నిలిచిపోతరు**

**మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**



రామగిరి, అక్టోబర్ 29(ది క్రైమ్ న్యూస్):- ప్రజలకు హామీల ఆశలు చూపి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం, పాలకులు ఇంకా ఎన్నేళ్లయినా గవే ఆశలు చూపుతారే తప్ప ఏ ఒక్కటి నెరవేర్చరని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. మంథని పట్టణంలోని రాజగృహాలో బుధవారం మల్హార్ మండలం అన్సాన్పల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కాసర్ల రాజయ్య, మాజీ సైనికుడు భనోత్ రాజు కుమార్ (డిల్లీ రాజు), లావుడ్య రాణా సింగ్,ఇంజపూరి కుమార్ యాదవ్,కాంగ్రెస్ సీనియర్ నాయకులు ధరంసోత్ లక్ష్మణ్ నాయక్, నాంసాని కుమార్ యాదవ్, లావుడ్య రాజు, తోట్ల సమ్మయ్య, జంగ పెద్ద అయిలయ్య, తోట్ల ఓదెలు, భనోత్ సింగనాయక్, లావుడ్య తిరుపతి, గుగులోత్ చిన్న రాజు, లావుడ్య రవీందర్, గుగులోత్ రాజేష్, లావుడ్య శ్రీధర్, లావుడ్య తరుణ్, భూక్య రాజేష్, లావుడ్య సతీష్, లావుడ్య నరేష్, తొట్ల కుమార్ యాదవ్, బానోత్ తిరుపతి, లావుడ్య శ్రీనివాస్, సజ్జల శ్రీకాంత్, సజ్జల గణేష్, బూడిది రమేష్, అజ్మీరా శివాజీ, గుగులోతు ప్రశాంత్, భూక్యా శ్రీనివాస్, గుగులోత్ దేవేందర్ మరియు పెద్ద ఎత్తున సుమారు వంద మంది కాంగ్రెస్ పార్టీకి చెందిన గ్రామశాఖ, యూత్ కాంగ్రెస్, సీనియర్ నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరగా వారికి ఆయన కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 24నెలల కాలంలో కాంగ్రెస్ పనితీరును ప్రజలు అర్థం చేసుకుంటున్నారని అన్నారు. పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని పదేళ్లు పాలించిన కేసీఆర్ అప్పు చేసైనా పప్పు కూడు పెట్టిండని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అప్పులు చేసి ఢిల్లీకి మూటలు మోసుకుపోతుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 24 నెలలు గడుస్తున్నా రాష్ట్రంలో రేవంత్‌రెడ్డి, ఇక్కడ ఎమ్మెల్యే శ్రీధర్‌లు కనబడకుండా కనీస సౌకర్యాలు కల్పించకుండా ఇచ్చిన హామీలను తుంగలోతొక్కారని ఆయన ఎద్దేవా చేశారు. నమ్ముకున్న కార్యకర్తలు తమ ప్రభుత్వం వస్తే ఏదోచేస్తామని ఆశపడితే తమ ఇంట్లో వాళ్లే తిట్టే పరిస్థితులు తీసుకువచ్చారన్నారు. ఇంట్లో అవ్వ నాలుగు వేల పింఛన్, అక్క 2500మహాలక్ష్మి, బయటకు పోతే రైతులు రైతుబంధు, రైతుబీమా, బోనస్ ఏదని అడుగుతుంటే అవమానాలకు గురవుతున్నారని ఆయన అన్నారు. ఈనాడు గ్రామాల్లో కాంగ్రెస్ కార్యకర్తలే తిరుగలేని పరిస్థితులు నెలకొనడాన్ని గమనించిన అన్సాన్పల్లి వాసుల్లో చైతన్యం వచ్చిందని, తూర్పు నుంచే ఉద్యమంలా మొదలైందన్నారు. ఇటీవలనే బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లోకి చేరిన సింగిల్ విండో డైరెక్టర్ రాజబాబు సైతం తిరిగి బీఆర్ఎస్‌లోకి రావడం జరిగిందని, అయితే పాత వాళ్లు కొత్త వాళ్లను కలుపుకుని రావడం శుభసూచికమని, ఇదే స్ఫూర్తితో ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. గ్రామాల్లో పాత వాతావరణం రావాలంటే, గ్రామ అభివృద్ధి కనబడాలంటే మన ఊరు పార్టీ, మన రాష్ట్ర పార్టీ బీఆర్ఎస్‌తోనే సాధ్యమన్నారు. ఇంకా మూడేళ్ల సమయం ఉంది మీ అవసరాలు తీర్చుతామని చెప్పినా వినకుండా బీఆర్ఎస్‌లోకి రావడం అభినందనీయమని, ఇంకా మూడేళ్లయినా కాంగ్రెస్ పార్టీ ఆశలు మాత్రమే చూపిస్తుందన్నారు. మంథని ఎమ్మెల్యే శ్రీధర్ మంత్రి హెూదాలో ఉండి కూడా సొంతూరిలో నలుగురికి సాయం చేయలేదని, ఓనలుగురికి ఉద్యోగాలు ఇప్పించలేదన్నారు. 40ఏండ్లు ఒకే కుటుంబానికి అధికారం ఇచ్చినా వాళ్ల బాగు కోసం చూసుకున్నారే తప్ప ఓట్లు వేసి ప్రజల గురించి ఏనాడు ఆలోచన చేయలేదని విషయాన్ని సమాజం గుర్తించాలన్నారు. ధన్వాడ గ్రామంలో ఇప్పటి వరకు ఒక్క ఇందిరమ్మ ఇళ్లు పూర్తి చేయించలేదని, వాళ్లు మాత్రం ఇండ్లు నిర్మించుకుంటారే కానీ పేదోడికి మాత్రం ఇళ్లు అవసరం లేదనే ఆలోచన దుద్దిళ్ల కుటుంబానిదన్నారు. మండలానికో ఇంటర్నేషనల్ స్కూల్ ఇస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చాడని, కానీ గత ప్రభుత్వంలో గొప్పగా నడిచిన గురుకుల నిర్వహణను గాలికి వదిలేశారని, కనీస వసతులు కూడా కల్పించడం లేదని ఆయన విమర్శించారు. అధికార పార్టీని వీడి ప్రతిపక్ష పార్టీలో చేరిన వారే చరిత్రలో నిలిచిపోతారని, ఆనాడు పదేళ్ల అధికారంలో ఉన్నప్పుడు వాడుకుని అధికారం పోయినంక వెళ్లిన వారి పేర్లను పింక్ బుక్ లో రాసుకున్నామన్నారు. కష్టకాలంలో వచ్చిన వాళ్లు గుర్తుండి పోతారని, అన్సాన్పల్లి వాసులు చరిత్రలో నిలుస్తారన్నారు. నియోజకవర్గంలో అత్యధిక శాతం ఉన్న బీసీ, ఎస్సీ ఎస్టీ మైనార్టీల్లో చైతన్యం వచ్చే వరకు వారి ఆకలి తీరే వరకు తన పోరాటం ఆగదని ఆయన స్పష్టం చేశారు.



# జిల్లాలో మాదకద్రవ్యాల నిర్మూలనే ప్రధాన లక్ష్యం

**నశా ముక్త్ భారత్ అభియాన్ పై అవగాహన కార్యక్రమం...**

**చైల్డ్ హెల్ప్ లైన్ జిల్లా కోఆర్డినేటర్ కదారి శ్రావణ్...**




ఎండపల్లి, అక్టోబర్ 29(ది క్రైమ్ న్యూస్): జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ ఆదేశాల మేరకు, మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నశా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమాలు జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా నిర్వహించబడ్డాయని చైల్డ్ హెల్ప్ లైన్ జిల్లా కోఆర్డినేటర్ కదారి శ్రావణ్ అన్నారు. మత్తు పదార్థాలు మాదకద్రవ్యాల నిర్మూలన లో భాగంగా మిషన్ పరివర్తన నషా ముక్తి భారత్ అభియాన్ సే నో టు డ్రగ్స్ - ఎస్ టూ డ్రీమ్స్ అండ్ గోల్స్ కార్యక్రమం చేపట్టడం జరిగిందని తెలిపారు. దీనిపై చైల్డ్ హెల్ప్ లైన్ జిల్లా కోఆర్డినేటర్ కదారి శ్రావణ్ వెల్గటూర్ తెలంగాణ రెసిడెన్షియల్ మోడల్ స్కూల్లో మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ...యువత డ్రగ్స్ కి బానిస కావద్దని వారి బంగారు జీవితాన్ని సర్వ నాశనం చేసుకోవద్దని కోరారు. మాదకద్రవ్యాలను వినియోగించిన, సప్లై చేసిన వారు ఎక్కడైనా కనిపిస్తే తెలంగాణ యాంటీ నార్కోటిక్ బ్యూరో టోల్ ఫ్రీ నెంబర్ 1908 లేదా హెల్ప్ లైన్ నెంబర్ 14446 లేదా మన మానవ మనగడికి రక్షణ కవచంలా పనిచేసే తెలంగాణ పోలీస్ డయల్ 100కి కాల్ చేసి సమాచారం ఇవ్వాలని కోరారు. అనంతరం మాదకద్రవ్యాల నిర్మూలనపై విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. దీనిపై పిల్లలకి ఎస్సే రైటింగ్ డ్రాయింగ్ కాంపిటీషన్ నిర్వహించారు. దానిలో భాగంగా వారికి బహుమతులు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వెల్గటూర్ ఐసిడిఎస్ సూపర్వైజర్ ఆండాలు, చైల్డ్ హెల్ప్ లైన్ సూపర్వైజర్ మధుసూదన్, సహాయ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్స్ కౌన్సిలర్ లత పాఠశాల ప్రిన్సిపల్స్ టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

# అనుమతుల్లేవు? అంతస్థులపై అంతస్థులు

## చోద్యం చూస్తున్న మున్సిపల్ అధికారులు

సంగారెడ్డి జిల్లా (ది క్రైమ్ న్యూస్) : అనుమతులు లేని నిర్మాణం ఐదు అంతస్థులు పూర్తి చేసుకున్నా మున్సిపల్ అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోలేదంటే అంతరార్థం ఏమై ఉంటుంది. అమీన్పూర్ బీరంగూడ గ్రామ కంఠంలో అనుమతులు లేకుండా? అప్రోచ్ రోడ్డు లేకుండా సెట్ బ్యాక్స్ లేకుండా ఐదు అంతస్తుల భవన నిర్మాణం వెలసింది, ఇటీవల గ్రామ కంఠంలో నివసిస్తున్నటువంటి గ్రామస్తుల పిర్యాదు మేరకు మున్సిపల్ అధికారులు నామ మాత్రంగా చర్యలు చేపట్టి మమా అనిపించుకున్నారు. అనంతరం నిర్మాణదారులకు మున్సిపాలిటీ అధికారులకు ఏం ఒప్పందం జరిగిందో తెలియదు మున్సిపల్ అధికారులు




ఒక్కసారిగా మౌనం వహించారు. సదరు నిర్మాణాలపై ఎటువంటి చర్యలు చేపట్టకపోవడం పలు అనుమానాలకు తావిస్తోందని స్థానికులు ఆరోపిస్తున్నారు. అమీన్పూర్ అక్రమ నిర్మాణాలకు అడ్డాగా మారిందని దానికి మున్సిపల్ అధికారుల సహకారం ఎంతైనా ఉందని వినిపిస్తున్న వాదనలకు ఇలాంటి వ్యవహారాలు బలాన్ని చేకూరుస్తున్నాయి. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు పారదర్శకంగా విధులు నిర్వహించాలని స్థానికులు కోరుతున్నారు.

# సమయపాలన పాటించని ప్రభుత్వ అధికారులు

**- ఏ ఎస్ డబ్ల్యు ఓ కార్యాలయంలో ఖాళీ కుర్చీలే దర్శనం**

**- అటెండర్ సైతం విధులకు ఆలస్యంగానే హాజరు**

**- డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గొర్రెంకల సురేష్**



రామగిరి, అక్టోబర్ 29(ది క్రైమ్ న్యూస్):- ప్రభుత్వ అధికారులు సమయానికి విధులకు రావలసి ఉన్నప్పటికిని ప్రతిరోజు కార్యాలయాలకు ఆలస్యంగా హాజరవుతున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి ఆఫీస్ తాళాలు తీసే అటెండర్ నుండి ప్రభుత్వ జీతం తీసుకునే అధికారుల వరకు ఏ ఒక్కరు కూడా సమయపాలన పాటించడం లేదని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గొర్రెంకల సురేష్ అన్నారు. మంథనిలోని ఏ ఎస్ డబ్ల్యు ఓ కార్యాలయం తో పాటు పలు ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేస్తున్న ఇంచార్జీ ఉద్యోగులతో పాటు ప్రభుత్వ ఉద్యోగులు ఉదయం 11 గంటలు దాటిన కూడా కార్యాలయాలకు చేరుకోవడం లేదు అంతేకాకుండా ఏ ఎస్ డబ్ల్యు ఓ కార్యాలయంలో అధికారులు ఏ ఒక్క రోజు కూడా ఆఫీస్ కు రావడం లేదని ఆఫీసులో పనిచేసే అటెండర్ సైతం రోజు ఆలస్యంగానే ఆఫీస్ హాజరవుతున్నారని ఏ ఎస్ డబ్ల్యూ ఓ కార్యాలయంలో ఎల్లప్పుడూ ఖాళీ కుర్చీలే దర్శనం ఇస్తుంటాయి మంథనిలో ప్రజలు కొన్ని పనుల నిమిత్తం ప్రభుత్వ కార్యాలయాలకు వెళుతుంటారు కానీ అందులో పనిచేసే ఉద్యోగులు రోజు 11 గంటలు దాటిన కార్యాలయానికి రాకపోవడంతో పని నిమిత్తం వచ్చిన ప్రజలు ఎదురు చూస్తుంటారు పలు ప్రభుత్వ కార్యాలయాల్లో ఖాళీ కుర్చీలే కనబడుతుంటాయి సెలవు పెట్టినప్పటికిని మరసటి రోజు వచ్చి అటెండెన్స్ వేసుకునే కార్యాలయాలు సైతం మంథని లో లేకపోలేదు ఏఎస్ డబ్ల్యూ ఓ కార్యాలయంలో గత కొన్ని రోజులుగా ఖాళీ కుర్చీలే దర్శనమిస్తున్నాయంటే ఈ శాఖ అధికారుల నిర్లక్ష్యం ఏ స్థాయిలో ఉందో అర్థమవుతుంది ఇప్పటికైనా మంథని ప్రభుత్వ కార్యాలయాల్లో సమయపాలన పాటించని ఉద్యోగులను గుర్తించి సస్పెండ్ చేయాలని జిల్లా అధికారులను డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గొర్రెంకల సురేష్ డిమాండ్ చేశారు..

# ఇందిరమ్మ ఇళ్ల పనులను వేగవంతం చేయాలి

**జిల్లా ప్రజా పరిషత్ సీఈఓ నరేందర్**



రామగిరి, అక్టోబర్ 29(ది క్రైమ్ న్యూస్):- నిరుపేదల సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పనులను లబ్ధిదారులు వేగవంతం చేయాలని పెద్దపల్లి జిల్లా ప్రజా పరిషత్ సీఈఓ నరేందర్ అన్నారు.రామగిరి మండలపరిషత్ కార్యాల యాన్ని సందర్శించి తనిఖీచేశారు.ఈ సందర్భంగా రామగిరి మండలం రత్నపూర్, కల్వచర్ల గ్రామ పంచాయతీలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు సంబంధించి సమావేశం నిర్వహించి, ప్రొసీడింగ్స్ పొందిన లబ్ధిదారులందరూ వెంటనే, ఇళ్ల నిర్మాణాలు త్వరగా జరిగేలా చూడాలని పంచాయతీ సెక్రటరీలకు సూచించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నిరుపేదలకు మంజూరు చేసిన ఇళ్ల లబ్ధిదారులు నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని తెలిపారు.వర్షాకాలం ముగిసినందున నిర్మాణ పనులను వేగవంతం చేయాలని, నిర్దేశిత విస్తీర్ణంలో ఇల్లు నిర్మించుకోవాలని చెప్పారు. నిర్మాణ దశల వారీగా బిల్లులు సంబంధిత లబ్ధిదారుల ఖాతాలలో జమ చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం ఉచిత ఇసుకను అందిస్తుందని అన్నారు. లబ్ధిదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. గృహ నిర్మాణ శాఖ అధికారులు ఇందిరమ్మ ఇళ్ల పనులను పర్యవేక్షించాలని చెప్పారు. ప్రతి రోజు లబ్ధిదారులతో మాట్లాడి పనుల పురోగతిని సమీక్షించాలని సూచించారు. జిల్లాలో లబ్ధిదారులకు మంజూరైన ప్రతి ఇందిరమ్మ ఇంటి పనులు మొదలు పెట్టే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. గ్రామాల్లో పారి శుధ్యం నిర్వహణను పకడ్బందీగా నిర్వహించాలని, ప్రజలు సీజనల్ వ్యాధుల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ కార్యక్రమం లో ఎంపీడీఓ శైలజా రాణి, సూపరిండెంట్ ఉమేష్, సీనియర్ అసిస్టెంట్ రామకృష్ణ, హౌసింగ్ ఏఈ రేఖ,పంచాయతీ సెక్రటరీ లు సంతోష్, శ్రీధర్ లు పాల్గొన్నారు.

# నైపుణ్యాభివృద్ధి కోర్సుల శిక్షకుల ఎంపిక ఇంటర్వ్యూ

**-దరఖాస్తు చేసుకున్న మహిళ అభ్యర్థులకు గురువారం స్థానిక సేవా భవన్ నందు ఇంటర్వ్యూ**

**-పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం**



రామగిరి,అక్టోబర్ 29(ది క్రైమ్ న్యూస్):- రామగుండం-త్రీ, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాల సింగరేణి సేవా సమితి అధ్వర్యంలో నిర్వహించనున్న 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను టైలరింగ్, మగ్గంవర్క్స్, ఫ్యాషన్ డిజైనింగ్, డిటిపి(కంప్యూటర్), స్పోకెన్ ఇంగ్లీష్, జూట్ బ్యాగ్స్ తయారీ మొదలగు నైపుణ్యాభివృద్ధి కోర్సుల శిక్షకురాలుగా పనిచేయడానికి ఆసక్తి, అర్హత, అనుభవం గల సింగరేణి ఉద్యోగుల కుటుంబ మహిళలు, పరిసర గ్రామాల నుండి దరఖాస్తు చేసుకున్న మహిళ అభ్యర్థులకు గురువారం స్థానిక సేవా భవన్ నందు ఇంటర్వ్యూ నిర్వహించ బడునని పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం బుధవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు సంబంధిత ధృవీకరణ పత్రాలు, ఆధార్ కార్డ్, విద్యార్హ ధ్రువీకరణ పత్రాలు వెంటతీసుకొని గురువారం 30-10-2025 న ఉదయం 10 గంటలకు స్థానిక సేవా భవన్ నందు హాజరుకావాలని తెలిపారు.

# ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి

**- ఎంపీడీవో గుండె బాబు**

కమలాపూర్ (ది క్రైమ్ న్యూస్) : మొంథా తుఫాన్ కారణంగా రానున్న 3 రోజులు భారీ వర్షాల నేపథ్యంలో మండల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని కమలాపూర్ ఎంపీడీవో గుండె బాబు అన్నారు. అవసరమైతే తప్ప బయటకు వెళ్లద్దని, విద్యుత్ తీగలు, చెట్లు, హెూర్డింగ్‌లు, పాడైన గోడలు వంటి ప్రమాదకర ప్రాంతాల వద్దకు వెళ్లవద్దనీ, శిథిలావస్థలో ఉన్న ఇండ్లలో ఉండొద్దని, సురక్షిత ప్రాంతాల్లో ఉండాలని సూచించారు. సైడు కాలువలు నిండి ఇండ్లలోకి నీరు వస్తే 9989930714, 9182320178 నంబర్లకు ఫోన్ చేయాలని తెలిపారు. మొంథా తుఫాన్ భారీ వర్షాల నేపథ్యంలో కమలాపూర్ పోలీస్ ఇన్స్పెక్టర్ హరికృష్ణ , సిబ్బందితో కలిసి కమలాపూర్లో ఉప్పొంగి ప్రవహిస్తున్న డ్రైనేజీలను,నాళాలను సీఐ పరిశీలించారు. గతంలో ముంపుకు గురైన బస్టాండ్ ప్రాంతంలో ముందు జాగ్రత్త చర్యలు చేపట్టనున్నారు. 103 %ఎఎ% గా వర్షపాతం నమోదు కమలాపూర్ లో మొంథా తుఫాన్ బీభత్సం సృష్టించింది. ఉరుములు, మెరుపులతో బుధవారం ఉదయం నుంచి రాత్రి వరకు వర్షం కుండపోతగా కురుస్తూనే ఉంది. కుండపోత వర్షంతో ఐకెపి , పొలాల వద్ద ఆర పోసుకున్న ధాన్యం తడిసి ముద్దయింది. మొంథా తుఫాన్ వల్ల చేతికి అందిన పంట వర్ష ప్రభావంతో పూర్తిగా దెబ్బతింటుందని పలు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాగా ధాన్యం తడవకుండా రైతులు టోర్పలీన్, సంచులతో వడ్ల కుప్పలపై కప్పారు. మండలంలోని కొన్నిచోట్ల వరద నీరు గృహవాసాలను తాకింది. మండలంలోని ఉప్పల్ రైల్వే స్టేషన్ నుంచి సికింద్రాబాద్ వెళ్లాల్సిన రైలు నెంబర్ 17234 రేపు రద్దయింది.ఇంకా రెండు రోజులపాటు వర్షాలు కురవనున్న వర్షాలు మండల వ్యాప్తంగా తీవ్ర ప్రభావాన్ని చూపనుంది.

# ఆలయంపై రాజకీయం సిగ్గుచేటు

**మాజీ ఉప సర్పంచ్ పొన్నం అనీల్ గౌడ్**

తిమ్మాపూర్, అక్టోబర్ 29(ది క్రైమ్ న్యూస్):కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మన్నెంపల్లిలో గల శివాలయానికి కాంగ్రెస్ నాయకులు మంగళవారం కమిటీని ఏర్పాటు చేయడాన్ని మాజీ ఉప సర్పంచ్ పొన్నం అనీల్ గౌడ్ తీవ్రంగా ఖండిస్తున్నట్లు బుదవారం ఒక ప్రకటనను విడుదల చేశారు. గ్రామంలోని ఆలయాలన్నిటికి ఏండ్ల కాలం నుండి కుల సంఘాలు,అన్ని వర్గాల ప్రజల అభిప్రాయంతో ఎన్నికలు నిర్వహిస్తుండగా గ్రామస్తుల నుండి ఎటువంటి అభిప్రాయం సేకరించకుండానే పురాతన శివాలయానికి తమ పార్టీకి చెందిన వాళ్ళను మాత్రమే చైర్మన్, డైరెక్టర్లుగా నియమించి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కమిటీ ఏర్పాటు చేయడంపై తమను అవమాన పరిచారంటూ గ్రామస్తులు తీవ్ర స్థాయిలో మండిపడుతున్నట్లు పెర్కొన్నారు. కాంగ్రెస్ నాయకులు ఏక పక్షంగా వ్యవహరిస్తూ తమ నాయకులతో మాత్రమే కమిటీని ఏర్పాటు చేసి ఆలయంపై రాజకీయం చేయడం సిగ్గుచేటుని, అధికార అహంకారంతో గ్రామస్తుల మద్య వివాదాలు లేవనెత్తే విధంగా ప్రవర్తిస్తున్న కాంగ్రెస్ నాయకులు తమ తీరును మార్చుకుని కమిటీని రద్దు చేసి ఎప్పటిలాగే ప్రజలందరి నిర్ణయం మేరకే ఎన్నికలు జరపాలని లేదంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కోని రాజకీయంగా భంగపాటు తప్పదని పొన్నం అనీల్ గౌడ్ హెచ్చరించారు.



## రన్ ఫర్ యూనిటీ"ని విజయవంతం చేయండి : సిపి గౌస్ ఆలం



తిమ్మాపూర్, అక్టోబర్ 29(ది క్రైమ్ న్యూస్) : కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం అల్గునూరు చౌరస్తా నుండి పోలీస్ పరేడ్ గ్రౌండ్ వరకు శుక్రవారం నిర్వహించే 'రన్ ఫర్ యూనిటీ'ని విజయవంతం చేయాల్సిందిగా కరీంనగర్ సిపి గౌస్ ఆలం బుధవారం ఒక ప్రకటనను విడుదల చేశారు. భారతదేశ తొలి హోంమంత్రి, ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతిని పురస్కరించుకుని కరీంనగర్ కమిషనరేట్ పోలీసుల ఆధ్వర్యంలో 'రన్ ఫర్ యూనిటీ' కార్యక్రమాన్ని శుక్రవారం ఉదయం 6గంటలకు అలుగునూర్ చౌరస్తా నుండి ఎన్టీఆర్ విగ్రహం, కమాన్ చౌరస్తా, బస్టాండ్ మీదుగా పోలీసు హెడ్ క్వార్టర్స్ లోని పరేడ్ గ్రౌండ్ వరకు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. 'రన్ ఫర్ యూనిటీ' లో పాల్గొనే వారు https://docs.google.com/forms/d/e/1FAIpQLSc3BIKEJge-voUAIE1jLJ08Pdw74rTUUA3U-cIXpTR0T3Q2zg/viewform?uspRdialog లింక్ ద్వారా తమ వివరాలను తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని, ప్రతి సభ్యుడికి ఒక టీ షర్ట్ అందిస్తున్నట్లు తెలుపుతూ జిల్లాలోని అన్ని మండలాల యువతీ యువకులు, ప్రజలు అధిక సంఖ్యలో పరుగులో పాల్గొని "రన్ ఫర్ యూనిటీ"ని విజయవంతం చేయాలని సిపి గౌష్ ఆలం ఐపీఎస్ ప్రకటన ద్వారా విజ్ఞప్తి చేశారు.

## గత ప్రభుత్వంలో అశాస్త్రీయంగా జిల్లాల విభజన

### రాజకీయ లబ్ది కోసం జిల్లాల ఏర్పాటు

### పరిపాలనకు అనుగుణంగా మార్పులు,చేర్పులు

### కేబినేట్ సబ్‌కమిటీ మరోమారు భేటీ

### వివరాలు వెల్లడించిన మంత్రులు అనగాని, నారాయణ,నాదెండ్ల

అమరావతి,అక్టోబరు 29 : గత వైసీపీ ప్రభుత్వం అశాస్త్రీయంగా జిల్లాలని పునర్విభజించిదని రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్, స్టాంప్స్ శాఖామంత్రి అనగాని సత్యప్రసాద్ విమర్శలు చేశారు. జగన్ హయాంలో రాజకీయంగా లబ్ది పొందేందుకు జిల్లాలు పునర్విభజించిదని ఆరోపించారు. ఎన్నికల ప్రచారంలో పరిపాలన సౌలభ్యం ఉండేలా తాము చర్యలు తీసుకున్నామని చెప్పుకొచ్చారు. పరిపాలన సక్రమంగా జరిగేలా జిల్లాలు పునర్విభజనలో మార్పులు, చేర్పులు చేశామని స్పష్టం చేశారు. సోమవారం లేదా మంగళవారం మరోసారి సమావేశమై తుది నివేదిక సిద్ధం చేసి సీఎం చంద్రబాబుకి ఇస్తామని పేర్కొన్నారు. జిల్లాల పునర్వ్యవస్థీకరణపైరాష్ట్ర కేబినెట్ సబ్ కమిటీ బుధవారం సచివాలయంలో సమావేశమైంది. ఈ సమావేశానికి మంత్రులు నారాయణ, వంగలపూడి అనిత, నాదెండ్ల మనోహర్, అనగాని సత్యప్రసాద్, నిమ్మల రామానాయుడు హాజరయ్యారు. ఈ సందర్భంగా పలు కీలక అంశాలపై మంత్రులు చర్చించారు. సీఎం చంద్రబాబుతో మంగళవారం మంత్రివర్గ ఉపసంఘం సమావేశమైంది. సీఎం చంద్రబాబు ఇచ్చిన సూచనలపై అధికారులతో మంత్రులు చర్చించారు. ఈ సందర్భంగా మీడియాతో మంత్రి అనగాని సత్యప్రసాద్ మాట్లాడారు. గత జగన్ ప్రభుత్వ హయాంలో అశాస్త్రీయంగా జరిగిన జిల్లాల విభజనను సరిదిద్దడంపై ఈ సమావేశంలో చర్చించామని మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. జిల్లాల విభజనతో ఉన్న ఇబ్బందులను పరిష్కరిస్తామని ఎన్నికల సందర్భంగా చంద్రబాబు, పవన్ కల్యాణ్ హామీ ఇచ్చారని గుర్తుచేశారు. ఆ హామీని నెరవేర్చే విధంగా ఇచ్చిన నివేదికపై సీఎం చంద్రబాబు కొన్ని మార్గదర్శ కాలు ఇచ్చారని చెప్పుకొచ్చారు. వాటితోపాటు కమిటీలో ఉన్న మంత్రులు ఇచ్చిన సూచనలను కూడా కూలంకుషంగా చర్చించామని పేర్కొన్నారు. మండలాలు, పంచాతీయలు విభజన చేయకుండా నియోజక వర్గమంతా ఒకే డివిజన్‌లో ఉండాలని నిర్ణయించామని అన్నారు. మరోసారి ఈ విషయంపై సమావేశమై నివేదికను రూపొందించి సీఎంకు అందజేస్తామని మంత్రి అనగాని సత్యప్రసాద్ స్పష్టం చేశారు. అమరావతి రైతులకు ప్లాట్‌ల కేటాయింపు, రిజిస్ట్రేషన్లపై కొందరూ అసత్య ప్రచారం చేస్తున్నారని మంత్రి నారాయణ ఫైర్ అయ్యారు. సోషల్ మీడియాలో ప్రజలను తప్పుదోవ పట్టించేలా పోస్టులు పెడుతున్నారని మండిపడ్డారు. రైతులకు రిటర్నబుల్ ప్లాట్‌ల కేటాయింపు, రిజిస్ట్రేషన్ల ప్రక్రియ దాదాపు తుది దశకు చేరుకుందని వివరించారు. ల్యాండ్ పూలింగ్ కింద 30,635 మంది రైతులకు 34,911.23 ఎకరాలు కేటాయించాల్సి ఉందని చెప్పుకొచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పటివరకూ 2,727 మంది రైతులకు 3,188 ఎకరాల్లో ఎ÷-లాట్‌ల కేటాయింపు పూర్తయిందని మంత్రి నారాయణ స్పష్టం చేశారు. ఇంకా 991 మంది రైతులకు 719 ఎకరాలు మాత్రమే ప్లాట్‌లు కేటాయించాల్సి ఉందని తెలిపారు. రిటర్నబుల్ ఎ÷-లాట్‌లలో ఇంకా 2501 మందికి 8441 ఎ÷-లాట్‌లు రిజిస్ట్రేషన్ చేయాల్సి ఉందని వివరించారు. వివిధ కారణాలతో రిజిస్ట్రేషన్‌లు పెండింగ్‌లో ఉన్నాయని పేర్కొన్నారు. రైతులతో మాట్లాడి పెండింగ్ రిజిస్ట్రేషన్‌లు పూర్తి చేస్తున్నామని చెప్పుకొచ్చారు. రాబోయే నాలుగు నెలల్లో ఎ÷-లాట్‌ల కేటాయింపు, రిజిస్ట్రేషన్‌లు మొత్తం పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. సాంకేతిక సమస్యలతో 484 మంది రైతులకు 3.15 కోట్ల కౌలు చెల్లింపులు పెండింగ్‌లో ఉన్నాయని వివరించారు. రైతులకు అవాస్తవాలు చెప్పి గందరగోళానికి గురి చేయొద్దని కోరారు మంత్రి నారాయణ. కేంద్ర ప్రభుత్వం చేయబోయే జనగణనకు ముందే జిల్లాల పునర్వ్యవస్థీకరణ నివేదిక ఇస్తామని పౌరసరఫరాల శాఖామంత్రి నాదెండ్ల మనోహర్ వ్యాఖ్యానించారు. ఈ సమయాన్ని కూడా పరిగణనలోకి తీసుకొని అధ్యయనం చేసి నివేదిక ఇస్తామని మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు.

## రైల్వే స్టేషన్లలో హెల్ప్ డెస్క్‌లు

హైదరాబాద్,అక్టోబర్29 : తీరం దాటిన మొంథా తుఫాన్ ఎఫెక్ట్‌తో తెలుగు రాష్టాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి.. తీర ప్రాంతాల జిల్లాలో విధ్వంసం సృష్టించిన మొంథా.. మిగతా జిల్లాల్లోనూ తీవ్ర పంట నష్టాన్ని మిగిల్చింది.. ఇక, తుఫాన్ ప్రభావంతో.. ఈస్ట్ కోస్ట్, సౌత్ సెంట్రల్ రైల్వే పరిధిలో పెద్ద సంఖ్యలో రైళ్లను పూర్తిగా రద్దు చేయాల్సిన పరిస్థితి.. కొన్ని రైళ్లను దారి మళ్లించగా.. కోస్తా ప్రాంతాలు.. విజయవాడ మీదుగా నడవాల్సిన చాలా రైళ్లను రద్దు చేశారు.. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్టాల్లోని ప్రధాని రైల్వే స్టేషన్లలో హెల్ప్ డెస్క్‌లను ఏర్పాటు చేసింది రైల్వే శాఖ..

## భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### మర్రిగూడ సబ్ ఇన్స్పెక్టర్ కృష్ణ రెడ్డి




నల్లగొండ జిల్లా మర్రిగూడ ప్రతినిధి, (అక్టోబర్ 29): ది క్రైమ్ న్యూస్) : తుఫాన్ కారణంగా ఇటీవల కురుస్తున్న వర్షాల్లో భాగంగా మర్రిగూడ మండలంలో ఎడతెరిపి లేకుండా భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ కారణంగా ఏర్పడిన వరద నీటి ప్రవాహ పరిస్థితిని ఎస్ ఐ కృష్ణ రెడ్డి బుధవారం పరిశీలించారు. రాబోయే రోజుల్లో కూడా మరింతగా భారీ వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో, మర్రిగూడ మండల ప్రజలు ఎంతో అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. మర్రిగూడ మండల కేంద్రంలో ఎస్ఐ కృష్ణారెడ్డి మాట్లాడుతూ వెంటనే ఆయా గ్రామాల పరిధిలోని వాగులు, కుంటలు, చెరువులలోని వరద నీటి ప్రవాహంపై నిరంతరం దృష్టి పెట్టాలని పోలీసులను ఆదేశించారు. మరింత పటిష్టంగా బందోబస్త్ నిర్వహించాలని, ముందస్తు జాగ్రత్త చర్యలను పటిష్టం చేయాలన్నారు.ముఖ్యంగా, రాకపోకలకు ఆటంకం కలిగించేలా పొంగిపొర్లుతున్న వాగులు, నాళాల దగ్గర రోడ్డులను బ్లాక్ చేయాలని ఆదేశించారు. ఎక్కడ కూడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, పరిధిలో ఉన్న పోలీస్ స్టాఫ్ ఇతర శాఖల అధికారులు , గ్రామాల పెద్దలతో కలసి సమన్వయంతో పని చేయాలని సూచించారు. బందోబస్త్ విధులలో పాల్గొనే సిబ్బంది , అధికారులు తప్పకుండా రెయిన్ కోట్లను వినియోగించి, తగు జాగ్రత్తలు పాటించాలని ఎస్ ఐ కృష్ణ రెడ్డి తెలిపారు. మర్రిగూడ మండల ప్రజలకు ముఖ్య సూచనలు: మర్రిగూడెం మండల ప్రజలకు ఎస్సై కొన్ని కీలకమైన సూచనలు చేశారు: ప్రజలు ఎవ్వరూ కూడా నీటి ప్రవాహం వేగంగా వెళ్తున్న వాగులను, కాలువలను, రోడ్డులను దాటే ప్రయత్నం చేయవద్దని,సంయమనం పాటించి, సురక్షిత ప్రాంతాల్లో ఉండాలనీ, పాతబడిన ఇండ్లు మరియు శిథిలావస్థలో ఉన్న భవనాలలో ఎవ్వరూ కూడా ఉండవద్దనీ,ప్రమాదాలు జరగకుండా తక్షణమే సురక్షిత ప్రదేశాలకు తరలివెళ్లాలని, వర్షాకాలానికి సంబంధించిన అన్ని రకాల జాగ్రత్తలు తీసుకుని, ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలని, ఎవరికైనా ఏదైనా అత్యవసరం ఉండి, పోలీస్ సహాయం అవసరమైతే, వెంటనే ఆయా పోలీస్ స్టేషన్స్ అధికారులకు గాని, డైల్ 100 కి గాని, లేదా పోలీస్ కంట్రోల్ రూమ్ నెంబర్ గ 8712670231కు గాని కాల్ చేయాలని మర్రిగూడ ఎస్ ఐ తెలియజేశారు. ప్రజలందరూ సహకరించి, సురక్షితంగా ఉండాలని అన్నారు.

## నిజాంపేట్‌లో రూ. 20 కోట్ల ప్రభుత్వ స్థలాన్ని కాపాడిన హైడ్రా అధికారులు




(నిజాంపేట్, ది క్రైమ్ న్యూస్) అక్టోబరు29 : నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న బృందావనం కాలనీలో సుమారు రూ. 20 కోట్ల విలువ చేసే ప్రభుత్వ స్థలాన్ని హైడ్రా అధికారులు కాపాడారు. గత కొంత సంవత్సరాలుగా స్థానికుల ఆందోళనకు కారణమైన ఈ భూమిపై తప్పుడు పత్రాలు సృష్టించి కొందరు ప్రైవేట్ వ్యక్తులు ఆక్రమించుకునే ప్రయత్నం చేసినట్లు సమాచారం. పూర్వ నిజాంపేట్ గ్రామ పంచాయతీ కాలంలోనే సర్వే నెంబర్ 93 లో 20 గుంటల స్థలాన్ని పబ్లిక్ పార్క్ కోసం కేటాయించారు. గ్రామ పంచాయతీ మున్సిపాలిటీగా, ఆ తర్వాత ఎన్ఎంసీ కార్పొరేషన్‌గా మారిన తర్వాత స్థలాల ధరలు ఆకస్మాత్తుగా పెరగడంతో ఈ భూమిపై దుమారం రేగింది. కొంతమంది బిల్డర్లు అక్రమార్కులతో కుమ్మక్కై నకిలీ పత్రాలు సృష్టించి ప్రభుత్వ స్థలాన్ని ప్రైవేట్ భూమిగా మార్చే ప్రయత్నం చేసినట్లు స్థానికులు గుర్తించారు. దీంతో అప్రమత్తమైన బృందావనం కాలనీ వాసులు సామాజిక కార్యకర్తలతో కలిసి హైడ్రా కార్యాలయానికి వెళ్లి ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదుపై చురుకుగా స్పందించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్, సర్వే విభాగ డీఐ సహకారంతో ఆ స్థలాన్ని రీ-సర్వే చేయించి స్పష్టమైన హద్దులు నిర్ణయించారు. అనంతరం అక్కడ హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి ప్రభుత్వ ఆస్తిగా రక్షణ చర్యలు చేపట్టారు. హైడ్రా కాపాడిన ఈ భూమి ప్రస్తుత మార్కెట్ విలువ సుమారు రూ. 20 కోట్లుగా ఉన్నట్లు సమాచారం. హైడ్రా అధికారులు చురుకుగా స్పందించడంపై కాలనీ వాసులు సంతోషం వ్యక్తం చేశారు.

## తెలంగాణలోని పలు జిల్లాల్లో కుండపోత

### వరంగల్- ఖమ్మం ప్రధాన రహదారిపై భారీగా వరదనీరు

వరంగల్,అక్టోబర్29 : మొంథా తుపాను ప్రభావంతో తెలంగాణలోని పలు జిల్లాల్లో కుండపోత వర్షాలు కురుస్తున్నాయి. భారీ వర్షాలకు వరంగల్- ఖమ్మం ప్రధాన రహదారిపై భారీగా వరదనీరు చేరింది. ప్రధాన రహదారిపై వర్షం నీరు చేరటంతో వాహనదారులు ఇబ్బంది పడ్డారు. దీంతో ఆ రహదారిని పోలీసులు తాత్కాలికంగా మూసివేశారు. వరంగల్‌లోని శివనగర్, మైసయ్య నగర్, ఎన్ఎన్ నగర్, లక్ష్మీగణపతి, విశ్వనాథ్ కాలనీ, కాశీబుగ్గ, వివేకానంద కాలనీ, స్టేషన్‌రోడ్, బట్టల బజార్‌లో రోడ్లపైకి వరదనీరు చేరింది. వరంగల్ రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద వరద నీరు బారీగా నిలిచింది. శివనగర్‌లో రహదారిపై వరద నీటితో ప్రయాణికులు ఇబ్బంది పడ్డారు. వరంగల్ బస్టాండ్ చెరువును తలపిస్తోంది. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. భారీ వర్షాల దృష్ట్యా హనుకొండ కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశారు. సహాయక చర్యల కోసం 79819 75495 టోల్‌ఫ్రీ నెంబర్‌కు ఫోన్ చేయాలని సూచించారు. వరంగల్ జిల్లా క్లలెడలో అత్యధికంగా 34 సెం.మీ వర్షపాతం నమోదైంది. హనుమకొండ, వరంగల్, మహబూబ్ బాద్, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, కరీంనగర్, సిరిసిల జిల్లాల్లో అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణశాఖ తాజాగా రెడ్ అలర్ట్ జారీ చేసింది. ఆదిలాబాద్, నిర్మల్, సూర్యాపేట, జగిత్యాల, మంచిర్యాల, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ అయ్యాయి. ఖమ్మం- మహబూబాబాద్ జిల్లాల మధ్య నిలిచిన రాకపోకలు. ఖమ్మం- మహబూబాబాద్ జిల్లాల మధ్య వాల్యాతండా సమీపంలోని వంతెనకు ఆనుకుని ఆకేరు వాగు ప్రవహిస్తోంది. దీంతో ఇవాళ సాయంత్రం నుంచి రెండు జిల్లాల మధ్య అధికారులు రాకపోకలు నిలిపివేశారు. 'మొంథా' తుపాను వాయుగుండంగా బలహీనపడింది. గడచిన 6 గంటలుగా ఇది 12 కి.మీ వేగంతో కదులుతోంది. తెలంగాణ భూభాగంపై దీని ప్రభావం కొనసాగుతోంది. భద్రాచలానికి 50 కి.మీ, ఖమ్మం జిల్లాకు 110 కి.మీ దూరంలో ఇది కేంద్రీకృతమైంది. ఒడిశాలోని మల్కన్‌గిరికి 130 కి.మీ దూరంలో ఉంది. ఉత్తర వాయవ్య దిశగా కదిలి క్రమంగా బలహీనపడనుంది. దీని కారణంగా రాగల 12 గంటల్లో తెలంగాణ, ఒడిశా, ఛత్తీస్‌గఢ్‌లో భారీ వర్షాలు పడనున్నాయి. తెలంగాణలో ఒకట్రెండు ప్రాంతాలకు ఆకస్మిక వరద హెచ్చరికలను విశాఖ వాతావరణ కేంద్రం జారీ చేసింది. పలు ప్రాంతాల్లో 35-45 కి.మీ వేగంతో గాలులు వీచే అవకాశం ఉంది.

## ఏన్కూర్ బ్రిడ్జి వద్ద కొట్టుకుపోయిన డిసిఎం

ఖమ్మం,అక్టోబర్29 : తుపాన్ ప్రభావంతో రాష్ట్ర వ్యాప్తంగా వర్షాలు కురుస్తున్నాయి. ఖమ్మం జిల్లా కొనిజర్ల మండలంలో గల అంజనాజపురం నిమ్మవాగు బ్రిడ్జి పై నుండి నీళ్లు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. కాగా, పల్లిపాడు -ఏన్కూర్ మార్గ మధ్యలో ఉన్న బ్రిడ్జిపై పొంగిపొర్లుతున్న నీటి ప్రవాహం నుంచి డ్రైవర్ డీసీఎం వ్యాను దాటించే ప్రయత్నం చేశాడు. అయితే బ్రిడ్జి మధ్యలోకి రాగానే వాహనం ఆగిపోవడంతో స్థానికులు డీసీఎంను వదిలి ఒడ్డుకు రావాలని ఎంత చెప్పిన వినలేదు.

### పురుగుల మందు తాగి

## యువకుడు ఆత్మహత్య



ముత్తారం.అక్టోబర్.29.(ది క్రైమ్ న్యూస్) : ముత్తారం మండలంలోని మచ్చుపేట గ్రామంలో విషాద ఘటన చోటు చేసుకుంది.గ్రామానికి చెందిన రాయినేని రాకేష్(25) పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గుండె నరసయ్య-లక్ష్మీ దంపతుల కుమారుడు రాకేష్ మంగళవారం ఉదయం గడ్డి మందు తాగి ఇంట్లోనే కుప్పకూలిపోయాడు.కుటుంబ సభ్యులు గమనించి తక్షణమే కరీంనగర్‌లోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతున్న రాకేష్ బుధవారం ఉదయం మృతిచెందాడు. రాకేష్ ఆత్మహత్యకు గల కారణాలు తెలియరాలేదు.యువకుడి మృతితో గ్రామంలో విషాదం నెలకొంది.ఈ ఘటనపై పోలీసులను వివరణ కోరగా ఇప్పటివరకు ఎలాంటి ఫిర్యాదు అందలేదని తెలిపారు.

## మళ్లీ పెరిగిన బంగారం ధరలు

### 24 క్యారెట్లపై 760 పెరుగుదల

హైదరాబాద్,అక్టోబర్29 : గత మూడు రోజులుగా కొందదిగుతూ వస్తున్న బంగారం ధరలు ఇవాళ స్వల్పంగా పెరిగాయి. బుధవారం ఉదయం ట్రేడింగ్‌లో తులంపై గరిష్ఠంగా రూ.700 పెరిగింది. దీంతో హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో 24 క్యారెట్ల స్వచ్ఛమైన పది గ్రాముల ధర రూ.760 పెరిగి రూ.1,21,580కి చేరింది. 22 క్యారెట్ల పది గ్రాముల పసిడి ధర రూ.700 పెరిగి రూ.1,11,450గా నమోదైంది. ఇక దేశ రాజధాని ఢిల్లీలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,21,730గా, 22 క్యారెట్ల పది గ్రాముల పుత్తడి ధర రూ.1,11,600గా ఉంది. హైదరాబాద్‌లో కిలో వెండి ధర రూ.1.60 లక్షల వద్ద కొనసాగుతోంది. కాగా, గ్లోబల్ మార్కెట్లో ఔన్స్ గోల్డ్ ధర 4 వేల డాలర్ల దిగువకు పడిపోవడంతోపాటు అమెరికా-చైనా దేశాల మధ్య వాణిజ్య ఉద్రిక్త పరిస్థితులు తగ్గుముఖం పట్టడంతో దేశీయంగా ధరలు భారీగా తగ్గిన విషయం తెలిసిందే. మంగళవారం దేశీయంగా తులం బంగారంపై ఏకంగా రూ.4వేలు తగ్గింది. గత రెండు రోజుల్లో గ్లోబల్ మార్కెట్లో ఔన్స్ ధర 200 డాలర్లకు పైగా తగ్గడంతో 3,887 డాలర్లకు పడిపోయింది. అమెరికా ఫెడరల్ రిజర్వు వడ్డీరేట్లను తగ్గించే అవకాశాలుండటం కూడా పసిడి ధరలు తగ్గడానికి ప్రధాన కారణమని విశ్లేషకులు చెబుతున్నారు. ఏడాది సెప్టెంబర్ ఆఖరునాటికి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) దగ్గరున్న బంగారం నిల్వలు 880 మెట్రిక్ టన్నులకు చేరాయి. గడిచిన ఏడాది కాలంలో 25.45 మెట్రిక్ టన్నులు పెరిగినట్టు మంగళవారం 2025 ఏప్రిల్-సెప్టెంబర్ విదేశీ మారకపు నిల్వల నిర్వహణపై విడుదలైన ఆర్బీఐ అర్ధ వార్షిక నివేదిక తెలియజేసింది. గత ఏడాది సెప్టెంబర్ ఆఖర్లో ఆర్బీఐ వద్ద 854.73 మెట్రిక్ టన్నులుగా ఉన్న పసిడి నిల్వలు.. ఈ ఏడాది సెప్టెంబర్ చివరినాటికి 880.18 మెట్రిక్ టన్నులకు పెరిగాయి. ఇందులో 575.82 మెట్రిక్ టన్నులు దేశీయంగానే ఉండగా, మిగతా వాటిని విదేశాల్లో ఆర్బీఐ నిల్వ చేసింది. బ్యాంక్ ఆఫ్ ఇంగ్లాండ్, బ్యాంక్ ఫర్ ఇంటర్నేషనల్ సెటిల్మెంట్స్ వద్ద 290.37 మెట్రిక్ టన్నులుండగా, 13.99 మెట్రిక్ టన్నులు గోల్డ్ డిపాజిట్ల రూపంలో ఉన్నాయి. ఈ సెప్టెంబర్ 30 నాటికి ఆర్బీఐ ఫారెక్స్ నిల్వల్లో బంగారం వాటా 13.92 శాతంగా ఉన్నది.

## తుపాన్ ప్రభావిత ప్రాంతాల్లో నిత్యావసరాల పంపిణీ

### ముందస్తు చర్యలతో నష్టాన్ని తగ్గించగలిగాం

### ఇదే పద్ధతిలో నష్టాన్ని అంచనా వేసి ముందుకు సాగాలి

### మంత్రులు, అధికారులతో సిఎం చంద్రబాబు టెలీ కాన్ఫరెన్స్

అమరావతి,అక్టోబర్29 : తుపాను ప్రభావిత ప్రాంతాల్లోని ప్రజలకు నిత్యావసర సరకులు అందించాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. కలెక్టర్లు, అధికారులు, మంత్రులతో ఆయన టెలికాన్ఫరెన్స్ నిర్వహించి మాట్లాడారు. తుపాను నష్టం అంచనాలను త్వరితగతిన సిద్ధం చేయాలని సూచించారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో చేపట్టాల్సిన చర్యలపై అధికారులు, మంత్రులకు సూచనలు చేశారు. సమర్థంగా వ్యవహరించి నష్ట నివారణ చర్యలు చేపట్టాం. సీఎం నుంచి సచివాలయం సిబ్బంది వరకు అందరం టీమ్‌గా పనిచేశాం. కష్టకాలంలో బాధితుల కోసం పనిచేసిన ప్రతిఒక్కరికీ అభినందనలు. మరో రెండు రోజులు ఇలానే పనిచేస్తే.. మరింత ఊరట ఇవ్వగలం. మంత్రులు, అధికారులు ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించాలన్నారు. ప్రభుత్వం ఏం చేసిందో చెబుతూ సమస్యలు ఉంటే అడిగి తెలుసుకోవాలి. వివిధ విభాగాల్లో నష్టం అంచనా వేసి కేంద్రానికి నివేదిక అందించాలి. తుపానును నివారించలేం.. ముందు జాగ్రత్తలతో చాలా వరకు నష్టాన్ని నివారించగలిగాం. కలెక్టర్లు, అధికారులు రియల్ టైమ్ సమాచారం తెప్పించుకున్నారు. ఎస్డీఆర్ఎఫ్, పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది బాగా పనిచేశారు. చెట్లు కూలినా, విద్యుత్ తీగలు తెగిపడినా యుద్ధ ప్రాతిపదికన తొలగించారు. మున్సిపాలిటీల్లో డ్రెయిన్ల శుభ్రం వల్ల ముంపుబారిన పడకుండా చేశాం. దెబ్బతిన్న విద్యుత్ వ్యవస్థ పునరుద్ధరణకు 10 వేల మందిని అందుబాటులో ఉంచాం. ఇవాళ మధ్యాహ్నానికి సాధారణ స్థితి ఏర్పడుతుంది. తుపాను కారణంగా ఇద్దరు చనిపోయారు. ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు అందుబాటులో ఉంటే ప్రభుత్వంపై నమ్మకం కలుగుతుంది. మన చర్యలతో ప్రభుత్వంపై ప్రజలకు భరోసా పెరిగిందని చంద్రబాబు తెలిపారు. ఇకపోతే మొంథా తుఫాన్ కారణంగా ఇళ్లు విడిచి పునరావాస కేంద్రాలకు చేరిన కుటుంబాలకు రూ.3 వేల చొప్పున ఆర్థిక సహాయం అందించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు సీఎం చంద్రబాబు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. మొంథా సైక్లోన్ స్పెషల్ స్కేల్ ఆఫ్ అసిస్టెన్స్‌గా ప్రభుత్వం ఈ ఆర్థిక సహాయాన్ని అందిస్తోంది. ఈ మేరకు స్పెషల్ సీఎస్ సాయి ప్రసాద్ ఉత్తర్వులు జారీ చేశారు.

## విశ్వజి



# స్నానంతోనే సంరక్షణ

చలికాలం.. చర్మానికి గడ్డుకాలం. చల్లని గాలులతో చర్మ ఆరోగ్యం పాడవుతుంది. చర్మాన్ని సంరక్షించుకోవడం కూడా.. కష్టంగా మారుతుంది. అందుకే, స్నానం చేసే సమయంలో కొన్ని చిట్కాలు పాటిస్తే.. శీతాకాలంలోనూ చర్మం మెరిసిపోతుంది. చలికాలం అనగానే అందరూ వేడినీటి స్నానానికే మొగ్గు చూపుతారు. కానీ, వేడినీళ్లు చర్మానికి హాని కలిగిస్తాయి. శరీరంలోని తేమను తొలగిస్తాయి. కాబట్టి, గోరు వెచ్చని నీటితోనే స్నానం చేయండి. అది కూడా 10 నిమిషాలకు మించకుండా చూసుకోండి. స్నానపు నీటిలో కొద్దిగా తేనె లేదా కొబ్బరి నూనె లాంటి హైడ్రేటింగ్ పదార్థాలను కలపడం ద్వారా.. తేమ త్వరగా కోల్పోకుండా ఉంటుంది. ఇక స్నానానికి సబ్బులకు బదులుగా బాడీ వాష్‌లను ఎంచుకోవడం మంచిది. ఎందుకంటే, సబ్బును ఎంత ఎక్కువగా ఉపయోగిస్తే.. చర్మం అంతగా పొడిబారుతుంది. అదే సమయంలో.. బాడీ వాష్‌లు చర్మానికి తేమను అందించే గుణాన్ని కలిగి ఉంటాయి. ఇక, బాత్ స్క్రబర్‌లు, బాడీ బ్రష్‌లు కూడా చర్మానికి హాని కలిగిస్తాయి. వాటిని పక్కన పెట్టేయాల్సిందే! తలస్నానం తర్వాత జుట్టుకు కండిషన్ అప్లయి చేయండి. ఇతర కాలాలతో పోలిస్తే.. చలికాలంలో జుట్టు పొడిగా మారుతుంది. కాబట్టి, షాంపూ తర్వాత కండిషనర్ వాడండి. స్నానం పూర్తయిన వెంటనే.. బాడీ మొత్తం మాయిశ్చరైజ్ చేసుకోవాలి. చర్మం తడిగా ఉన్నప్పుడే మాయిశ్చరైజర్‌ను అప్లయి చేస్తే.. తేమ ఎక్కువ సమయంపాటు నిలిచి ఉంటుంది. చర్మాన్ని చికాకు పెట్టే దుస్తులను దూరం పెట్టాలి. చాలామంది రాత్రిపూట ఉన్ని స్వెటర్‌లను డైరెక్టుగా వేసుకుంటారు. బదులుగా.. కాటన్ దుస్తులు ధరించి, వాటిపైన స్వెటర్ తొడుక్కోండి. ఎందుకంటే, ఉన్ని.. చర్మాన్ని చికాకు పెట్టడంతోపాటు పొడిగా మార్చే అవకాశం ఉంటుంది. ఇలాంటి చిట్కాలతో.. చలికాలంలోనూ చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు.

# పెరుగులో కిస్మిస్‌లను వేసి నానబెట్టి తినండి..

## ఎన్నో అద్భుతమైన లాభాలు కలుగుతాయి..!

పెరుగును మనం రోజూ తింటూనే ఉంటాం. చాలా మందికి భోజనం చివర్లో పెరుగును తినకపోతే భోజనం చేసిన ఫీలింగ్ కలగదు. అందులో భాగంగానే పెరుగును ఇష్టంగా తింటుంటారు. ఇక కిస్మిస్‌లను కూడా మనం తరచూ వాడుతూనే ఉంటాం. వీటిని నేరుగా తింటారు లేదా స్వీట్ల తయారీలో ఉపయోగిస్తారు. అయితే పెరుగులో కిస్మిస్‌లను కలిపి కాసేపు నానబెట్టి ఆ తరువాత తినడం వల్ల అనేక లాభాలు కలుగుతాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. పెరుగు కిస్మిస్ మిశ్రమం అద్భుతమైన కాంబినేషన్‌గా పనిచేస్తుందని వారు అంటున్నారు. ఈ మిశ్రమంలో అనేక పోషకాలు ఉంటాయి. దీన్ని తరచూ తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు.

# జీడిపప్పుతో పాలను ఇలా తయారు చేసి రోజూ తాగండి..



## ఎన్నో లాభాలు కలుగుతాయి..!

జీడిపప్పును మనం తరచూ తింటూనే ఉంటాం. వీటిని తీపి పదార్థాల తయారీలో వాడుతారు. మసాలా వంటకాల్లోనూ జీడిపప్పును వేస్తుంటారు. దీని వల్ల వంటకాలకు చక్కని రంగు, రుచి వస్తాయి. జీడిపప్పును నేరుగా లేదా వేయించుకుని కూడా తినవచ్చు. ఎంతో రుచిగా ఉంటుంది. అయితే ఈ పప్పును తినడం వల్ల మనకు అనేక లాభాలు కలుగుతాయి. కనుక రోజూ ఈ పప్పును గుప్పెడు మోతాదులో తినాలని పోషకాహార నిపుణులు సూచిస్తుంటారు. అయితే జీడిపప్పును నేరుగా కాకుండా వీటితో పాలను తయారు చేసి కూడా తీసుకోవచ్చు. జీడిపప్పు పాలు కూడా మనకు ఎంతో మేలు చేస్తాయి. అనేక పోషకాలను అందిస్తాయి. జీడిపప్పు పాలను రోజూ ఒక కప్పు మోతాదులో ఉదయం తాగుతుంటే ఎంతో మేలు జరుగుతుందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. జీడిపప్పును రోజూ నేరుగా తినలేమని అనుకునేవారు వీటితో పాలను తయారు చేసి రోజూ తాగితే ఎంతో లాభం ఉంటుందని అంటున్నారు.

హైబీపీ ఉన్నవారికి..

జీడిపప్పుల్లో మోనో అన్‌శాచురేటెడ్, పాలీ అన్‌శాచురేటెడ్ ఫ్యాటీ యాసిడ్లు ఉంటాయి. ఇవి ఆరోగ్యకరమైన కొవ్వుల జాబితాకు చెందుతాయి. కనుక జీడిపప్పు పాలను రోజూ సేవిస్తుంటే శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుంది. మంచి కొలెస్ట్రాల్ పెరుగుతుంది. దీని వల్ల రక్త నాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. జీడిపప్పులో మెగ్నిషియం, పొటాషియం అధిక మొత్తంలో ఉంటాయి. ఇవి బీపీని నియంత్రిస్తాయి. కనుక ఈ పాలను రోజూ తాగుతుంటే హైబీపీ ఉన్నవారికి ఎంతో మేలు జరుగుతుంది. గుండెను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు.

జీడిపప్పులో మెగ్నిషియం, కాపర్, విటమిన్ కె, క్యాల్షియం, విటమిన్ డి అధిక మొత్తంలో ఉంటాయి. ఇవి ఎముకలను దృఢంగా మార్చి ఆరోగ్యంగా ఉంచుతాయి. కనుక ఈ పాలను రోజూ తాగుతుంటే ఎముకలను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు.


కంటి ఆరోగ్యానికి.. జీడిపప్పులో లుటీన్, జియాజాంతిన్ అనే యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువగా ఉంటాయి. ఇవి కంటిలోని రెటీనాను రక్షిస్తాయి. దీని వల్ల కళ్లలోని కణాలకు జరిగే నష్టం నివారించబడుతుంది. దీంతో వృద్ధాప్యంలో కళ్లలో శుక్లాలు రాకుండా చూసుకోవచ్చు. కళ్లు ఆరోగ్యంగా ఉంటాయి. కంటి చూపు మెరుగు పడుతుంది. జీడిపప్పు పాలలో కాపర్ అధిక మొత్తంలో లభిస్తుంది. ఇది మన శరీరంలో కొల్లాజెన్ ఉత్పత్తి అయ్యేలా చేస్తుంది. దీని వల్ల చర్మం సురక్షితంగా ఉంటుంది. వృద్ధాప్య ఛాయలు తగ్గుతాయి. యవ్వనంగా కనిపిస్తారు. జీడిపప్పు పాలలో జింక్ అధిక మొత్తంలో ఉంటుంది. ఇది రోగ నిరోధక వ్యవస్థను పటిష్టంగా మారుస్తుంది. దీని వల్ల సీజనల్ గా వచ్చే దగ్గు, జలుబు వంటి సమస్యలకు చెక్ పెట్టవచ్చు. వ్యాధులు, ఇన్‌ఫెక్షన్లను తగ్గించుకోవచ్చు. జీడిపప్పు పాలలో అధికంగా ఉండే ఐరన్, కాపర్ ఎర్ర రక్త కణాలు వృద్ధి చెందేలా చేస్తాయి. దీంతో రక్తహీనత తగ్గుతుంది.

ఇలా తయారు చేయాలి..

ఇక జీడిపప్పు పాలను ఇంట్లోనే ఎంతో సులభంగా తయారు చేసుకోవచ్చు. బయట మార్కెట్‌లో లభించే జీడిపప్పు పాలను తాగాల్సిన పనిలేదు. జీడిపప్పు పాలను తయారు చేసేందుకు గాను 1 కప్పు జీడిపప్పు, 4 కప్పుల నీళ్లు, పప్పును నానబెట్టేందుకు మరి కొన్ని నీళ్లు, చిటికెడు సముద్రపు ఉప్పు, ఒక టీస్పూన్ తేనె (రుచి కోసం) తీసుకోవాలి. ముందుగా జీడిపప్పును నీటిలో వేసి రాత్రంతా నానబెట్టాలి. లేదా కనీసం 4 గంటలపాటు అయినా నానబెట్టాలి. తరువాత వాటిని తీసి 4 కప్పుల నీళ్లను పోసి అందులోనే ఉప్పు, తేనె వేసి కలిపి ఆ మిశ్రమాన్ని బ్లెండర్‌లో వేసి మెత్తగా పట్టుకోవాలి. దీంతో క్రీమ్ లాంటి మెత్తని పేస్ట్ లా ఉండే పాలు రెడీ అవుతాయి. అవసరం అనుకుంటే ఇంకొన్ని నీళ్లను కలుపుకోవచ్చు. ఇలా జీడిపప్పు పాలను తయారు చేసి గాలి చొరబడని సీసాలో నిల్వ చేసుకుంటే ఎప్పుడు కావాలంటే అప్పుడు ఈ పాలను తాగవచ్చు. ఈ పాలను ఉదయం బ్రేక్ ఫాస్ట్ అనంతరం సేవిస్తే ఎంతో ఫలితం ఉంటుంది. ఇలా జీడిపప్పు పాలతో అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు.

# ఫైబర్ వల్ల మన శరీరానికి కలిగే ఉపయోగాలు ఏమిటి..?

## రోజుకు ఎంత ఫైబర్ అవసరం.. ఏమేం తినాలి..?



మనల్ని ఆరోగ్యంగా ఉంచేందుకు గాను అనేక రకాల పోషక పదార్థాలు సహాయం చేస్తాయి. వాటిల్ల ఫైబర్ కూడా ఒకటి. దీన్నే పీచు పదార్థం అని కూడా పిలుస్తారు. ఫైబర్ సాధారణంగా రెండు రకాలుగా ఉంటుంది. ఒకటి సాల్యుబుల్ ఫైబర్ కాగా రెండోది ఇన్ సాల్యుబుల్ ఫైబర్. ఇవి రెండూ మనకు పలు ఆహారాల్లో లభిస్తాయి. సాల్యుబుల్ ఫైబర్ నీటిలో కరుగుతుంది. ఇది పండ్లు, బీన్స్, చిరు ధాన్యాలు, గింజలు, కూరగాయల్లో అధికంగా ఉంటుంది. అలాగే ఇన్ సాల్యుబుల్ ఫైబర్ అంత త్వరగా నీటిలో కరగదు. కాస్త సమయం పడుతుంది. ఈ రకం ఫైబర్ మనకు ఎక్కువగా పండ్లు, గింజలు, కూరగాయలు, తృణ ధాన్యాల ద్వారా లభిస్తుంది. అయితే ఈ రెండు రకాల ఫైబర్‌లు మనకు ఎంతో మేలు చేస్తాయి. ఫైబర్ ఉండే ఆహారాలను రోజూ తింటుండం వల్ల అనేక లాభాలు కలుగుతాయి.

ఫైబర్ వల్ల కలిగే లాభాలు..

ఫైబర్ వల్ల మనకు ఎంతో మేలు జరుగుతుంది. ఫైబర్ ఉండే ఆహారాలను తింటుంటే అధిక బరువు తగ్గుతారు. బరువు నియంత్రణలో ఉంటుంది. జీర్ణ వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. గ్యాస్, అసిడిటీ, కడుపు ఉబ్బరం, మలబద్దకం, పొట్టలో అసౌకర్యం తగ్గుతాయి. కొలెస్ట్రాల్, బీపీ నియంత్రణలో ఉంటాయి. ఇలా ఫైబర్ మనకు ఎంతో మేలు చేస్తుంది. అధికంగా బరువు ఉన్నవారు రోజూ ఫైబర్ ఉండే ఆహారాలను తింటుంటే ఎంతో మేలు జరుగుతుంది. ఫైబర్ వల్ల జీర్ణాశయం నిండుగా ఉన్న భావన కలుగుతుంది. ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. దీంతో ఆహారం తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది. కనుక ఫైబర్ ఉన్న ఆహారాలను తింటుండం వల్ల సులభంగా బరువును తగ్గించుకోవచ్చు.

షుగర్ ఉన్నవారికి, జీర్ణ వ్యవస్థకు..

ఫైబర్ ఉన్న ఆహారాలను రోజూ తింటే షుగర్ లెవల్స్ నియంత్రణలో ఉంటాయి. రక్తంలో చక్కెర స్థాయిలు నెమ్మదిగా పెరుగుతాయి. దీని వల్ల షుగర్ అదుపులో ఉంటుంది. డయాబెటిస్ ఉన్నవారికి మేలు జరుగుతుంది. మధుమేహం ఉన్నవారు రోజూ ఫైబర్ ఉండే ఆహారాలను తింటుంటే ఎంతగానో ఉపయోగం ఉంటుంది. అదేవిధంగా ఫైబర్ వల్ల మన జీర్ణ వ్యవస్థలో ఉండే మంచి బ్యాక్టీరియా వృద్ధి చెంది ఆరోగ్యంగా ఉంటుంది. ఇది జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉండేలా చేస్తుంది. జీర్ణక్రియను మెరుగు పరుస్తుంది. దీని వల్ల ఆహారం సులభంగా జీర్ణం అవుతుంది. అజీర్తి ఉండదు. అలాగే గ్యాస్ ఏర్పడకుండా ఉంటుంది. ఫైబర్ ఉన్న ఆహారాలను తింటుంటే శరీరంలో రక్త సరఫరా మెరుగు పడుతుంది. బీపీ తగ్గుతుంది. కొలెస్ట్రాల్ స్థాయిలు నియంత్రణలో ఉంటాయి. దీని వల్ల గుండె పనితీరు మెరుగు పడుతుంది. హార్ట్ ఎటాక్ రాకుండా చూసుకోవచ్చు.

ఫైబర్ ఎంత అవసరం, ఏమేం తినాలి..?

సాధారణంగా ఫైబర్ నీటిలో కరుగుతుంది. కనుక ఇది మన శరీరంలో నిల్వ ఉండదు. కనుక ఫైబర్ ఉండే ఆహారాలను రోజూ కచ్చితంగా తినాల్సి ఉంటుంది. ఇక ఫైబర్ పురుషులకు అయితే రోజుకు 30 గ్రాములు, స్త్రీలకు 25 గ్రాముల వరకు అవసరం అవుతుంది. 2 నుంచి 5 ఏళ్ల వయస్సు ఉన్న పిల్లలకు 15 గ్రాములు, 5 నుంచి 11 ఏళ్లు ఉన్నవారికి 20 గ్రాముల వరకు రోజూ ఫైబర్ కావాలి. ఫైబర్ ఎక్కువగా మనకు ఓట్స్, బార్లీ, యాపిల్ పండ్లు, సిట్రస్ జాతికి చెందిన నారింజ, నిమ్మ, గ్రేప్ ఫ్రూట్ పండ్లు, అరటి, పియర్స్, బెర్రీ పండ్లు, క్యారెట్లు, మొలకలు, చియా విత్తనాలు, అవిసె గింజలు, బ్రౌన్ రైస్, కినోవా, మొక్కజొన్న, బాదంపప్పు, వాల్ నట్స్, గుమ్మడి విత్తనాలు, కాలిఫ్లవర్, క్యాబేజీ, పచ్చి బఠానీ, కొత్తిమీర, పాలకూర, పుదీనా, తోటకూర, జామ పండ్లు, నల్ల శనగలు వంటి అనేక ఆహారాల్లో లభిస్తుంది. కనుక వీటిని రోజూ తింటుంటే ఫైబర్‌ను పొందవచ్చు. ఆరోగ్యంగా ఉండవచ్చు.

## మార్కెట్


# సెబీ కొత్త చీఫ్‌గా తుహిన్ కాంత పాండే నియామకం

%ూజుదీ× ఎఫ్ట్రఱవట% ఎ స్టాక్ మార్కెట్ల నియంత్రణ సంస్థ 'సెబీ' నూతన సారథిగా (%ూజుదీ× ఎఫ్ట్రఱవట%) తుహిన్ కాంత పాండే (%ఐబష్ట్రఱఅ ఖుఱ్ఖు ూఖఱఅఎవఎ%) నియమితులయ్యారు. ప్రస్తుతం ఆర్థిక శాఖ కార్యదర్శిగా (%=వజవఅబవ ూవఎతీమ్ఖుతీఎ%) పని చేస్తున్న ఆయనకు సెబీ చీఫ్ బాధ్యతలు అప్పగిస్తూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. కేంద్ర నియామకాల కమిటీ గురువారం ఇందుకు ఆమోదం తెలిపింది. కాగా, ప్రస్తుతం సెబీ చీఫ్‌గా ఉన్న మాధాబీ పురీ బుచ్ (%మీఖఎష్ట్రఖఎఱ ూబతీఱ దీబఎష్ట్ర%) మూడేళ్ల పదవీ కాలం నేటితో (ఫిబ్రవరి 28తో) ముగియనుంది. ఈ నేపథ్యంలో తుహిన్ కాంత పాండేను సెబీ కొత్త చీఫ్‌గా ప్రభుత్వం నియమించింది. తుహిన్ కాంత పాండే 1987 బ్యాచ్ సీనియర్ ఐఏఎస్ అధికారి. ఆయన గతంలో ఆర్థిక కార్యదర్శిగా, రెవెన్యూ కార్యదర్శిగా పనిచేశారు. ఎయిరిండియా ప్రైవేటీకరణలో పాండే కీలక పాత్ర పోషించారు. తుహిన్ కాంత పాండేకు ఫైనాన్స్, పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్‌లో విస్తృత అనుభవం ఉంది. రానున్న మూడేళ్ల పాటు ఆయన ఆ పదవిలో కొనసాగనున్నారు. ఇక ఇప్పటి వరకూ సెబీకి చీఫ్‌గా వ్యవహరించిన మాధబీ పూరీ బుచ్‌ను కేంద్రం 2022 ఫిబ్రవరి 28న నియమించిన విషయం తెలిసిందే. దీంతో ఆమె అదే ఏడాది మార్చి 2వ తేదీన బాధ్యతలు స్వీకరించారు. సెబీకి ఓ మహిళ చైర్మన్‌గా నియామకం కావడం ఇదే తొలిసారి. మాధవి గతంలో ఐసీఐసీఐ సెక్యూరిటీస్ హెడ్‌గా సేవలందించారు. 2017 నుంచి 2021 మధ్య కాలంలో సెబీ పూర్తి స్థాయి మెంబర్‌గా పని చేశారు. సెబీ చీఫ్‌గా ఆమె పదవీ కాలం నేటితో ముగియనుంది.




# పారిశ్రామికానికి బ్రేక్.. మూడు నెలల కనిష్ఠానికి పడిపోయిన వృద్ధి

## సెప్టెంబర్‌లో 4 శాతానికి పరిమితం..



న్యూఢిల్లీ : పారిశ్రామిక రంగానికి మళ్లీ బ్రేకులుపడ్డాయి. గనులు, తయారీ రంగంలో నెలకొన్న స్తబ్ధత కారణంగా గత నెలకుగాను పారిశ్రామిక రంగంలో వృద్ధి మూడు నెలల కనిష్ఠ స్థాయి 4 శాతానికి పడిపోయింది. క్రితం ఏడాది ఇదే నెలలో నమోదైన 3.1 శాతంతో పోలిస్తే పెరిగినప్పటికీ వరుస నెలల్లో నమోదైన వృద్ధితో పోలిస్తే భారీగా పడిపోయింది. గత మూడు నెలల్లో ఇంత తక్కువగా వృద్ధిని నమోదు చేసుకోవడం ఇదే తొలిసారి. కేంద్ర గణాంకాల శాఖ మంగళవారం విడుదల చేసిన గణాంకాలు ఈ విషయాన్ని స్పష్టంచేశాయి. గనులు రంగంలో వృద్ధి మైనస్ 0.4 శాతానికి పడిపోగా, తయారీ రంగం కాస్త పుంజుకున్నప్పటికీ మొత్తం పారిశ్రామిక ప్రగతిపై ప్రతికూల ప్రభావం చూపింది. అలాగే ఆగస్టు నెల పారిశ్రామిక గణాంకాలను 4 శాతం నుంచి 4.1 శాతానికి సవరించింది కేంద్ర ప్రభుత్వం. సెప్టెంబర్ నెలలో వెల్లడైన తాజా గణాంకాలు.. దేశీయ డిమాండ్ తగ్గడం, ప్రపంచ ఆర్థిక అనిశ్చిత పరిస్థితులతోపాటు, రంగాలకు సంబంధించిన సవాళ్ల మధ్య పారిశ్రామిక కార్యకలాపాల్లో నిస్తేజం నెలకొన్నదని పేర్కొంది. దేశీయ పారిశ్రామిక ప్రగతిలో 78 శాతం వాటా కలిగిన తయారీ రంగం 4.8 శాతం వృద్ధిని నమోదు చేసుకున్నది. అలాగే ఆగస్టు నెలలో ఇది 3.8 శాతంగా ఉన్నది. గనుల రంగంలో వృద్ధి -0.4 శాతానికి పడిపోయింది. క్రితం ఏడాది ఇదే నెలలో 0.2 శాతంగావున్న వృద్ధి, ఈ ఏడాది ఆగస్టులో 6.6 శాతంగా నమోదైంది. ఆ మరుసటి నెలలో ప్రతికూలానికి పడిపోవడం విశేషం. దేశవ్యాప్తంగా ఆకాల వర్షాలు కురియడం వల్లనే వృద్ధి జారుకున్నదని కేంద్రం విడుదల చేసిన నివేదిక వెల్లడించింది. క్యాపిటల్ గూడ్స్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్/నిర్మాణ రంగ పరికరాలు, కన్స్యూమర్ డ్యూరబుల్ రంగాలు ఆశాజనక పనితీరు కనబరిచాయి. కానీ, ప్రైమరీ గూడ్స్, కన్స్యూమర్ నాన్-డ్యూరబుల్ మాత్రం ప్రతికూలానికి పడిపోయాయి.

తొలి ఆరు నెలల్లోనూ అంతే

ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో మసకబారిన పారిశ్రామిక ప్రగతి అటు రెండో త్రైమాసికంలోనూ అంతంత మాత్రంగానే నమోదు చేసుకున్నది. మొత్తంగా ఏప్రిల్ నుంచి సెప్టెంబర్ మధ్యకాలంలో పారిశ్రామిక వృద్ధి 3 శాతానికి పరిమితమైంది. 2024-25 ఆర్థిక సంవత్సరం ఇదే సమయంలో నమోదైన 4.1 శాతంతో పోలిస్తే భారీగా పడిపోయింది.

# డయాబెటిస్ పేషెంట్స్ కొబ్బరి నీళ్లు తాగొచ్చా.? నిపుణులు ఏమంటున్నారు



కొబ్బరి నీళ్లు ఆరోగ్యానికి మంచిదని ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ఇందులోని ఎలక్ట్రోలైట్స్ ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. మరీ ముఖ్యంగా సమ్మర్‌లో కొబ్బరి నీళ్లు తీసుకోవాలని నిపుణులు చెబుతున్నారు. కొబ్బరి నీళ్లు రుచి విషయంలో తియ్యగా ఉంటాయి. దీంతో డయాబెటిస్ రోగులు కొబ్బరి నీళ్లు తాగ కూడదనే భావనలో ఉంటారు. ఇంతకీ డయాబెటిస్ రోగులు కొబ్బరి నీళ్లు తీసుకుంటే ఎమైనా ప్రమాదం ఉంటుందా.? నిపుణులు ఏం చెబుతున్నారో ఇప్పుడు తెలుసుకుందాం. నిపుణుల అభిప్రాయం ప్రకారం.. పాల కంటే కొబ్బరి నీటిలో



ఎక్కువ పోషకాలు లభిస్తాయి. ఇందులోని కొవ్వు పరిమాణం చాలా తక్కువగా ఉంటుంది. క్రమం తప్పకుండా తినే వ్యక్తులు వారి శరీరంలో పొటాషియం, సోడియం, కాల్షియం, మెగ్నీషియం, యాంటీఆక్సిడెంట్లను పొందుతారు. లేత కొబ్బరి నీటిని తాగడం వల్ల శరీరం నుంచి ట్యాక్సిన్లు తొలగిపోతాయి. అయితే కొబ్బరి నీళ్లు తియ్యగా ఉంటాయి కాబట్టి డయాబెటిస్ పేషెంట్లకు మంచిది కాదనే అభిప్రాయంలో నిజం లేదని నిపుణులు చెబుతున్నారు. కొబ్బరి నీటిని ఎలాంటి సందేహం లేకుండా తాగొచ్చని చెబుతున్నారు. కొబ్బరి నీళ్లలో గ్లైసెమిక్ ఇండెక్స్ (జిఐ) తక్కువగా ఉంటుంది. ఇది రక్తంలో చక్కెర స్థాయిని తగ్గించడంలో సహాయపడుతుంది. లేత కొబ్బరి నీళ్లలో ఉండే మెగ్నీషియం ఇన్సులిన్ సెన్సిటివిటీని మెరుగుపరచడంలో సహాయపడుతుంది. కొబ్బరిని తాగడం వల్ల శరీరంలో డీహైడ్రేషన్ సమస్య రాకుండా చూస్తుంది. ఇక కొబ్బరి బోండ లోపల ఉండే కొబ్బరిని కూడా తినొచ్చని నిపుణులు చెబుతున్నారు. ఇందులో మెటబాలిజం మెరుగుపరచడంలో సహాయపడే అనేక పోషకాలు పుష్కలంగా ఉంటాయి. అలాగే, క్రీమ్ తినడం వల్ల శరీర కొవ్వు తగ్గుతుంది, అందువల్ల క్రీమ్‌ను రెగ్యులర్ డైట్‌లో భాగం చేసుకోవాలి. ఇందులో మంచి కొలెస్ట్రాల్ ఉంటుంది, ఇది గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది.

## చామదుంపలో ఉండే ఈ గుణం గుండె జబ్బులు రాకుండా అడ్డుకుంటుంది..! డయాబెటీస్‌కు బెస్ట్ ఫుడ్..!!



విటమిన్ సి, విటమిన్ ఎ, విటమిన్ ఇ, విటమిన్ బి 6, ఐరన్, పొటాషియం, మెగ్నీషియం, జింక్ వంటి అనేక ముఖ్యమైన పోషకాలతో సమృద్ధిగా ఉన్న చామదుంపలు చాలా ఇళ్లలో ఇష్టంగా తింటారు. దాని రుచిని ఇష్టపడని వారు కూడా ఉన్నారు. మీరు కూడా అలాంటి వారిలో ఒకరైతే, ఈ రోజు మేము దాని ప్రయోజనాలను మీకు తెలియజేస్తాము. ఇది తెలిసిన తర్వాత మీరు తప్పక మీ ఆహారంలో భాగంగా చేర్చుకుంటారు. వేసవిలో బలహీనమైన రోగనిరోధక శక్తిని పెంచడంలో, అనేక శరీర సమస్యల నుండి ఉపశమనం పొందడంలో చామగడ్డను తినడం ఎలా ఉపయోగపడుతుందో తెలుసుకుందాం. హృదయాన్ని ఆరోగ్యంగా ఉంచుతాయి.. చామగడ్డలో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. కాబట్టి దీని వినియోగం శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయిని నియంత్రించడంలో సహాయపడుతుంది. ఎక్కువ ఫైబర్ తినడం వల్ల గుండె సంబంధిత వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. ఒత్తిడి నుండి ఉపశమనం లభిస్తుందని అనేక అధ్యయనాలు చెబుతున్నాయి. మొత్తంమీద, దీనిని తినడం వల్ల మీ మొత్తం గుండె ఆరోగ్యానికి ప్రయోజనం చేకూరుతుంది. బరువు తగ్గడంలో ప్రయోజనకరంగా ఉంటుంది.. ఊబకాయంతో బాధపడేవారికి చామదుంపలు తీసుకోవడం చాలా ప్రయోజనకరంగా పనిచేస్తుంది. వేసవిలో దీనిని తినడం వల్ల జీర్ణక్రియ మందగిస్తుంది. అటువంటి పరిస్థితిలో మీకు ఎక్కువసేపు ఆకలి అనిపించదు. అదనపు కేలరీలను తీసుకోకుండా మిమ్మల్ని మీరు ఆపుకోగలుగుతారు. దీని ప్రభావం బరువులో కనిపిస్తుంది. ఈ విధంగా చామగడ్డను మీ ఆహారంలో భాగం చేసుకోవటం వల్ల బరువు తగ్గడానికి చాలా మంచిది. కళ్లకు మేలు చేస్తుంది.. బీటా-కెరోటిన్, క్రిప్టోక్సాంటిన్ వంటి యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నందున చామగడ్డ తీసుకోవడం వల్ల మీ కళ్ళు ఆరోగ్యంగా ఉంటాయి. ఇందులో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు రెటీనా దెబ్బతినకుండా కాపాడతాయి. కంటిశుక్లం ప్రమాదాన్ని కూడా తగ్గిస్తాయి. అటువంటి పరిస్థితిలో చిన్న వయస్సులోనే కంటి సంబంధిత సమస్యలు మిమ్మల్ని ఇబ్బంది పెట్టడం ప్రారంభించినట్లయితే, ఆహారంలో చామగడ్డను తరచుగా చేర్చుకోవడం మంచిది. కండరాలు, ఎముకలకు మేలు చేస్తుంది. చామదుంప రెగ్యులర్ వినియోగం కండరాలు, ఎముకలను బలోపేతం చేయడంలో సహాయపడుతుంది . ఐరన్, కాపర్, మెగ్నీషియం, జింక్ వంటి అనేక పోషకాలుఈ కూరగాయలలో ఉన్నాయి. ఇది ఎముకల ఆరోగ్యాన్ని ప్రోత్సహించడంతో పాటు, క్యాన్సర్ వంటి వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. రోగనిరోధక శక్తిని పెంచుతాయి.. చాలా మంది ప్రజలు వేసవిలో తక్కువ రోగనిరోధక శక్తితో పోరాడుతున్నారు. అటువంటి పరిస్థితిలో చామదుంపను రెగ్యూలర్‌గా తీసుకోవడం వల్ల రోగనిరోధక శక్తిని పెంచుతుంది. సీజన్‌తో పాటు పెరిగే ఇన్‌ఫెక్షన్లతో పోరాడడంలో శరీరానికి సహాయపడుతుంది. దీని వినియోగం విటమిన్ సి లోపాన్ని కూడా తొలగిస్తుంది. ఇది ఫ్రీ రాడికల్ డ్యామేజ్ నుండి మిమ్మల్ని రక్షిస్తుంది.

# తులసి నీళ్లు రోజూ తాగితే అమృతం తాగినట్లే..! అందం, ఆరోగ్యంతో పాటు బోలెడు ప్రయోజనాలు!

యాంటీఆక్సిడెంట్, యాంటీమైక్రోబయల్ లక్షణాలు నిండివున్న తులసి రోగనిరోధక వ్యవస్థను పునరుద్ధరించడానికి, ఇన్ఫెక్షన్లతో పోరాడటానికి సహాయపడుతుంది. ఈ వేడి సీజన్‌లో తులసి నీటిని తాగడం వల్ల అద్భుతమైన ప్రయోజనాలు ఉన్నాయంటున్నారు ఆరోగ్య నిపుణులు. ఖాళీ కడుపుతో తులసి నీటిని తాగడం వల్ల జీర్ణ సమస్యలు, కడుపునొప్పి, గ్యాస్, అసిడిటీ వంటి అసౌకర్యాల నుండి ఉపశమనం పొందవచ్చు. ఈ పానీయం శరీరాన్ని శుభ్రపరచడంలో, ఆరోగ్యకరమైన జీర్ణ ప్రక్రియను ప్రారంభించడంలో సహాయపడుతుంది. దాని యాంటీ ఇన్ఫ్లమేటరీ, యాంటీమైక్రోబయల్ లక్షణాలతో, తులసి నీరు దగ్గు, జలుబు లక్షణాలను తగ్గించడంలో సహాయపడుతుంది. శ్వాసకోశ ఆరోగ్యాన్ని సమర్థవంతంగా బలోపేతం చేస్తుంది. తులసి ఆకులు సహజమైన డిటాక్సిఫైయర్. ఉదయాన్నే పరగడుపున తులసి నీటిని తాగడం వల్ల డిటాక్సిఫికేషన్ జరుగుతుంది. ముఖ్యంగా ఉదయాన్నే ఖాళీ కడుపుతో తులసి నీటిని తాగడం వల్ల శరీరంలోని టాక్సిన్స్, క్రిములు బయటకు వెళ్లిపోతాయి. జీర్ణ సంబంధ వ్యాధులు దూరంగా ఉంటాయి. తులసి నీటిని తాగడం వల్ల చర్మ ఆరోగ్యానికి కూడా సహాయపడుతుంది. ఇందులోని యాంటీ బాక్టీరియల్, యాంటీ ఫంగల్ లక్షణాలు చర్మ పరిస్థితులకు చికిత్స చేయడానికి ఉపయోగపడతాయి. తులసి నీటిని తాగడం వల్ల చర్మం కాంతివంతంగా మారుతుంది. తులసి నీరు కార్టిసాల్ హార్మోన్ స్థాయిలను నిర్వహించడానికి సహాయపడుతుందని కొన్ని అధ్యయనాలు సూచిస్తున్నాయి. ఇది శరీరంలో ఒత్తిడిని కలిగించే ఒత్తిడి హార్మోన్ అని కూడా పిలుస్తారు. తులసి నీటిని తాగడం వల్ల



కార్టిసాల్ స్థాయిలు తగ్గుతాయి. అలాగే మీరు ఒత్తిడి లేకుండా ఉండేందుకు సహాయపడుతుంది.

## తెల్లగా ఉన్నాయ్ ఇవేం చేస్తాయిలే అనుకునేరు.. ఆ సమస్యలకు దివ్యౌషధం..



ఉల్లి చేసే మేలు తల్లి కూడా చేయదంటారు.. ఎందుకంటే.. ఉల్లిపాయల్లో ఎన్నో ఔషధ గుణాలు దాగున్నాయి. ఇవి శరీరానికి ఎంతో మేలు చేస్తాయి. అందుకే, ఉల్లిపాయను ఆరోగ్యానికి నిధిగా భావిస్తారు.. వాస్తవానికి ఉల్లిపాయలు లేకుండా ఏ కూరగాయల రుచి కూడా బాగుండదు.. సాధ్యమైనంత మేరకు ఉల్లి లేకుండా కూరనే వండరు.. అందుకే.. ఏదిఏమైనప్పటికీ.. ఇంట్లో ఉల్లి ఉండాల్సిందే.. ఇంకా ఉల్లిపాయను సలాడ్‌లో కూడా ఉపయోగిస్తారు. వాస్తవానికి అందరి ఇళ్లల్లో ఎర్ర ఉల్లిపాయను ఉపయోగిస్తుంటారు.. ఎర్ర ఉల్లిపాయల వలే తెల్ల ఉల్లిపాయల్లో కూడా ఎన్నో పోషకాలు దాగున్నాయి. తెల్ల ఉల్లిపాయలు తినడం వల్ల కలిగే ప్రయోజనాలు ఏమిటో ఇప్పుడు తెలుసుకోండి.. తెల్ల ఉల్లిపాయలు తినడం వల్ల కలిగే ప్రయోజనాలు.. జీర్ణవ్యవస్థ బలపడుతుంది : తెల్ల ఉల్లిపాయ అనేక సమస్యలను దూరం చేస్తుంది. ఈ ఉల్లిపాయను తీసుకోవడం వల్ల జీర్ణవ్యవస్థను బలంగా ఉంచుతుంది. ఎందుకంటే ఇందులో అధిక మొత్తంలో ఫైబర్ ఉంటుంది. ఇది జీర్ణ ఆరోగ్యాన్ని బలపరుస్తుంది. ఇది కాకుండా, ఉల్లిపాయలో ప్రీబయోటిక్ ఉంటుంది. ఇది పొట్టను ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడుతుంది. జుట్టు సమస్యలు దూరం: తెల్ల ఉల్లిపాయ మీ జుట్టుకు చాలా మేలు చేస్తుంది. మీకు చుండ్రు సమస్య ఉంటే తెల్ల ఉల్లిపాయ రసాన్ని వినియోగించాలి. రసాన్ని తలపై అప్లై చేసి కొంత సేపటి తర్వాత తలను శుభ్రం చేసుకోవాలి. ఇంకా తెల్ల జుట్టు సమస్యతో ఇబ్బంది పడుతున్న వారు ప్రతిరోజూ తెల్ల ఉల్లిపాయలను తింటే మంచిదని నిపుణులు చెబుతున్నారు. కొలెస్ట్రాల్ తగ్గుతుంది: తెల్ల ఉల్లిపాయలో చాలా పోషకాలు ఉన్నాయి. ఇవి మీ శరీరం నుంచి చెడు కొలెస్ట్రాల్‌ను తొలగించడంలో సహాయపడతాయి. మీకు కూడా చెడు కొలెస్ట్రాల్ సమస్య కూడా ఉంటే, మీరు ప్రతిరోజూ తెల్ల ఉల్లిపాయలను తినడం ప్రారంభించాలి. ఇది మీ కొలెస్ట్రాల్‌ను నియంత్రిస్తుంది. గుండెకు మేలు చేస్తుంది: తెల్ల ఉల్లిపాయను తీసుకోవడం వల్ల గుండె సంబంధిత సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. ఇందులో యాంటీ ఇన్‌ఫ్లమేటరీలు ఉన్నాయి.. ఇది మీ రక్తపోటును పెరగకుండా చేస్తుంది.. ఇంకా రక్తం గడ్డకట్టడాన్ని నిరోధిస్తుంది. అందువల్ల, మీకు గుండె సంబంధిత సమస్యలు ఉంటే, మీరు తెల్ల ఉల్లిపాయలను తీసుకోవడం మంచిదని పేర్కొంటున్నారు.

## కేవలం రూ.20తో యూరిక్ యాసిడ్ సమస్య నుంచి బయటపడొచ్చు.. ఎలాగో తెలుసా?



శరీరంలో యూరిక్ యాసిడ్ పెరిగినప్పుడు రోగనిరోధక వ్యవస్థ సరిగా పనిచేయదు. దీంతో రకరకాల సమస్యలు మొదలవుతాయి. యూరిక్ యాసిడ్ స్ఫటికాలుగా మారి వేళ్ల కీళ్లలో ఇరుక్కుపోయి తీవ్రమైన నొప్పిని కలిగిస్తాయి. అంతేకాకుండా దీని వల్ల అనేక ఇతర సమస్యలు తలెత్తుతాయి. ఇలాంటి పరిస్థితుల్లో శరీరం నుంచి యూరిక్ యాసిడ్‌ను తొలగించడానికి కొన్ని ఆహార అలవాట్లు మార్చుకుంటే ఈ సమస్య నుంచి తేలికగా బయటపడొచ్చు. యూరిక్ యాసిడ్‌ను తగ్గించగల 5 ప్రభావవంతమైన హెూమ్ రెమెడీస్ ఇవే.. ఉసిరికాయలో విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇది శరీరంలో ఇన్‌ఫ్లమేటరీని నివారించడమే కాకుండా, ఆక్సీకరణ ఒత్తిడిని కూడా తగ్గిస్తుంది. ఇది యూరిక్ యాసిడ్ స్థాయిని కూడా తగ్గిస్తుంది. కాబట్టి ప్రతి రోజూ కనీసం ఒక ఉసిరికాయను తినడం అలవాటు చేసుకోవాలి. ఎండిన కొత్తిమీర ఆకులు శరీరం నుంచి యూరిక్ యాసిడ్ స్ఫటికాలను తొలగించడంలో సహాయపడతాయి. కొత్తిమీర ఆకుల్లో యూరిక్ యాసిడ్ ను మూత్రంతో తొలగించే గుణాలు ఉంటాయి. యూరిక్ యాసిడ్ స్థాయిలు పెరిగిన వ్యక్తులు కొత్తిమీర టీ లేదా కొత్తిమీర నీటిని తీసుకుంటే మంచిది. యూరిక్ యాసిడ్ స్ఫటికాలను తొలగించడంలో వేప ఎంతో ప్రభావవంతంగా పనిచేస్తుంది. వేపలో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు అధికంగా ఉంటాయి. ఇది వాపును తగ్గిస్తుంది. అలాగే యూరిక్ యాసిడ్ సమస్యను నయం చేస్తుంది. వేప శరీరం మొత్తం నిర్విషీకరణలో కూడా బాగా పనిచేస్తుంది. రోజువారీ ఆహారంలో చేపలు తినడం వల్ల యూరిక్ యాసిడ్ స్థాయిలు తగ్గించుకోవచ్చు. ఇందులోని యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు వాపును తగ్గించడంలో సహాయపడతాయి. ఇవి మూత్రపిండాలు సరిగ్గా పనిచేయడానికి కూడా సహాయపడుతుంది. దీని కారణంగా టాక్సిన్స్ తొలగిపోతాయి. ఫలితంగా యూరిక్ యాసిడ్ శరీరం నుంచి సులభంగా బయటికి పోతుంది. ఆయుర్వేదంలో కరక్కాయ (మైరోబాలన్)కు ప్రత్యేక స్థానం ఉంది. ఇందులో నిర్విషీకరణ లక్షణాలు పుష్కలంగా ఉంటాయి. ఇది శరీరంలోని టాక్సిన్స్, యూరిక్ యాసిడ్‌లను సులువుగా బయటకు పంపుతుంది. మైరోబాలన్ తీసుకోవడం జీర్ణక్రియకు కూడా మంచిది. దీని సహాయంతో యూరిక్ యాసిడ్ సమస్య నుంచి తేలికగా బయటపడొచ్చు. అలాగే గట్ సమస్యలు కూడా నయమవుతాయి.

## అలర్ట్.. డయాబెటిస్‌ను కంట్రోల్ చేసే ఏడు సూత్రాలు.. ఇలా చేస్తే 400 ఉన్న షుగర్ 100కు రావడం ఖాయం..



ఆరోగ్యంగా ఉండాలంటే శరీరంలో హార్మోన్ల సమతుల్యతను కాపాడుకోవడం చాలా ముఖ్యం. హార్మోన్ల కారణంగా దీర్ఘకాలిక వ్యాధులు మీ శరీరంలో వేళ్లూనుకునే అవకాశం ఉంది. ఉదాహరణకు, థైరాయిడ్ హార్మోన్లలో హెచ్చుతగ్గులు హైపో లేదా హైపర్ థైరాయిడిజానికి దారితీస్తాయి. అదేవిధంగా, ఇన్సులిన్ అనే హార్మోన్ ఉత్పత్తి కాకపోయినా లేదా సరిగ్గా పని చేయకపోయినా, రక్తంలో చక్కెర స్థాయిలు సాధారణంగా ఉండవు. చాలా సందర్భాలలో, చక్కెర స్థాయి పెరుగుతుంది. దీనివల్ల మధుమేహం, ప్రీ-డయాబెటిస్, టైప్-2 మధుమేహం వంటి సమస్యలు వస్తాయి. మధుమేహంతో పాటు, ఇన్సులిన్ నిరోధకత కొలెస్ట్రాల్ స్థాయిలు, థైరాయిడ్ పనితీరు, రక్తపోటును కూడా ప్రభావితం చేస్తుంది. ఇలాంటి పరిస్థితుల్లో ఆహారం ద్వారా ఇన్సులిన్ హార్మోన్ స్థాయిలను నిర్వహించవచ్చు.. అలాంటి ఆహార పదార్థాలు ఏంటో తెలుసుకోండి.. ఏడు సూత్రాలతో డయాబెటిస్‌కు చెక్.. మెంతులు దనియాల నీరు: మెంతులు, దనియాల నీటిని రోజూ తీసుకోవడం వల్ల ఇన్సులిన్ హార్మోన్ స్థాయిలు అదుపులో ఉంటాయి. 1/2 టీస్పూన్ మెంతి గింజలు, 1 టీస్పూన్ దనియాలను ఒక గ్లాసు నీటిలో వేసి మరిగించి తాగండి.. ఇది రక్తంలో చక్కెర స్థాయిలను కూడా అదుపులో ఉంచుతుంది. గుండెల్లో మంటగా ఉన్నా.. అజీర్ణంతో బాధపడుతున్నా ఖాళీ కడుపుతో ఈ నీటిని తాగడం వల్ల చాలా మేలు జరుగుతుంది. ఉసిరి అలోవెరా జ్యూస్: ఉసిరి, కలబంద రెండూ ఇన్సులిన్ నిరోధక సామర్థ్యాన్ని కలిగి ఉంటాయి. ఈ పానీయంలో విటమిన్ సి ఉంటుంది. ఇది ఇన్సులిన్ ఉత్పత్తి, పనితీరును నిర్వహించడానికి సహాయపడుతుంది. ఈ పానీయం రక్తంలోని అదనపు గ్లూకోజ్‌ను గ్రహిస్తుంది. సరైన పద్ధతిలో ఆహారాన్ని తినండి: ఆహారంలో సరైన మొత్తంలో ఫైబర్, ప్రోటీన్, కార్బోహైడ్రేట్లు ఉండాలి. రోజు ప్రారంభంలో ఫైబర్ తీసుకోండి. ఆ తర్వాత ప్రోటీన్.. చివరకు పిండి పదార్థాలు లాంటివి తీసుకోవాలి.. అయితే. మితంగా తినడం మాత్రం మర్చిపోవద్దు.. ప్రొటీన్లు పుష్కలంగా ఉండే ఆహారం: శరీరంలో ప్రొటీన్ల లోపాన్ని తీర్చడానికి గుడ్లు, చికెన్, బాదం, కాజు, పప్పులు వంటివి తినండి.. ఇటువంటి ఆహారాలు ఇన్సులిన్ హార్మోన్ ప్రభావాన్ని పెంచుతాయి. రోజులో ఏదైనా భోజనంలో ప్రొటీన్ తప్పనిసరిగా ఉండాలి. అప్పుడే బ్లడ్ షుగర్ లెవెల్ మెయింటెయిన్ అవుతుంది. దాల్చిన చెక్క నీరు:దాల్చిన చెక్కఇన్సులిన్ నిరోధకత..రక్తంలోచక్కెర స్థాయిలను నియంత్రించడంలో గ్రేట్ గా పనిచేస్తుంది.ఈ మసాలాలో ఉండే యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు శరీరంలో మంటను తగ్గిస్తాయి. దాల్చిన చెక్క పొడిని వేడి నీటిలో మరిగించి తాగాలి..రోజులో ఏదో ఒకపూట ఈ డ్రింక్ తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు అదుపులో ఉంటాయి. పుష్కలంగా నీరు త్రాగండి: ఇన్సులిన్ హార్మోన్ స్థాయిలను నిర్వహించడానికి..వ్యాధి ప్రమాదాన్ని తగ్గించడానికి పుష్కలంగా నీరు త్రాగాలి. రోజంతా 3-4 లీటర్ల నీరు త్రాగాలి..దీనివల్ల హైడ్రేట్‌గా కూడా ఉంటాం..రాత్రి భోజనం తర్వాత నడవండి: రాత్రి భోజనం చేసిన తర్వాత పడుకోకండి. రాత్రి భోజనం తర్వాత కనీసం 15 నుంచి 30 నిమిషాల పాటు నడవండి. ఇది ఆహారాన్ని జీర్ణం చేస్తుంది.. వ్యాధి ప్రమాదాన్ని నివారిస్తుంది. దీంతో రక్తంలో చక్కెర స్థాయిలు కూడా అదుపులో ఉంటాయి.



# వ్యాపారం

## మీరు ఎస్‌బీఐ కార్డులు ఉపయోగిస్తున్నారా.? అయితే మీకో బ్యాడ్ న్యూస్..




దేశంలోనే అతిపెద్ద ప్రభుత్వ రంగ బ్యాంక్ అయిన ఎస్‌బీఐ తమ ఖాతాదారులకు ఒక బ్యాడ్ న్యూస్ చెప్పింది. ఎస్‌బీఐ కార్డులపై ఛార్జీలను పెంచుతూ నిర్ణయం తీసుకుంది. ఏ బ్యాంక్ అయిన తమ ఖాతాదారులకు అందించే కార్డులపై ఛార్జీలు వసూలు చేస్తుందనే విషయం తెలిసిందే. ఈ ఛార్జీలను బ్యాంకులు ఏడాదికి ఒకసారి అకౌంట్ హెూల్డర్స్ నుంచి వసూలు చేస్తాయి. అయితే తాజాగా ఈ ఛార్జీలను పెంచుతూ ఎస్‌బీఐ నిర్ణయం తీసుకుంది. కొన్ని డెబిట్ కార్డులకు సంబంధించిన వార్షిక మెయింటెనెన్స్ ఛార్జీలను పెంచుతున్న ఎస్‌బీఐ అధికారికంగా ప్రకటించింది. పెంచిన ఈ ఛార్జీలు ఏప్రిల్ 1వ తేదీ నుంచి అమల్లోకి రానున్నాయి. ఇందులో భాగంగా ఎస్‌బీఐ క్లాసిక్, సిల్వర్, గ్లోబల్, కాంటాక్ట్‌లెస్ డెబిట్ కార్డులపై ఛార్జీలను ఏకంగా రూ. 75 పెంచేసింది. ప్రస్తుతం ఈ కార్డులపై వార్షిక ఛార్జీ రూ. 125తో పాటు అదనంగా జీఎస్టీ ఉండగా ప్రస్తుతం దీనిని రూ. 200లతో పాటు జీఎస్టీకి పెంచుతూ నిర్ణయం తీసుకుంది. ఇక యువ, గోల్డ్, కాంబో డెబిట్ కార్డ్, మై కార్డ్ (ఇమేజ్ కార్డ్) వాంటి వాటిపై ఏకంగా 50 శాతం మేర ఛార్జీలను పెంచుతూ నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం ఈ కార్డులపై వార్షిక ఛార్జీలు రూ. 175ం జీఎస్టీగా ఉండగా, ప్రస్తుతం రూ. 250ం జీఎస్టీకి పెంచచారు. వీటితో పాటు ప్లాటినమ్ డెబిట్ కార్డు ఛార్జీలను కూడా పెంచేశారు. వీటిపై యాన్యువల్ ఛార్జీలను 30 శాతం పెంచారు. ప్రస్తుతం వీటిపై ఏడాదికి రూ. 250 ప్లస్ జీఎస్టీగా ఉండగా, రూ. 325కి పెంచుతూ నిర్ణయం తీసుకుంది. ఎస్‌బీఐ ప్రైడ్ ప్రీమియమ్ బిజినెస్ డెబిట్ కార్డు వంటి వాటి ప్రీమియం కార్డుల ఛార్జీల్ని రూ. 350 ప్లస్ జీఎస్టీ నుంచి రూ. 425 ప్లస్ జీఎస్టీగా నిర్ణయించింది. ఇక్కడ జీఎస్టీ ప్రతి దాంట్లో 18 శాతంగా ఉంటుంది. ఎస్‌బీఐ తీసుకున్న ఈ నిర్ణయంతో యూజర్లపై భారం పడనుంది.

## హీరో ఈవీ స్కూటర్‌పై షాకింగ్ ఆఫర్లు.. ఏకంగా రూ.27 వేల తగ్గింపు



భారతదేశంలో ఈవీ వాహన మార్కెట్ దినదినాభివృద్ధి చెందుతుంది. అన్ని కంపెనీలు సరికొత్త ఆఫర్లను అందిస్తూ ఈవీ వాహనాల కొనుగోలును ప్రోత్సహిస్తున్నారు. ప్రస్తుతం భారతదేశంలో ఆర్థిక ముగింపు నేపథ్యంలో ప్రత్యేక ఆఫర్లను ఇస్తున్నాయి. తాజాగా హీరో మోటోకార్ప్‌కు సంబంధించిన ఎలక్ట్రిక్ బ్రాండ్ విడా ఎలక్ట్రిక్ స్కూటర్‌పై కంపెనీ ఆకర్షణీయమైన తగ్గింపులను అందిస్తోంది. ముఖ్యంగా మార్చి 31లోపు విడా ఈవీ స్కూటర్ కొనుగోలు చేస్తే రూ.27 వేల భారీ తగ్గింపును అందిస్తుంది. అయితే అధునాతన ఫీచర్లతో వచ్చే ఈవీ స్కూటర్‌పై ఆఫర్లను ఎలా పొందాలో? తెలుసుకుందాం. మార్చి నెలలో తమ అమ్మకాలను పెంచుకోవడానికి అనేక ఎలక్ట్రిక్ స్కూటర్ తయారీదారులు ఆఫర్లు, డిస్కౌంట్లను అందిస్తున్నారు. ఈ క్రమంలో విడా ఎలక్ట్రిక్ స్కూటర్‌పై హీరో ఎలక్ట్రిక్ కూడా డిస్కౌంట్లను అందిస్తోంది. మార్చి 2024లో విడా వీ1 లైనప్‌లో రూ. 27 వేల వరకు ఆదా చేసుకునే అవకాశాన్ని కంపెనీ అందిస్తోంది. కంపెనీ ఇచ్చిన సమాచారం ప్రకారం ఈ ప్యాకేజీ వాలిడిటీ ఐదేళ్లపాటు ఉంటుంది. ఈ స్కూటర్ మార్చి 31, 2024 లోపు కొనుగోలు చేసినట్లయితే ఐదు సంవత్సరాలు లేదా 50 వేల కిలోమీటర్ల పొడిగించిన బ్యాటరీ వారంటీని, రెండు వేల కంటే ఎక్కువ ఫాస్ట్ ఛార్జింగ్ పాయింట్‌లకు యాక్సెస్, ఉచిత సేవ, 24ఐ7 రోడ్‌సైడ్ అసిస్టెన్స్‌ను అందిస్తుంది. యాప్‌లో కనెక్టివిటీ, సేఫ్టీ ఫీచర్‌లను ఉపయోగించడానికి అనువుగా ఉంటుంది. హీరో కంపెనీకు సంబంధించిన విడా ఎలక్ట్రిక్ స్కూటర్ క్రూయిజ్ కంట్రోల్, బూస్ట్ మోడ్, టూ-వే థ్రొటెల్, కీ-లెస్ యాక్సెస్, ఏడు అంగుళాల టీఎఫ్‌టీ టచ్‌స్క్రీన్ వంటి అనేక ఫీచర్లతో అందిస్తున్నారు. కంపెనీ తెలిపిన వివరాల ప్రకారం ఈ స్కూటర్‌ను పూర్తి ఛార్జ్ తర్వాత 110 కిలోమీటర్ల వరకు నడపవచ్చు. దీని గరిష్ట వేగం గంటకు 80 కిలోమీటర్ల వరకు ఉంటుంది. విడా వీ1 ప్లస్ వేరియంట్‌ను హీరో మోటోకార్ప్ నుండి రూ. 97800 ఎక్స్-షోరూమ్ ధరతో కొనుగోలు చేయవచ్చు. అలాగే విడా వి1 ప్రో ఎలక్ట్రిక్ స్కూటర్ ఎక్స్-షోరూమ్ ధర రూ. 1.26 లక్షలుగా ఉంది.

## న్యూ డిజైన్, కెమెరా అప్‌గ్రేడ్స్‌తో ఆకట్టుకోనున్న వన్‌ప్లస్ 13

వన్‌ప్లస్ 12కు కొనసాగింపుగా రానున్న వన్‌ప్లస్ 13 స్పెసిఫికేషన్స్ ఆన్‌లైన్‌లో లీకయ్యాయి. ఫ్రెష్ డిజైన్, కెమెరా అప్‌గ్రేడ్స్‌తో ఈ డివైజ్ కస్టమర్ల ముందుకు రానుందని చెబుతున్నారు. లీకైన వివరాల ప్రకారం కెమెరా మాడ్యూల్‌లో మార్పులతో పాటు డిజైన్‌లో మార్పుచేర్పులు ఉంటాయని భావిస్తున్నారు. రానున్న వన్‌ప్లస్ 13 రీవ్యాంప్డ్ కెమెరా మాడ్యల్ డిజైన్ కలిగిఉంటుందని వన్‌ప్లస్ క్లబ్ పోస్ట్ వెల్లడించింది. వన్‌ప్లస్ 12 సిరీస్‌లో కనిపించే డిజైన్‌కు భిన్నంగా వన్‌ప్లస్ 13 రీడిజైన్‌తో కస్టమర్ల ముందుకు రానుంది. ఒప్పో సబ్సిడరీ వన్‌ప్లస్ లేటెస్ట్ డివైజ్‌లో 50 ఎంపీ మెయిన్ కెమెరా, 6ఎక్స్ ఆప్టికల్ జూమ్‌తో కూడిన 50 ఎంపీ పెరిస్కోర్ కెమెరాలు వంటి ఫీచర్లను కలిగిఉంటుందని డిజిటల్ చాట్ స్టేషన్ అంచనా వేసింది. వీటికి తోడు వన్‌ప్లస్ 13 క్వాల్‌కాం నెక్ట్స్ జెన్ చిప్ స్నాప్‌డ్రాగన్ 8జెన్ 4చిప్‌సెట్‌పై రన్ అవుతుందని భావిస్తున్నారు. ఇక వన్‌ప్లస్ 13 2కే స్క్రీన్, అల్ట్రాసోనిక్ ఫింగర్‌ప్రింట్ సెన్సర్‌ను కలిగిఉంటుందని అంచనా.



# ఎఫ్‌డీల్లో పెట్టుబడితో రాబడితో పాటు నష్టాలెన్నో..!

# సీనియర్ సిటిజన్లకు ఈ జాగ్రత్తలు మస్ట్



భారతదేశంలో చాలా మంది కష్టపడి సంపాదించిన సొమ్మును నమ్మకమైన రాబడి కోసం ఫిక్స్ డ్ డిపాజిట్లలో పెట్టుబడి పెడుతున్నారు. అయితే ఎఫ్‌డీలను మన సొమ్ముకు ఎంత భద్రతనిస్తాయో? అంతేస్థాయిలో నష్టాలు తీసుకొస్తాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా ద్రవ్యోల్బణం వల్ల ఎఫ్‌డీలు పెద్ద ముప్పును ఎదుర్కొంటాయని స్పష్టం చేస్తున్నారు. ద్రవ్యోల్బణం వల్ల 20 సంవత్సరాల వ్యవధిలో మన ఎఫ్‌డీలపై 60 శాతం రాబడిని తగ్గించవచ్చని నిపుణులు అంటున్నారు. ఎఫ్‌డీలు స్థిరత్వం, హామీతో కూడిన రాబడిని అందిస్తున్నప్పటికీ అవి ద్రవ్యోల్బణానికి సంబంధించిన ప్రభావాలకు అతీతం కావని గమనించాలని నిపుణులు సూచిస్తున్నారు. పదవీ విరమణ తర్వాత స్థిరమైన ఆదాయం కోసం తరచుగా ఎఫ్‌డీలపై ఆధారపడే సీనియర్ సిటిజన్లకు ఇది ఒక ప్రత్యేక సవాలుగా మారుతుందని హెచ్చరిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఎఫ్‌డీల పెట్టుబడితో వచ్చే రిస్క్‌ల గురించి వివరాలను తెలుసుకుందాం. ఎఫ్‌డీలు మన సొమ్ముకు మంచి భద్రతను అందిస్తున్నా వాటి రాబడులు ద్రవ్యోల్బణం ద్వారా గణనీయంగా తగ్గుతాయి. ఉదాహరణకు ఎవరైనా ఆరు శాతం వార్షిక వడ్డీ రేటుతో ఎఫ్‌డీలో రూ.1 కోటి పెట్టుబడి పెడితే వార్షిక ద్రవ్యోల్బణం రేటు ఐదు శాతంగా నిర్ణయించిన తర్వాత పెట్టుబడికి సంబంధించిన వాస్తవ విలువ కాలక్రమేణా గణనీయంగా తగ్గిపోతుంది. 20వ సంవత్సరం నాటికి ద్రవ్యోల్బణం ఎఫ్‌డీ రిటర్న్ నుంచి దాదాపు రూ. 2 కోట్లను నష్టం చేకూరుస్తుంది. దీర్ఘకాలిక పొదుపుల పై ద్రవ్యోల్బణానికి సంబంధించిన ప్రతికూల ప్రభావాన్ని అంచనా వేయాలని నిపుణులు సూచిస్తున్నారు. సీనియర్ సిటిజన్లు, ప్రత్యేకించి స్థిర ఆదాయ వనరులపై ఆధారపడే వారు పెరుగుతున్న ఆరోగ్య సంరక్షణ ఖర్చుల కారణంగా ద్రవ్యోల్బణానికి సంబంధించిన ప్రభావాలకు గురవుతారు. ఈ ప్రమాదాన్ని తగ్గించడానికి నిపుణులు తమ పెట్టుబడి పోర్ట్‌ఫోలియోను ఎఫ్‌లకు మించి వైవిధ్యపరచాలని సీనియర్లకు సలహా ఇస్తున్నారు. మ్యూచువల్ ఫండ్స్, స్టాక్స్, రియల్ ఎస్టేట్ ఇన్వెస్ట్మెంట్ ట్రస్ట్‌లు, బంగారం, బాండ్లు వంటి ఆస్తుల్లో పెట్టుబడి పెట్టాలని వివరిస్తున్నారు. ఇవి దీర్ఘకాలికంగా ఎఫ్‌డీలతో పోల్చితే చారిత్రాత్మకంగా మెరుగైన రాబడిని అందిస్తాయని పేర్కొంటున్నారు. సీనియర్లు మ్యూచువల్ ఫండ్లలో సిస్టమాటిక్ ఉపసంహరణ ప్రణాళికలు ఎంచుకోమని సలహా ఇస్తున్నారు. ఇవి ఎఫ్‌డీల కంటే మెరుగైన పోస్ట్-టాక్స్ రిటర్న్‌ను అందించేటప్పుడు స్థిరమైన ఆదాయ ప్రవాహాన్ని అందిస్తాయని చెబుతున్నారు. ఇండెక్స్ బాండ్ల వంటి ద్రవ్యోల్బణం రక్షిత సెక్యూరిటీలలో పెట్టుబడి పెట్టడం వల్ల కూడా మంచి ఆదాయాన్ని పొందవచ్చని చెబుతున్నారు. వృద్ధులకు ఆర్థిక పరిస్థితుల గురించి తెలియజేయడంతో అనుభవజ్ఞులైన ఆర్థిక నిపుణుల సహాయంతో వారి పెట్టుబడి పోర్ట్ ఫోలియోను క్రమం తప్పకుండా సమీక్షించడం చాలా అవసరం. వైవిధ్యభరితమైన విధానాన్ని అవలంబించడంతో వారి పొదుపుపై ద్రవ్యోల్బణం ప్రభావాన్ని అర్థం చేసుకోవడం ద్వారా సీనియర్లు పదవీ విరమణలో వారి ఆర్థిక స్థిరత్వాన్ని కాపాడుకోవచ్చని వివరిస్తున్నారు.

# ఆటోమొబైల్ రంగంలో విప్లవం.. సముద్రపు నీటితో నడిచే కారు ఆవిష్కరణ




పెరుగుతున్న టెక్నాలజీ కారణంగా సరికొత్త ఆవిష్కరణలు అందరినీ అబ్బురపరుస్తున్నాయి. సాధారణంగా కారు అంటే ఇందనం లేదా ఇటీవల కాలంలో విద్యుత్ శక్తితో నడుస్తాయి. అయితే సముద్రపు నీటితో నడిచే కారును ఇటీవల ఓ కంపెనీ అభివృద్ధి చేసింది. క్వాంట్-ఈ స్పోర్ట్‌లిమౌసిన్ పేరుతో సముద్రపు నీటితో నడిచే మొట్టమొదటి కారును జర్మన్ కంపెనీ క్వాంట్ అభివృద్ధి చేసింది. ఈ కారు కేవలం ఉప్పునీటితో ఇంధనంగా పనిచేసే ఎలక్ట్రోలైట్ ఫ్లో సెల్ పవర్ సిస్టమ్‌పై నడుస్తుంది. ఈ కారు నడిచేది విద్యుత్ శక్తితో అయినా ఆ విద్యుత్‌ను సముద్రుప నీటితో పొందవచ్చు. ఈ సాంకేతికత ఎలక్ట్రిక్ వాహనాలలో గణనీయమైన పురోగతిని సూచిస్తుంది. ఈ నేపథ్యంలో ఈ కారు గురించి వివరాలను తెలుసుకుందాం. ఎలక్ట్రిక్, హైడ్రోజన్ ఇంధన సెల్ కార్లు ఇటీవలి కాలంలో ప్రజాదరణ పొందాయి. అయితే ఆయా కార్ల బ్యాటరీలను రీఛార్జ్ చేయడంతో పాటు హైడ్రోజన్ ట్యాంకులకు ఇంధనం నింపడం పెద్ద సమస్యగా మారుతుంది. ఈ నేపథ్యంలో క్వాంట్ కంపెనీ తీసుకొచ్చిన తాజా ఆవిష్కరణతో ఆ సమస్యలకు చెక్ పడనుంది. క్వాంట్-ఈ స్పోర్ట్‌లిమౌసిన్ సముద్రపు నీటి శక్తిని వినియోగించే ప్రత్యేకమైన పవర్‌ట్రెయిన్‌ని ఉపయోగించి పనిచే స్తుంది. ఇది విద్యుత్ విశ్లేషణ అనే ప్రక్రియ ద్వారా సముద్రపు నీటిని హైడ్రోజన్, ఆక్సిజన్‌గా విభజించే విద్యుత్ విశ్లేషణ రియాక్టర్‌ను ఉపయోగించుకుంటుంది . ఉత్పత్తి చేసిన హైడ్రోజన్ కారు ఇంధన కణాలలోకి అందించబడుతుంది. అయితే ఆక్సిజన్ వాతావరణంలోకి విడుదల అవుతుంది. ఇంధన కణాల లోపల హైడ్రోజన్ గాలి నుండి ఆక్సిజన్‌తో కలిసి విద్యుత్ ప్రవాహాన్ని ఉత్పత్తి చేస్తుంది. ఈ విద్యుత్తు కారుకు సంబంధించిన ఎలక్ట్రిక్ మోటార్లతో పాటు అన్ని ఇతర విద్యుత్ వ్యవస్థలకు శక్తినివ్వడానికి ఉపయోగిం చబడుతుంది. క్వాంట్- ఈ స్పోర్ట్‌లిమౌసిన్ ఒక ఎలక్ట్రిక్ వాహనం. అయితే ఇది రీఛార్జ్ చేయడానికి ఎలక్ట్రిక్ గ్రిడ్‌లోకి ప్లగ్ చేయాల్సిన అవసరం సముద్రపు నీటిని ఇంధన వనరుగా ఉపయోగించి డిమాండ్‌పై దాని సొంత విద్యుత్‌ను ఉత్పత్తి చేస్తుంది. ఇది చాలా ఇతర ఎలక్ట్రిక్ వాహనాలతో పోలిస్తే ఇది అత్యుత్తమ శ్రేణి, రీఫ్యూయలింగ్ సామర్థ్యాలను అందిస్తుంది. పవర్‌ట్రెయిన్ పూర్తిగా ఉద్గార రహితంగా వస్తుంది. క్వాంట్-ఈ స్పోర్ట్‌లిమౌసిన్ నానోఫ్లోసెల్ హెూల్డింగ్స్ ద్వారా రిలీజ్ చేసింది. లీచ్‌టెన్‌స్టెయిన్‌లో ఉన్న ఒక పరిశోధన, అభివృద్ధి సంస్థ. ఈ కంపెనీ ఫ్లో సెల్ బ్యాటరీ, డ్రైవ్ టెక్నాలజీపై దృష్టి పెడుతుంది . నానోఫ్లోసెల్ ఉప్పునీటితో నడిచే ఎలక్ట్రిక్ వాహనాన్ని రూపొందించే లక్ష్యంతో 2014లో క్వాంట్ ఇ-స్పోర్ట్‌లిమౌసిన్‌ని అభివృద్ధి చేయడం ప్రారంభించింది. 2014లో మొదటి డ్రైవ్ చేసే ప్రోటోటైప్‌ను ఆవిష్కరించడానికి ముందు కంపెనీ ఫ్లో సెల్ టెక్నాలజీని పరిశోధించడం, పరీక్షించడం కోసం చాలా సంవత్సరాలు గడిపింది. విస్తృతమైన పరీక్ష, శుద్ధీకరణ తర్వాత, నానోఫ్లోసెల్ 2018లో క్వాంట్ ఇ-స్పోర్ట్‌లిమౌసిన్‌కు సంబంధించిన తుది ఉత్పత్తి నమూనాను వెల్లడించింది. ఉప్పునీటితో ఇంధనంగా నడిచే ఫ్లో సెల్ బ్యాటరీతో నడిచే మొదటి స్ట్రీట్-లీగల్ ఎలక్ట్రిక్ వాహనంగా కంపెనీ దీనిని పేర్కొంది .

## చరిత్రలో తొలిసారిగా బీజింగ్‌ను వెనక్కి నెట్టిన ముంబై.. బిలియనీర్ల నిలయంగా ముంబై



దేశ ఆర్థిక రాజధాని ముంబై ఇప్పుడు బిలియనీర్ల నిలయంగా మారింది. బీజింగ్‌కు ఆసియా బిలియనీర్ క్యాపిటల్ హెూదాను ముంబై లాగేసుకుంది. హురున్ గ్లోబల్ రిచ్ లిస్ట్ 2024 తాజాగా విడుదల చేసిన జాబితా ప్రకారం, ప్రస్తుతం 92 మంది బిలియనీర్లు ముంబైలో నివసిస్తున్నారు. చరిత్రలో తొలిసారిగా ముంబై బీజింగ్‌ను వెనక్కి నెట్టింది. మన ముంబైకి చెందిన ఈ బిలియనీర్లు తమ సంపదను నిరంతరం పెంచుకుంటున్నారు. మరోవైపు పొరుగున ఉన్న చైనా పరిస్థితి దారుణంగా ఉంది. అక్కడ ధనవంతుల సంపద క్రమంగా తగ్గుతూ వస్తోంది. ముంబై నగరంలో కొత్తగా 27 మంది బిలియనీర్లు హురున్ రిచ్ లిస్ట్ ప్రకారం ముంబై నగరంలో కొత్తగా 27 మంది బిలియనీర్లు చేరారు. మరోవైపు, బీజింగ్‌లో ఈ సంఖ్య 6 మాత్రమే. భారతదేశంలో పెరుగుతున్న బిలియనీర్ల సంఖ్య దేశ పటిష్ట ఆర్థిక వ్యవస్థతో ముడిపడి ఉంది. భారతదేశం పెరుగుతున్న ఆర్థిక బలాన్ని ప్రపంచం మొత్తం గుర్తించింది. కొత్త బిలియనీర్ల సంఖ్య పరంగా భారతదేశం ప్రపంచంలో రెండవ స్థానంలో నిలిచింది. ఈ జాబితాలో రిలయన్స్ ఇండస్ట్రీస్ చైర్మన్ ముఖేష్ అంబానీ పేరు మొదటి స్థానంలో నిలిచింది. ఆసియాలోనే అత్యంత ధనవంతుడు. ప్రపంచంలోని అగ్రశ్రేణి సంపన్నుల జాబితాలో ముఖేష్ అంబానీ పేరును చేర్చడం ద్వారా భారతదేశ ఆర్థిక ఆధిపత్యం కొనసాగుతోంది. భారతదేశంలో సంపద పెరిగింది.. చైనాలో తగ్గింది భారతదేశం, చైనాల మధ్య సంపద వృద్ధి ధోరణులు పూర్తిగా విరుద్ధంగా కనిపిస్తున్నాయి. చైనాలోని 573 బిలియనీర్ల సంపదలో క్షీణత ఉంది. అదే సమయంలో, ఈ ధోరణి భారతదేశంలో 24 మంది బిలియనీర్లతో మాత్రమే కనిపించింది. ప్రపంచ ఆర్థిక సవాళ్లు ఉన్నప్పటికీ, భారతదేశ మొత్తం సంపద గత ఏడాదితో పోలిస్తే 51 శాతం పెరిగింది. ముంబై సంపద కూడా 47 శాతం పెరిగితే బీజింగ్‌లో 28 శాతం తగ్గింది. ఇది ఆసియాలోని నగరాల్లో ముంబై స్థానాన్ని మరింత బలోపేతం చేసింది. భారతదేశంలోని బిలియనీర్ల సగటు సంపద కేవలం 3.8 బిలియన్ డాలర్లు. చైనాది కేవలం 3.2 బిలియన్ డాలర్లు. ముంబై పురోగతి గ్రాఫ్ వేగంగా పెరుగుతోంది. ముంబై పురోగతి గ్రాఫ్ వేగంగా పెరుగుతోందని హురున్ ఇండియా వ్యవస్థాపకుడు, ప్రధాన పరిశోధకుడు అనస్ రెహ్మాన్ జునైద్ అన్నారు. గ్లోబల్ రిచ్ లిస్ట్ 2024 దీనిని నిర్ధారిస్తోంది. ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక శక్తిగా భారత్ వేగంగా అడుగులు వేస్తోంది. ఈ ప్రయాణంలో భారతదేశంలోని బిలియనీర్లు కూడా తమ పూర్తి సహకారం అందిస్తున్నారు.

## దేశీ మార్కెట్‌లో త్వరలో వివో ఎక్స్ ఫోల్డ్ 3 లాంచ్



దేశీ మార్కెట్‌లో ఫోల్డబుల్ స్మార్ట్‌ఫోన్ వివో ఎక్స్ ఫోల్డ్ 3ని వివో త్వరలో లాంచ్ చేయనుంది. అత్యంత థిన్ డిజైన్‌తో రానున్న ఈ ఫోల్డబుల్ ఫోన్ శక్తివంతమైన క్వాల్‌కాం స్నాప్‌డ్రాగన్ 8 జెన్ 3 ప్రాసెసర్‌పై రన్ అవుతుంది. భారత్‌లో ఇప్పటికే వన్‌ప్లస్ ఓపెన్, గెలాక్సీ జడ్ ఫోల్డ్ 5 పేరుతో రెండు ప్రముఖ ఫోల్డబుల్ డివైజ్‌లు ఉండగా వివో ఎక్స్ ఫోల్డ్ 3 ఎంట్రీపై ఆసక్తి నెలకొంది. అయితే ఈ దిగ్గజ బ్రాండ్లకు వివో ఫోల్డబుల్ ఎలాంటి పోటీ ఇస్తుందనేది ఉత్కంఠ రేపుతుందని టెక్ నిపుణులు చెబుతున్నారు. ఎక్స్ ఫోల్డ్ 2 12.9 ఎంఎం స్లీక్‌తో సన్నటి ఫోన్‌గా మార్కెట్‌లోకి రావడంతో దాని కొనసాగింపుగా వస్తున్న వివో ఎక్స్ ఫోల్డ్ 3 మరింత థిన్‌గా ఉండనుంది. ఇక వివో చైనా మార్కెట్‌లో వివో ఎక్స్ ఫోల్డ్ 3, ఎక్స్ ఫోల్డ్ 3 ప్రొను లాంచ్ చేయడంతో స్పెసిఫికేషన్స్‌పై క్లారిటీ నెలకొంది. వివో ఎక్స్ ఫోల్డ్ 3, ఫోల్డ్ 3 ప్రొ ఒకే ఓఎల్ఈడీ డిస్‌ప్లేను కలిగిఉంటాయి. ఎక్స్ ఫోల్డ్ 3 ప్రొ ఇంటిగ్రేటెడ్ అల్ట్రా-సోనిక్ ఫింగర్‌ప్రింట్ స్కానర్ ఫీచర్‌ను కలిగిఉంది. ఇక డిజైన్ విషయానికి వస్తే వివో ఎక్స్ ఫోల్డ్ 3 సిరీస్‌లో రెండు వేరియంట్లలో స్టాండర్డ్ వేరియంట్ ఫోల్డ్ చేసినప్పుడు కేవలం 4.65 ఎంఎంతో థిన్నెస్ట్ ఫోల్డబుల్ ఫోన్‌గా చెబుతున్నారు. ఇది ఐఫోన్ 15 ప్రొ మ్యాక్స్ కంటే బరువు తక్కువగా ఉంటుంది. కెమెరా ఫీచర్లను పరిశీలిస్తే వివో ఎక్స్ ఫోల్డ్ 3 వెనుకభాగంలో మూడు కెమెరాలు ఉన్నాయి. 50ఎంపీ మెయిన్ కెమెరా, వైడ్‌యాంగిల్ షాట్స్ కోసం మరో 50ఎంపీ కెమెరా, పోర్ట్రయిట్ షాట్స్ కోసం 50ఎంపీ రెగ్యులర్ వెర్షన్ కమెరాలున్నాయి. ఎక్స్ ఫోల్డ్ 3 5500ఎంఏహెచ్ బ్యాటరీ సామర్థ్యంతో 80డబ్ల్యూ ఫాస్ట్ చార్జింగ్ సపోర్ట్ చేయనుండగా, ఫోల్డ్ 3 ప్రొ 100డబ్ల్యూ ఫాస్ట్ చార్జింగ్ సపోర్ట్‌తో 5700ఎంఏహెచ్ బ్యాటరీ సామర్థ్యం కలిగిఉంది.

## భారత్‌లో 22.5లక్షల వీడియోలు డిలీట్ చేసిన యూట్యూబ్..! కారణాలు ఏంటంటే..?

గూగుల్ యాజమాన్యంలో యూట్యూబ్ అక్టోబర్-డిసెంబర్ త్రైమాసికంలో భారత్‌లో 22.5లక్షల వీడియోలను తొలగించింది. కమ్యూనిటీ కమ్యూనిటీ మార్గదర్శకాలను ఉల్లంఘించినందుకు వీడియోలను తొలగించినట్లు యూట్యూబ్ తెలిపింది. అదే సమయంలో ప్రపంచవ్యాప్తంగా 90లక్షల వీడియోలను తొలగించినట్లు ఓ నివేదిక పేర్కొంది. ఈ వీడియోల్లో 96శాతం కమ్యూనిటీ గైడ్‌లైన్స్‌ను ఉల్లంఘించినట్లు గుర్తించామని.. అయితే 53.46శాతం వీడియోలు ఒక వ్యూ రాక ముందే తొలగించినట్లు నివేదిక పేర్కొంది. కమ్యూనిటీ మార్గదర్శకాల్లో స్పమ్, సున్నితమైన కంటెంట్, హింసాత్మక కంటెంట్, తప్పుడు సమాచారం, డీప్‌ఫేక్ మొదలైనవి ఉన్నాయి. ఇక అక్టోబర్-డిసెంబర్ 2023 మధ్య 2కోట్ల ఛానెల్స్‌ను సైతం డిలీట్ చేసింది. గత త్రైమాసికంతో పోలిస్తే ఈ సంఖ్య రెట్టింపుగా ఉందని నివేదిక పేర్కొంది. అయితే, ఛానెల్స్‌ను రద్దు చేసిన సమయంలో వీడియోలు సైతం తొలగించనున్న విషయం తెలిసిందే. ఈ వ్యవహారంలో 9 కోట్లకుపైగా వీడియోలు తొలగించినట్లు యూట్యూబ్ పేర్కొంది. ఛానెల్స్ తొలగింపునకు ప్రధాన కారణాల్లో స్పామ్, తప్పుదారి పట్టించే కంటెంట్ 92.8శాతం ఉందని.. 4.5శాతం అశ్లీల కంటెంట్ ఉందని పేర్కొంది. అయితే, యూట్యూబ్ 90 రోజుల్లో మూడుసార్లు మార్గదర్శకాలను ఉల్లంఘిస్తే యూట్యూబ్ ఛానెల్‌ను రద్దు చేస్తుంది. భారత్‌లో 22.5లక్షల వీడియోలను తొలగించగా.. ఆ తర్వాత సింగపూర్ (,124,387), అమెరికాలో (7,88,354) వీడియోలను తొలగించింది.

ఆరోగ్యకరమైన పండ్లతో రోజును ప్రారంభించడం వల్ల మొత్తం శ్రేయస్సుపై గణనీయమైన ప్రభావం ఉంటుంది. ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం, ఖాళీ కడుపుతో పండ్లు తినడం వల్ల శక్తి పెరుగుతుంది, జీర్ణ ఆరోగ్యానికి మద్దతు ఇస్తుంది, బరువు నిర్వహణలో సహాయపడుతుంది.అయితే, ఉదయం ఖాళీ కడుపుతో కొన్ని పండ్లు మాత్రమే తినడం మంచిది. ఉదయం ఖాళీ కడుపుతో తినడానికి ఉత్తమమైన ఆరు పండ్ల వివరాలు ఇక్కడ ఉన్నాయి.

# ఖాళీ కడుపుతో ఈ పండ్లు తింటే...





**పుచ్చకాయ:** పుచ్చకాయ నీటితో నిండిన పండు. మేల్కొన్న తర్వాత శరీరాన్ని రీహైడ్రేట్ చేసుకోవడానికి ఇది గొప్ప ఎంపిక. దీనిలోని అధిక నీటి శాతం ఎంతో ఉపకరిస్తుంది. ఇందులో అధిక విటమిన్ సి ఉంటుంది. ఇది రోగనిరోధక శక్తిని పెంచడానికి కూడా సహాయపడుతుంది.



**బొప్పాయి:** బొప్పాయిలో 'పపైన్' అనే ఎంజైమ్ ఉంటుంది. ఇది జీర్ణక్రియకు, ప్రోటీన్‌లను విచ్ఛిన్నం చేయడానికి సహాయపడుతుంది. ఖాళీ కడుపుతో బొ ప్పాయి తినడం వల్ల ప్రేగు కదలికలు నియం త్రణలో ఉంటాయి. మలబద్ధకం నివారించ వచ్చు. ముఖ్యంగా పిల్లలకు బొప్పాయి ఇవ్వడం వల్ల ప్రేగులను శుభ్రపరచడంలో సహాయ పడుతుంది.



**పైనాపిల్:** పైనాపిల్‌లో విటమిన్ సి, విటమిన్ బి6, మాంగనీస్ పుష్కలంగా ఉంటాయి. మాంగనీస్ శరీరంలో ఎంజైమ్ పనితీరు, యాంటీ ఆక్సి డెంట్ రక్షణలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. ఖాళీ కడుపుతో పైనాపిల్ తినడం రోగనిరోధక వ్యవస్థకు మద్దతు ఇవ్వ డంలో, వాపును తగ్గించడంలో సహాయపడుతుంది. దీని లోని ఫైబర్, బ్రోమెలైన్ ఎంజైమ్ జీర్ణక్రియ మెరుగు పరుస్తాయి.



**బెర్రీలు:** బ్లూబెర్రీస్, స్ట్రాబెర్రీలు, రాస్ప్బెర్రీస్ వంటి బెర్రీలలో యాంటీ ఆక్సి డెంట్లు, ఫైబర్, విటమిన్లు పుష్కలం. ఖాళీ కడుపుతో వీటిని తినడం వల్ల గుండె ఆరోగ్యానికి తోడ్పడుతుంది. రక్తంలో చక్కెర స్థాయిలు నియంత్రిస్తుంది. బరువు నిర్వహణలో కూడా సహాయపడుతుంది.




**అరటిపండ్లు:** అరటిపండ్లు పొ టాషియం గొప్ప వనరు. ఇది ద్రవ సమతుల్యతను, రక్తపోటును నియంత్రించడంలో సహాయపడే ముఖ్యమైన ఖనిజం. ఖాళీ కడుపుతో అరటిపండ్లు తినడం ఆరోగ్య కరమైన రక్తపోటుకు మద్దతు ఇస్తుంది. ఉదయం సహజంగా శక్తి పెరుగుతుంది.

## రాత్రిళ్లు ఫోన్ ఎక్కువగా చూస్తే మీ ఆయుష్షు గోవిందా..!



అర చేతిలోకి ఫోన్ వచ్చాక మనలో చాలా మంది ఉదయం నుంచి రాత్రి వరకు దానితోనే గడిపేస్తుంటాం. క్రమంగా ఇది మన రోజువారీ జీవితంలో ఒక భాగమై పోతుంది. స్నేహితులు, కుటుంబ సభ్యుల కంటే స్మార్ట్‌ఫోన్‌లు, ఇతర గాడ్జెట్‌లు అన్ని సమయాలలో విస్తృతంగా ఉపయోగించడం నేటి కాలంలో సాధారణమై పోయింది.స్మార్ట్‌ఫోన్‌లు వాడకంతో ప్రపంచం ఒక్కసారిగా మీ అర చేతిలోకి వచ్చింది. కానీ ఇవి నెమ్మదిగా, అత్యంత రహస్యంగా మీ ఆరోగ్యంపై దారుణంగా దెబ్బకొడతాయని మీకు తెలుసా? అవును.. థానేలోని హోరిజన్ ప్రైమ్ హాస్పిటల్‌లో కన్సల్టెంట్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్ డాక్టర్ సుహీల్ ధన్సే దీని గురించి ఏం చెబుతున్నారంటే..ఎక్కువసేపు స్క్రీన్ సమయం తీసుకోవడం వల్ల అనేక అనారోగ్య సమస్యలు తలెత్తుతాయని అంటున్నారు. ఇవి గుండె ఆరోగ్యాన్ని ప్రమాదంలో పడేస్తాయని చెబున్నారు. ఉక్కువసేపు ఫోన్ స్క్రీన్ చూడటం.. ఎక్కువసేపు కూర్చోవడం, సరైన భంగిమ లేకపోవడం, రాత్రిపూట ఆలస్యంగా నిద్రపోవడం, సరైన బ్రేక్ ఫాస్ట్ తీసుకోకపోవడం వంటి వాటితో ముడిపడి ఉంటుంది. ఇవన్నీ తీవ్రమైన గుండె రోగాలకు దారితీస్తాయని అంటున్నారు. మీరు ఎక్కువసేపు స్క్రీన్‌లను చూడటం వల్ల వచ్చే కొన్ని సంకేతాలు కనిపిస్తాయి. దీనిని సాధారణ అలసటగా తోసిపుచ్చవచ్చు. కానీ తరచుగా అవి కనిపిస్తే మాత్రం వెంటనే అలర్ట్ అవ్వాలని డాక్టర్ ధన్సే అంటున్నారు. ముఖ్యంగా అలసట, తలనొప్పి, నిద్ర లేకపోవడం, దడ, మాటల్లో చెప్పలేని ఆందోళన వంటివి ముందస్తు హెచ్చరిక సంకేతాలు. రాత్రిపూట ఫోన్ నుంచి వెలువడే నీలి కాంతి వల్ల శరీర గడియారం కూడా దెబ్బతింటుంది. ఇది అధిక రక్తపోటు, బరువు పెరగడం, మధుమేహం వంటి సమస్యలను తీవ్రతరం చేస్తుంది. ఇవన్నీ గుండె జబ్బులకు దారితీసే ప్రమాద కారకాలే.స్క్రీన్‌టైమ్ మీ మొత్తం ఆరోగ్యంపై బహుముఖ ప్రభావాన్ని చూపుతుంది. వంగి ఉన్న భంగిమ వల్ల మెడ నొప్పి, నిరంతరం స్క్రోలింగ్ చేయడం వల్ల మణికట్టు బిగుసుకుపోవడం వంటి తీవ్రమైన హృదయ సంబంధ ప్రమాదాలకు దారి తీస్తాయి. సుదీర్ఘకాలం ఒకే చోట కూర్చుని నిష్క్రియాత్మకంగా ఉండటం వల్ల రక్త ప్రసరణ తగ్గుతుంది. దీనివల్ల సిరల్లో రక్తం గడ్డకట్టే ప్రమాదం పెరుగుతుంది. నిశ్చల జీవనశైలి రక్తపోటు, అధిక కొలెస్ట్రాల్, ఊబకాయానికి దారి తీస్తుంది. ఇవన్నీ గుండెపోటు, స్ట్రోక్‌లకు బలమైన కారకాలు. అధిక ఒత్తిడి, స్క్రీన్‌ను అతిగా ఉపయోగించడం వల్ల నిద్రలేమి వేధిస్తుంది. ఇలాంటి వ్యక్తులలో క్రమరహిత గుండె లయలను (అరిథ్మియా) ప్రేరేపిస్తాయని డాక్టర్ ధన్సే తెలిపారు. అనేక అధ్యయనాల ఆధారంగా, స్క్రీన్‌లపై 4 నుండి 6 గంటల కంటే ఎక్కువ సమయం గడిపే వారికి మెటబాలిక్ సిండ్రోమ్ వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. ఇది కరోనరీ ఆర్టరీ వ్యాధి వచ్చే అవకాశాన్ని నేరుగా పెంచుతుంది.గుండెను కాపాడుకోవడానికి దినచర్యపై తగిన శ్రద్ధ పెట్టాలని కార్డియాలజిస్ట్ డాక్టర్ ధన్సే సూచించారు. ప్రతి 30-40 నిమిషాలకు చిన్న విరామాలు తీసుకోవాలి. ఈ సమయాన్ని క్రమంగా సాగదీయాలి.

## పీరియడ్స్ టైంలో తలస్నానం చేస్తే ఏమవుతుంది?




పీరియడ్స్ సమయంలో తల స్నానం చేయకూడదని చాలా మంది అంటుంటారు. అందుకే చాలా మంది ఈ సమయంలో తల స్నానం మానేస్తారు. అయితే దీని వెనుక నిజంగా ఏదైనా కారణం ఉందా?అనే విషయం ఇక్కడ తెలుసుకుందాం..నిజానికి చాలా ఇళ్లలో ఇప్పటికీ పీరియడ్స్ సమయంలో స్త్రీలను వంటగదిలోకి కూడా అనుమతించరు. ఇలాంటి దురాచారాలు మన దేశంలో వేళ్లూనుకుపోయాయి. వీటిని అంత తేలిగ్గా వదిలించుకో వడం మన సమాజంలో సాధ్యంకాదు.ఇలాంటి అపోహల్లో పీరియడ్స్ సమయంలో తల స్నానం చేయకూడదు అనేది ఒకటి. అందుక చాలా మంది మహిళలు ఈ సమయంలో తల స్నానం చేయరు. కొందరు అసలు స్నానం కూడా చేయరు.నిజానికి పీరియడ్స్ సమయంలో పరిశుభ్రత చాలా అవసరం. పీరియడ్స్ సమయంలో ఎంత ఎక్కువ పరిశుభ్రతను పాటిస్తే అంత మంచిది. పీరియడ్స్ సమయంలో ప్రతిరోజూ స్నానం చేయడం అస్సలు మర్చిపోకూడదు.పీరియడ్స్ సమయంలో స్నానం చేస్తే శరీరం సాంత్వన పొందుతుంది. ఇది అసౌకర్యాన్ని తగ్గించడంలోనూ సహాయపడుతుంది. రోజుకు రెండుసార్లు స్నానం చేయడం ఇంకా మంచిది.

## రోజూ ఒక్క గ్లాస్ నిమ్మరసం తాగితే చాలు..



నమ్మలేని ఆరోగ్య ప్రయోజనాలు మీసొంతం! నిమ్మకాయ నీరు విటమిన్ సి, ఖనిజాలతో నిండి ఉంటుంది. ఇది శరీరానికి సహజ శక్తి పానీయంగా పనిచేస్తుంది. దీని పోషకాలు శరీరాన్ని ఉత్తేజపరచడానికి, అలసటను తగ్గించడానికి సహాయపడతాయి.యాంటీఆక్సిడెంట్లు, విటమిన్ సి పుష్కలంగా ఉన్న నిమ్మరసం రోగనిరోధక శక్తిని పెంచుతుంది. ఇది జలుబు, ఫ్లూ, సీజనల్ ఇన్ఫెక్షన్లతో పోరాడటానికి మీకు సహాయపడుతుంది.క్రమం తప్పకుండా నిమ్మరసం తాగడం వల్ల టాక్సిన్స్ బయటకు వెళ్లిపోతాయి. మీ వ్యవస్థ శుభ్రం అవుతుంది. కాలేయం పనితీరు మెరుగుపడుతుంది. బరువు పెరగడానికి కష్టపడుతున్నవారికి.. నిమ్మరసం ఒక సహజమైన సహాయంగా చెప్పవచ్చు. ఇది జీవక్రియను పెంచుతుంది. క్రేవింగ్స్ తగ్గిస్తుంది.కొవ్వు తగ్గించడంలో సహాయపడుతుంది.ఉదయం ఒక గ్లాసు గోరువెచ్చని నిమ్మరసం తాగడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది. ఉబ్బరం తగ్గిస్తుంది. ఎసిడిటీని సమర్థవంతంగా తగ్గిస్తుంది. నిమ్మరసంలోని యాంటీఆక్సిడెంట్లు ఫ్రీ రాడికల్స్‌తో పోరాడి మొటిమలను తగ్గిస్తాయి. ఇది చర్మాన్ని కాంతివంతంగా, స్పష్టంగా, యవ్వనంగా కనిపించేలా చేస్తుంది.నిమ్మరసం రక్తపోటును నియంత్రిస్తుంది. కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించి.. గుండె ఆరోగ్యానికి సహాయపడుతుంది. గుండెను బలంగా, ఆరోగ్యంగా ఉంచుతుంది. కిడ్నీలో రాళ్లు ఏర్పడకుండా నిరోధిస్తుంది. అంతేకాకుండా ఇది కిడ్నీలను శుభ్రపరచి, ఆరోగ్యంగా ఉంచుతుంది.నిమ్మకాయ నీరు తాజా శ్వాసను అందించడమే కాకుండా, కావిటీస్, పంటి నొప్పి, చిగురువాపు వంటి దంత సమస్యలను కూడా నివారిస్తుంది. ఉదయం ఖాళీ కడుపుతో నిమ్మకాయ నీరు తాగడం ఉత్తమం. ఇది జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది, రోజంతా శరీరాన్ని ఉత్తేజపరుస్తుంది.

## టైర్లపై ఉండే Q లేదా R అక్షరాల అర్థం ఏంటో తెలిస్తే ఆశ్చర్యపోతారు!



కొత్త కారు లేదా బైక్ కొనుగోలు చేసేటప్పుడు మనం తరచుగా దాని ఇంజిన్, మైలేజ్, డిజైన్, లక్షణాలపై దృష్టి పెడతాము. కానీ వాటి టైర్ల గురించి పెద్దగా పట్టించుకోరు.టైర్లపై కూడా ఎన్నో విషయాలు దాగి వుంటాయి. మీ కారును రోడ్డుపై ఉంచడమే కాకుండా, దాని భద్రత, పనితీరు రెండింటికీ బాధ్యత వహిస్తాయి. టైర్ సైడ్‌వాల్‌పై రాసిన L, M, N, P, Q, R, H, V, Z అక్షరాలను మీరెప్పుడైనా గమనించారా? వాటి అర్థం ఏంటో తెలుసా? వాస్తవానికి వేగానికి సంబంధించి రేటింగ్‌ను సూచిస్తాయి. ఈ అక్షరాలు మీ కారు సురక్షితంగా నడపగల గరిష్ట వేగాన్ని నిర్ణయిస్తాయి.

**స్పీడ్ రేటింగ్ అంటే ఏమిటి?**

స్పీడ్ రేటింగ్ అంటే టైర్ ఎంత గరిష్టంగా సురక్షితంగా పని చేయగలదో నిర్ణయించే సామర్థ్యం. ఈ రేటింగ్ పరీక్షించిన తర్వాత నిర్ణయిస్తారు. ప్రతి టైర్‌పై ఆంగ్ల అక్షరాల టైర్లను తయారు చేస్తారు. మీకు ఒక ఉదాహరణ చెప్పాలంటే.. టైర్ Q అని ఉన్నట్లయితే అది 160 km/h వేగాన్ని తట్టుకోగలదని అర్థం. అయితే "R" అని ఉంటే అది 170 km/hవేగాన్ని తట్టుకోగలదని అర్థం. అలా టైర్లపై ఉండే ఆంగ్ల ఆక్షరాలు వేగానికి సంబంధించినవిగా సూచిస్తాయి.

**సరైన స్పీడ్ రేటింగ్ ఉన్న టైర్‌ను ఎంచుకోవడం ఎందుకు ముఖ్యం?**

భద్రత మీరు మీ వాహనం గరిష్ట వేగం కంటే తక్కువ వేగం రేటింగ్ ఉన్న టైర్లను నడుపుతుంటే టైర్ వేడెక్కి పగిలిపోవచ్చు. ఇది ప్రమాద ప్రమాదాన్ని పెంచుతుంది. పనితీరు - సరైన వేగ రేటింగ్ ఉన్న టైర్ వాహన స్థిరత్వం, నియంత్రణను నిర్వహిస్తుంది. ముఖ్యంగా హైవేలపై డ్రైవింగ్ చేస్తున్నప్పుడు. ఇవి ఎక్కువ కాలం పాటు ఉంటాయి. దాని సామర్థ్యాన్ని బట్టి టైర్ మెరుగ్గా పనిచేస్తుంది.

ఈ రేటెడ్ టైర్లకు గరిష్ట సురక్షిత వేగం గంటకు 120 కి.మీ.

స్పీడ్ రేటింగ్ దీని అర్థం టైర్ 160 కి.మీ/గం వరకు సురక్షితంగా ఉంటుంది. ఇది సాధారణంగా ఆఫ్-రోడ్ వాహనాలు. SUVలు, కొన్ని ట్రక్కులలో కనిపిస్తుంది. ఇక్కడ అధిక-వేగ పనితీరు కంటే టార్క్, గ్రిప్ ముఖ్యమైనవి.

స్పీడ్ రేటింగ్ ఇది 170 కి.మీ/గం వేగం వరకు సురక్షితం. రేటెడ్ టైర్లు సాధారణంగా పికప్ ట్రక్కులు, కొన్ని భారీ వాహనాలకు అమర్చబడి ఉంటాయి.మీరు స్పోర్ట్స్ కారు నడుపుతుంటే, టైర్లకు Q, R రేటింగ్ మాత్రమే ఉంటే అవి మీ వాహనానికి తగినవి కావు. అలాంటి వాహనాలకు సాధారణంగా V Z రేటింగ్ ఉన్న టైర్లు అవసరమని నిపుణులు చెబుతున్నారు.

**టైర్లను ఎంచుకునేటప్పుడు ఏ విషయాలను గుర్తుంచుకోవాలి?**

యజమాని మాన్యువల్‌ని తనిఖీ చేయండి: కారు తయారీదారు మాన్యువల్ దాని మోడల్‌కు సిఫార్సు చేసిన వేగ రేటింగ్‌లు, టైర్ పరిమాణాలను స్పష్టంగా పేర్కొంటుంది.డ్రైవింగ్ విధానాన్ని అర్థం చేసుకోండి: మీరు నగరంలో తక్కువ దూరం డ్రైవ్ చేస్తే, చాలా ఎక్కువ స్పీడ్ రేటింగ్ ఉన్న టైర్లు అవసరం లేదు. అయితే మీరు ఎక్కువ దూరం డ్రైవ్ చేస్తే, హైవేపై అధిక వేగంతో డ్రైవ్ చేస్తే కంటే ఎక్కువ రేటింగ్ ఉన్న టైర్లను ఎంచుకోండి.లోడ్ సూచిక టైర్లకు స్పీడ్ రేటింగ్ మాత్రమే కాకుండా లోడ్ ఇండెక్స్ కూడా ఉంటుంది. ఇది టైర్ సపోర్ట్ చేయగల గరిష్ట బరువును సూచిస్తుంది. నాణ్యత, బ్రాండ్ స్థానిక టైర్లపై స్పీడ్ రేటింగ్ వాస్తవ పరీక్షకు సరిపోలకపోవచ్చు. అందుకే ఎల్లప్పుడూ విశ్వసనీయ బ్రాండ్ నుండి టైర్లను ఎంచుకోండి.

**దానిని విస్మరించడం ఎందుకు ఖరీదైనది కావచ్చు?**

భారతదేశంలో చాలా ప్రమాదాలు సరైన టైర్లను ఉపయోగించడం వల్ల సంభవిస్తాయి. టైర్లపై ఉన్న హోదాలు కేవలం సాంకేతికపరమైనవని అనుకుంటారు.

## ఇక పెట్రోల్, డీజిల్ సంగతి మర్చిపోండి మారుతి నుంచి హైబ్రిడ్ కార్లు..!



తన మార్కెట్‌ను బలోపేతం చేయడానికి మారుతి సుజుకి రాబోయే సంవత్సరంలో (బ్యాటరీ ఎలక్ట్రిక్ వాహనం), బలమైన హైబ్రిడ్, ఫ్లెక్స్-ఫ్యూయల్ మోడళ్లను ప్రవేశపెట్టడం ద్వారా పవర్‌ట్రెయిన్ వ్యూహాన్ని అనుసరించాలని యోచిస్తోంది.ఆటోమేకర్ ప్రధానంగా బలమైన హైబ్రిడ్ వాహనాలపై దృష్టి సారిస్తోంది. దాని మాస్-మార్కెట్ ఉత్పత్తుల కోసం ఇన్-హౌస్ సిరీస్ హైబ్రిడ్ పవర్‌ట్రెయిన్‌లను అభివృద్ధి చేస్తోంది. ఇంతలో రాబోయే ప్రీమియం మారుతి మోడళ్లలో టయోటా నుండి సేకరించిన అట్కిన్సన్ సైకిల్ హైబ్రిడ్ పవర్‌ట్రెయిన్‌లు ఉంటాయి. ఈ హైబ్రిడ్ కార్లు పెట్రోల్ ఇంజిన్, ఎలక్ట్రిక్ మోటారు రెండింటినీ ఉపయోగిస్తాయి. తక్కువ ఉద్గారాలు, మంచి ఇంధన సామర్థ్యాన్ని అందిస్తాయి.ఎలక్ట్రిక్ కార్ల మార్కెట్ పెరుగుతున్న నేపథ్యంలో 'హైబ్రిడ్' అనే పదం చర్చల్లో ఉంది. చాలామందికి ఎలక్ట్రిక్, హైబ్రిడ్ కారు మధ్య తేడా తెలియదు. హైబ్రిడ్ కారు అంటే సంప్రదాయ ఇంజిన్ ఎలక్ట్రిక్ మోటార్ ఇంజిన్ కలయికగా చెప్పవచ్చు. ఇందులో పెట్రోల్, డీజిల్‌తో నడిచే ఇంజిన్‌కి ఒక ఎలక్ట్రిక్ మోటారు జతచేసి ఉంటుంది. కొన్ని హైబ్రిడ్ కార్లు పూర్తిగా ఎలక్ట్రిక్ మోటార్లపై నడుస్తాయి. కొన్ని ఇంధన ఇంజిన్లతో నడుస్తాయి. కారులో ఈ రెండూ కలిసి పనిచేస్తాయి. హైబ్రిడ్ కారులో అధిక ఓల్టేజీ బ్యాటరీ ఉంటుంది. ఈ బ్యాటరీ ప్యాక్ ఇంధన వినియోగాన్ని తగ్గిస్తుంది.

**మారుతి నుండి 4 హైబ్రిడ్ కార్లు:**

మారుతి సుజుకి 2026 చివరి నాటికి కనీసం నాలుగు శక్తివంతమైన హైబ్రిడ్ కార్లను పరిచయం చేస్తుంది. అధికారిక లాంచ్ టైమ్‌లైన్, ఉత్పత్తి వివరాలు ఇంకా ప్రకటించనప్పటికీ, రాబోయే శ్రేణిలో ఫ్రాంక్స్ హైబ్రిడ్, కొత్త తరం బాలెనో, ప్రీమియం సబ్-4 మీటర్ ఉంటాయి.

**మారుతి ఫ్రాంక్స్ హైబ్రిడ్:**

ఇటీవలే టెస్టింగ్‌లో కనిపించిన మారుతి ఫ్రాంక్స్ హైబ్రిడ్.. దాని బలమైన హైబ్రిడ్ పవర్‌ట్రెయిన్‌ను కలిగి ఉన్న బ్రాండ్ మొదటి మోడల్ అవుతుంది. ఇది 2026 ప్రథమార్థంలో షోరూమ్‌లలోకి వస్తుందని భావిస్తున్నారు. ఈ కాంపాక్ట్ క్రాస్‌ఓవర్ (అటానమస్ డ్రైవర్ అసిస్టెన్స్ సిస్టమ్) సూట్‌ను కూడా కలిగి ఉంటుందని స్పై ఫోటోలు వెల్లడిస్తున్నాయి.


**బాలెనో, మినీ ఎంపీవీ:**

ఫ్రాంక్స్ హైబ్రిడ్ తరువాత తదుపరి తరం బాలెనో హ్యాచ్‌బ్యాక్, జపనీస్-స్పెక్ సుజుకి స్పేసియా ఆధారంగా ఒక మినీ ఎంపీవీ కూడా త్వరలో ప్రారంభమవుతుంది. రెండు మోడళ్లలో మారుతి సుజుకి కొత్త హైబ్రిడ్ పవర్‌ట్రెయిన్ ఉంటుంది.

**హైబ్రిడ్ పవర్‌ట్రెయిన్:** మారుతి సుజుకి తన స్విఫ్ట్ హ్యాచ్‌బ్యాక్‌లో ఉపయోగించిన 1.2-లీటర్, 3-సిలిండర్ సిరీస్ పెట్రోల్ ఇంజిన్‌ను హైబ్రిడ్‌గా మార్చడానికి సన్నాహాలు చేస్తోంది. మీడియా నివేదికల ప్రకారం, ఈ హైబ్రిడ్ టెక్నాలజీ టయోటా అట్కిసన్ సైకిల్ సిస్టమ్ కంటే పొదుపుగా ఉంటుంది. ఇది 35 కి.మీ/లీ కంటే ఎక్కువ ఇంధన సామర్థ్యంతో సిరీస్ హైబ్రిడ్ సిస్టమ్ అవుతుంది.

ప్రీమియం ఈ ఇండో-జపనీస్ ఆటోమేకర్ 4.5 మీటర్ల కంటే ఎక్కువ పొడవు, మూడు వరుసల సీట్లను కలిగి ఉండే ప్రీమియం %ూఖఎ%పై కూడా పని చేస్తోంది. ఇది గ్రాండ్ విటారా ప్లాట్‌ఫామ్, ఇంజిన్‌లను పంచుకుంటుంది. టాటా సఫారీ, హ్యుందాయ్ అల్కాజార్, మహీంద్రా700, హెక్టర్ ప్లస్ వంటి వాటికి పోటీగా ఉంటుందని భావిస్తున్నారు.

## ఆర్‌బిఐ కీలక నిర్ణయం.. ఇక బ్యాంకులు 15 రోజుల్లోగా పరిష్కరించాలి



**లేకుంటే కస్టమర్లకు పరిహారం చెల్లించాల్సిందే!**

మరణించిన కస్టమర్ల బ్యాంక్ ఖాతాలు, లాకర్లకు సంబంధించిన క్లెయిమ్‌లను 15 రోజుల్లోగా పరిష్కరించాలని, వారి నామినీకి నిధులను పంపిణీ చేయాలని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శుక్రవారం కొత్త నిబంధనలను జారీ చేసింది.బ్యాంక్ ఆలస్యం చేస్తే నామినీకి కూడా పరిహారం చెల్లించాల్సి ఉంటుందని ఆర్బీఐ తెలిపింది. మరణించిన కస్టమర్ల క్లెయిమ్‌లను త్వరగా, స్థిరంగా ప్రాసెస్ చేయడానికి ఈ నియమాలు రూపొందించింది. అదనంగా మెరుగైన కస్టమర్ సేవను అందించడానికి డాక్యుమెంటేషన్ ప్రక్రియను సరళీకృతం చేసి ప్రామాణీకరించారు. ఈ నియమాలు మార్చి 31, 2026 నాటికి అమలులోకి వస్తాయని ఆర్బీఐ పేర్కొంది.

**పోస్టల్ వినియోగదారులకు అలర్ట్..** ఇక స్పీడ్ పోస్ట్ డెలివరీలో కీలక మార్పులు

**ఈ నియమాలు ఏ విషయాలకు వర్తిస్తాయి?**

ఈ నియమాలు మరణించిన వ్యక్తి డిపాజిట్ ఖాతాలు, సేఫ్ లాకర్లు, బ్యాంకులో ఉంచిన ఇతర సేఫ్‌లపై క్లెయిమ్‌లకు వర్తిస్తాయి. ఖాతాలో నామినేషన్ లేదా సర్వైవర్‌షిప్ నిబంధన ఉంటే బ్యాంకు నామినీ లేదా సర్వైవర్‌షిప్ నిబంధనను కలిగి ఉంటే బ్యాంకు బకాయి ఉన్న మొత్తాన్ని నామినీ లేదా సర్వైవర్‌కు చెల్లించాలి. అలాగే ఇది బ్యాంకు బాధ్యత నుండి బయటపడిన ట్లుగా పరిగణిస్తారు. క్లెయిమ్ మొత్తం తక్కువగా ఉన్న ట్లయితే అంటే సహకార బ్యాంకులకు రూ. 5 లక్షల వరకు, ఇతర బ్యాంకులకు రూ.15 లక్షల వరకు ఉంటే బ్యాంకు సరళీకృత విధానాన్ని అనుసరించాల్సి ఉంటుంది. అయితే మొత్తం ఎక్కువగా ఉంటే బ్యాంకు వారసత్వ ధృవీకరణ పత్రం లేదా చట్టపరమైన పత్రాలను అభ్యర్థించవచ్చు.

**లాకర్లు, సేఫ్‌ల కోసం నియమాలు:**

మరణించిన వ్యక్తి లాకర్ లేదా సేఫ్ పై దావాలకు కూడా నియమాలు ఉన్నాయి. బ్యాంకు అవసరమైన అన్ని పత్రాలను స్వీకరించిన 15 రోజులలోపు దావాను పరిష్కరించాలి. అలాగే హక్కుదారునితో సంప్రదించిన తర్వాత లాకర్‌ను జాబితా చేయడానికి తేదీని షెడ్యూల్ చేయాలి.

**ఆలస్యం అయితే ఏమి జరుగుతుంది?**

డిపాజిట్ ఖాతా క్లెయిమ్‌లు - బ్యాంకు 15 రోజుల్లోపు క్లెయిమ్‌ను పరిష్కరించడంలో విఫలమైతే, ఆలస్యానికి కారణాన్ని వివరించాలి. అలాగే ఆలస్య కాలానికి ప్రస్తుత బ్యాంకు వడ్డీ రేటు ం సంవత్సరానికి 4% చొప్పున సెటిల్‌మెంట్ మొత్తానికి వడ్డీని చెల్లించాలి. లాకర్ క్లెయిమ్‌లు -లాకర్ లేదా సేఫ్‌ను క్లెయిమ్ చేయడంలో ఆలస్యం జరిగితే బ్యాంకు ప్రతి రోజుకు రూ. 5,000 పరిహారం చెల్లించాల్సి ఉంటుంది. ఈ నియమాలు కస్టమర్లకు సౌకర్యాలు కల్పించడానికి, మరణించిన వ్యక్తి ఖాతా లేదా లాకర్‌కు సంబంధించిన క్లెయిమ్‌లు త్వరగా, ఖచ్చితంగా ప్రాసెస్ అవుతాయని నిర్ధారించడానికి రూపొందిం చింది ఆర్బీఐ. నామినీలకు అసౌకర్యం కలగకుండా చూసుకోవడం ద్వారా ప్రక్రియను సులభతరం చేయడం, పారదర్శకంగా చేయడం లక్ష్యం.



# సినిమాల్లోకి స్టార్ వారసురాలు

## ఎంట్రీ ఇస్తున్న మహేశ్ బాబు మేనకోడలు జాన్వీ

సినిమాల్లోకి మరో స్టార్ వారసురాలు ఎంట్రీకి రంగం సిద్దమైంది. సూపర్ స్టార్ కృష్ణ కుటుంబం నుంచి తొలిసారి హీరోయిన్ రంగ ప్రవేశం చేస్తుంది. సూపర్ స్టార్ మహేశ్ బాబు సోదరి , నిర్మాత మంజుల కూతురు జాన్వీ స్వరూప్ కథానాయికగా తెరపైకి రానున్నట్లు వార్తలు వైరల్ అవుతూ సినీ వర్గాల్లో పెద్ద చర్చగా మారింది.2010లో సందీప్ కిషన్ హీరోగా మంజుల దర్శకత్వంలో వచ్చిన మనసుకు నచ్చింది సినిమాతో 10 ఏండ్ల వయసులోనే బాలనటిగా మంచి గుర్తింపు సంపాదించుకున్న జాన్వీ ఆపై తన కెరీర్‌పై దృష్టి పెట్టి ఉన్నత చదువులు పూర్తి చేసి డ్యాన్స్ ఇత్యాది అన్ని రంగాల్లో తర్ఫీదు తీసుకుని మల్టీ టాలెంటెడ్ అని అనిపించుకుంది. అయితే.. సినిమాలలో నటించేందుకు గ్రీన్ సిగ్నల్ ఇస్తున్నట్లుగా తాజాగా చేసిన గ్లామర్ ఫొటో షూట్ సోషల్ మీడియాలో బాగా వైరల్ అవుతోంది. జాన్వీ గతంలో మనకు కనిపించిన దానికి విరుద్దంగా పూర్తిగా ఔట్ అండ్ ఔట్ స్టైల్, లుక్ మార్చి సరికొత్తగా ట్రెండింగ్ వేర్‌లో వివిధ డ్రెస్సింగ్లతో దర్శనమిచ్చి కృష్ణ, మహేశ్ బాబు అభిమానులను, నెటిజన్లను ఒకింత ఆశ్యర్యానికి గురి చేసింది. మరోవైపు కృష్ణ కుమారుడు దివంగత రమేశ్ బాబు వారసులు జమకృష్ణ, సైతం హీరో హీరోయిన్లుగా వేర్వేరు చిత్రాలతో ఎంట్రీ ఇస్తున్న సమాచారం తెలిసిందే. ఇది ఇలా ఉండగానే ఇప్పుడు జాన్వీ కూడా సిద్ధమవుతుండడంతో కృష్ణ, మహేశ్ అభిమానుల్లో కొత్త ఉత్సాహం నెలకొంది.






# శ్రీలంకలో బిజీగా పెద్ది టీమ్

## జాన్వీ, రామ్‌చరణ్‌పై పాట చిత్రీకరణ

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ నటిస్తున్న ప్యాన్ ఇండియా ప్రాజెక్ట్ 'పెద్ది'పై ప్రేక్షకుల్లో అంచనాలు పెంచుతున్నాయి. 'ఉప్పెన'తో సెన్సేషన్ సృష్టించిన బుచ్చిబాబు సానా దర్శకత్వంలో రూపొందుతున్న ఈ సినిమా ఇప్పటికే భారీ క్రేజ్ సంపాదించుకుంది. తాజా సమాచారం ప్రకారం, 'పెద్ది' టీమ్ ప్రస్తుతం శ్రీలంకలో కీలకమైన షెడ్యూల్‌లో బిజీగా ఉంది. అక్కడ రామ్ చరణ్, జాన్వీ కపూర్ జంటపై ఓ అందమైన పాటను చిత్రీకరిస్తున్నారు. ఈ పాటకు ఆస్కార్ విన్నర్ ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తుండటంతో, ఇది విజువల్‌గా, మ్యూజికల్‌గా గ్రాండ్ ట్రీట్‌గా మారబోతోందని ఫిల్మ్‌నగర్ టాక్. రామ్ చరణ్ కూడా ఇటీవల శ్రీలంక బయలుదేరినట్లు సమచారం. ఇంతలో, శ్రీలంక లొకేషన్స్ నుంచి కొన్ని ఆసక్తికరమైన ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. డైరెక్టర్ బుచ్చిబాబు సానా, సినిమాటోగ్రాఫర్ రత్నవేలు కలిసి దిగిన ఫోటోలు అభిమానులను ఆకట్టుకుంటున్నాయి. ఆ ఫోటోల్లో ఇద్దరూ ఒక పాత రైల్వే ట్రాక్ టన్నెల్ ముందు నిలబడి ఉన్నారు. ఈ లొకేషన్ చూసి ఫ్యాన్స్‌లో ఆసక్తికరమైన చర్చ మొదలైంది. ఇది కేవలం సాంగ్ కోసం మాత్రమేనా? లేక సినిమాలో కీలకమైన యాక్షన్ లేదా ఎమోషనల్ సీక్వెన్స్‌కు సంబంధించిందా? అని ముచ్చటించుకుంటున్నారు. ఆ టన్నెల్ బ్యాక్‌డ్రాప్ సినిమాకు ప్రత్యేకమైన భావోద్వేగ టచ్ ఇస్తుందని అంచనా. రత్నవేలు వంటి టాప్ సినిమాటోగ్రాఫర్ ఈ ప్రాజెక్ట్‌లో ఉండటంతో, విజువల్స్ నెక్స్ట్ లెవల్‌లో ఉంటాయని ఫ్యాన్స్ నమ్మకం. బుచ్చిబాబు, రత్నవేలు ఇద్దరి కాంబినేషన్ పిక్స్ ఆ అంచనాలను మరింత పెంచాయి. మొత్తానికి, 'పెద్ది' టీమ్ శ్రీలంకలో ఫుల్ స్వింగ్‌లో షూటింగ్ జరుపుకుంటోంది. విలేజ్ స్పోర్ట్స్ డ్రామాగా తెరకెక్కుతున్న ఈ సినిమాలో చరణ్‌ను మల్టిపుల్ లుక్స్‌లో చూడబోతున్నారని టాక్. 2026 మార్చి విడుదల లక్ష్యంగా సినిమా శరవేగంగా షూటింగ్ పూర్తి చేసుకుంటోంది.



# మెగా 158లో నేను భాగం కావడం లేదు

## నటి మాళవికా మోహన్ ప్రకటన విడుదల

మెగాస్టార్ చిరంజీవి బాబీ కాంబినేషన్‌లో ఒక సినిమా రాబోతున్న విషయం తెలిసిందే. వాల్తేర్ వీరయ్య లాంటి సూపర్ హిట్ తర్వాత ఈ జోడి మళ్లీ కలిసి పనిచేయబోతుంది. మెగా 158 అంటూ రాబోతున్న ఈ ప్రాజెక్ట్ త్వరలోనే సెట్స్ మీదకి వెళ్లనుంది. అయితే ఈ ప్రాజెక్ట్‌లో హీరోయిన్‌గా మాళవిక మోహనన్ నటించబోతున్నట్లు వార్తలు వచ్చాయి. తాజాగా ఈ వార్తలపై నటి స్పందిస్తూ.. అవన్నీ రూమర్స్ అంటూ తెలిపింది. ఈ మేరకు ఆమె సోషల్ మీడియా వేదికగా ఒక ప్రకటన విడుదల చేశారు. నేను 'మెగా 158' చిత్రంలో నటిస్తున్నానని ఆన్‌లైన్‌లో అనేక వార్తలు వస్తున్నాయి. అయితే నా కెరీర్‌లో ఏదో ఒక రోజు ఐకానిక్ చిరంజీవి సార్‌తో స్క్రీన్ పంచుకోవాలని నేను ఎంతగానో కోరుకుంటున్నాను. కానీ ప్రస్తుతం నేను ఈ ప్రాజెక్ట్‌లో భాగం కావడం లేదు. ఆ వార్తలు అవాస్తవం అంటూ మళావిక రాసుకోచ్చింది. దీంతో చిరంజీవి సరసన మాళవిక నటించబోతున్నారనే ఊహాగానాలకు తెరపడింది. త్వరలోనే ఈ చిత్రంలో నటించబోయే కథానాయిక గురించి చిత్ర బృందం అధికారికంగా ప్రకటించే అవకాశం ఉంది. ప్రస్తుతం చిరంజీవి నాలుగు సినిమాలతో బిజీగా ఉన్నారు. అనిల్‌రావిపూడి దర్శకత్వంలో 'మన శంకరవరప్రసాద్ గారు' రూపొందుతోంది. వచ్చే ఏడాది సంక్రాంతికి ఇది విడుదల కానుంది. అలాగే వశిష్ఠ దర్శకత్వంలో సోషియో ఫాంటసీ ఫిల్మ్ 'విశ్వంభర' రానుంది. వీటితో పాటు శ్రీకాంత్ ఓదెల, బాబీ దర్శకత్వంలో రెండు ప్రాజెక్ట్‌లు లైనప్‌లో ఉన్నాయి. ఇక మాళవిక 'ది రాజాసాబ్' తో పలకరించేందుకు సిద్ధంగా ఉన్నారు. ప్రభాస్ హీరోగా రూపొందుతోన్న ఈ చిత్రం జనవరి 9న ప్రేక్షకుల ముందుకు రానుంది.




# ఆంధ్రా కింగ్ తాలూకా..అనుకున్న సమయానికి విడుదల

ప్రస్తుతం ఏ సినిమా కూడా ముందు అనుకున్న విధంగా విడుదలకు నోచుకోవడం లేదు. డిసెంబర్ లో రావాల్సిన అడివి శేష్ 'డెకాయిట్'మూవీ ఏకంగా మూడు నెలలకు వాయిదా పడింది. అయితే చిత్రంగా కొన్ని సినిమాలు ఒకటి రెండు రోజుల ముందో, వారం ముందో వచ్చేస్తున్నాయి కూడా. అలా ఆ మధ్య 'లిటిల్ హార్ట్స్' మూవీ ఓ వారం ముందే వచ్చేసింది. మంచి విజయాన్ని అందుకుంది. అలానే ఇప్పుడు రామ్ పోతినేని నటిస్తున్న 'ఆంధ్ర కింగ్ తాలూకా' కూడా కాస్తంత ముందుగానే వస్తుందని తెలుస్తోంది. ఈ సినిమా మామూలుగా అయితే నవంబర్ 28న విడుదల కావాల్సి ఉంది. సహజంగా విడుదల తేదీకి ఒక రోజు ముందు యు.ఎస్.ఎ.లో ప్రీమియర్స్ వేస్తుంటారు. కానీ 'ఆంధ్రా కింగ్ తాలూకా' మూవీకి అమెరికాలో ప్రీమియర్స్ నవంబర్ 26నే వేసేస్తున్నారు. సో... ఈ సినిమా నవంబర్ 27నే జనం ముందుకు వస్తోందని టాలీవుడ్ ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. ఈ విషయాన్ని నిర్మాతలు ఇంతవరకూ అధికారికంగా మాత్రం ప్రకటించలేదు. 'ఆంధ్ర కింగ్ తాలూకా' చిత్రాన్ని మహేశ్ బాబు దర్శకత్వంలో మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ నిర్మిస్తోంది. భాగ్యశ్రీ బోర్సే ఇందులో హీరోయిన్ గా నటించింది. ఆంధ్ర కింగ్ గా ఉపేంద్ర నటించారు. ఈ సినిమా నుండి ఇప్పటికే రెండు సింగిల్స్ రాగా మూడోది అక్టోబర్ 31న రిలీజ్ కాబోతోంది. ఇదిలా ఉంటే... రవితేజ తాజా చిత్రం 'మాస్ జాతర' అక్టోబర్ 31న విడుదల కావాల్సింది. కానీ 'బాహుబలి - ది ఎపిక్' కోసం ఈ సినిమాను ఒక రోజు వెనక్కి తీసుకెళ్ళారు. నవంబర్ 1 నుండి అన్ని థియేటర్లలో నాలుగు ఆటల చొప్పున ప్రదర్శించబోతున్నారు. అక్టోబర్ 31న మాత్రం సాయంత్రం ప్రీమియర్ షోస్ వేస్తారని చెబుతున్నారు.




# మాస్ జాతరకు తిరుగులేదు

## నటుడు రాజేంద్రప్రాసత్ వ్యాఖ్యలు వైరల్

రవితేజ నటించిన మాస్ జాతర సినిమాలో నటుడు రాజేంద్ర ప్రసాద్ కీలక పాత్ర పోషించారు. అయితే ఆ మూవీ ప్రీ రిలీజ్ ఈవెంట్ కార్యక్రమంలో సీనియర్ నటుడు రాజేంద్ర ప్రసాద్ తాజా వ్యాఖ్యలు ప్రస్తుతం సినీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. రవితేజ హీరోగా నటిస్తున్న 'మాస్ జాతర' సినిమా ప్రమోషన్ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, ఇటీవలి కాలంలో అన్ని మసాలాలు సరిగ్గా కలిసిన మాస్ సినిమా రాలేదు. ఆ లోటును తీర్చేది ఈ మాస్ జాతర అని విశ్వాసంగా తెలిపారు. అంతేకాకుండా, ప్రేక్షకులు థియేటర్‌లో ఈ సినిమాను చూస్తే ఖచ్చితంగా ఆనందంతో తేలిపోతారని అన్నారు. తన మాటలతో అందరినీ ఆశ్చర్యపరుస్తూ, ఈ సినిమా ప్రేక్షకులను ఆకట్టుకోకపోతే నేను సినిమాల నుంచి తప్పుకుంటాను అని రాజేంద్ర ప్రసాద్ ఘాటుగా వ్యాఖ్యానించారు. తన కెరీర్‌లో ఎందరో తారలతో కలిసి పనిచేసినప్పటికీ, రవితేజతో ఇదే తన మొదటి కాంబినేషన్ అని చెప్పారు. రవితేజతో కలిసి పనిచేయడం ప్రత్యేక అనుభూతిగా ఉంది. మాస్ జాతర అనే అద్భుతమైన సినిమాను చేయడానికి ఇంత సమయం పట్టింది. దర్శకుడు భాను అద్భుతంగా తెరకెక్కించారు. నా పాత్ర గురించి ఇప్పుడే చెబితే థ్రిల్ పోతుంది , థియేటర్‌లో చూసి ఆనందించండని అన్నారు.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Abhyudaya Publications,& Printers Algunoor, MDI: Thimmapur District, Karimnagar. 505001(T.S) Published at H.NO. 6-3-289,Kishan Nagar, Karimnagar MDI: District karimnagar- 505001(T.S) Editor: B.Srinivas, RNI NO. APTEL/2006/18964, Cell : 7989575563, Mail:thecrimenews123@gmail.com